ఆంధ్ర సచిత్ర వార

పత్రిక

40, పై.
16-5-69





సర్వ తోముఖ సౌందర్యపోషణ-

ఎప్పుడైనా-
ఎక్కడైనా-

క్రూక్స్ లాక్టోకేలమైన్ ఎండ గాలి దూళి నుండి సంరక్షించుటయేగాక, యిది చర్మమును మృదువుపరచును అందుచే దీనిని వానిషింగ్ క్రీముగా వాడండి.

క్రూక్స్ లాక్టోకేలమైన్ ఇంకను పలువిధములుగ వినియోగ పడుచున్నది. క్రూక్స్ లాక్టోకేలమైన్‌లోని కేలమైన్, విచ్‌హేజల్. మీచర్మమును పరిశుభ్రపరచి, కావలిసిన తడినిచ్చుచు, మృదువుగా నుంచుటయేగాక, సున్నితమైన పోషణ నిచ్చును. ఇంతేగాక క్రూక్స్ లాక్టోకేలమైన్ రాత్రింబగళ్ళు ఉపయోగించదగిన 'మేకప్' ఇందులో 'ఫౌండేషన్'కు కావలసిన మూల పదార్థములుండుటచే క్రూక్స్ లాక్టోకేలమైన్ వాడునపుడు తదితరమైన మేకప్ అవసరములేదు.

క్రూక్స్ లాక్టో-కేలమైన్


సంపూర్ణ సౌందర్య పోషణకు



క్రూక్స్ ఇంటర్‌ఫ్రాన్ లిమిటెడ్
బొంబాయి - 25

CIL. 8 TL

ఇప్పుడు చిన్న సైజులో కూడా లభిస్తున్నది.



దేశ ప్రజకు అండదండలుగా నిలిచి
దేశ క్షేమానికి
పూలబాటలు వేసిన
ఒక సామాన్యుని
సాహస గాథ!
DVS PRODUCTIONS
డి వి యస్. ప్రొడక్షన్స్ వారి
గండికోట
రహస్యం
దర్శకత్వం
బి. విఠలాచార్య
నిర్మాత
డి.వి.యస్.రాజు
ఆంధ్ర. విజయ
నైజాం: ఉషా
సీడెడ్ జయలక్ష్మి
మైసూర్: పారిజాత్
VIJAYA

ఆంధ్రప్రదేశ్ రైతులారా!

(రసాయన ఎరువుల రంగంనుండి)

మీకొక మహత్తరవార్త!!

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి. వారి
ట్రాంబే యూనిట్

ప్రజాదరణ పొందిన సుఫల 20 : 20 : 0 తో పాటు ప్రవేశపెడుతున్న
రెండు నూతన మిశ్రమ ఎరువులు



సుఫల 18:18:9

(నత్రజని 18 శాతం : భాస్వరం 18 శాతం : పొటాష్ 9 శాతం)

సుఫల 15:15:15

(నత్రజని 15 శాతం : భాస్వరం 15 శాతం : పొటాష్ 15 శాతం)

సుఫల 20:20:0

ని మీరు వాడారు. అది మీ అభిమానాన్ని చూరగొన్నది. కొత్తగా అందుబాటులోకి వస్తున్న బ్రహ్మాండమైన రెండు సుఫల మిశ్రమ ఎరువులు సుఫల 18 : 18 : 9 సుఫల 15 : 15 : 15 మీ పంటపైరుల విభిన్న అవసరాలను తీరుస్తాయి. ఉత్తమ శ్రేణికి చెందిన ఈ మిశ్రమ ఎరువుల్లో నత్రజని, భాస్వరములతో పాటు పొటాష్ కూడా వుంది.

- కొనుగోలు, రవాణా, కూలీ ఖర్చులు పొదుపుకే వీటి కేంద్రీకరణ జరిగింది.
- గ్యారంటీగా వీటిలో కల్తీ లేదు.
- వీటిలో ప్రతిదీ మొక్కలకు సంపూర్ణాహారమే

సుఫల పుష్కలంగా పంట నివ్వటమే కాదు; భూసారాన్ని కూడా పెంపు చేస్తుంది. సుఫల ఎరువులు ఉత్తమ ఫలితాన్నిస్తాయి, అధిక లాభాలు తెస్తాయి. రైతులందరికీ విశ్వాస పాత్రమైన ఎరువు — సుఫల.

మీ అవసరాలకోసం ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న మా అధికారం పొందిన విక్రేతలను సంప్రదించండి.

ఉచిత భూసార పరీక్షలకూ, సేద్యపద్ధతుల సూచనకూ, ఇతర వివరాలకూ వ్రాయండి.

ఎగ్రానమిస్ట
ఏరియా ఆఫీస్

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ట్రాంబే - యూనిట్

5-10-173, ఫతే మైదాన్ రోడ్, హైదరాబాదు.


Kiron



గుండెపోటుతో హఠాత్తుగా కన్నుమూసిన రాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేయిన్

శనివారం, మే 3 వ తేదీ ఉదయం 11-20 గంటలకి భారతదేశ రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేయిన్ గుండెపోటు వల్ల తమ భవనంలో మరణించారు. విద్యావేత్తగా, రాజకీయ నాయకులుగా, పండితులుగా, వ్యక్తిగా డాక్టర్ హుస్సేయిన్ అఖిలభారత దేశ ప్రజల ప్రేమ గౌరవాభిమానాలని చూరగొన్నారు. 1967 లో రాష్ట్రపతిగా వారి ఎన్నిక భారతదేశం అనుసరిస్తున్న లౌకిక విధానానికి చిహ్నం; డాక్టర్ జాకిర్ హుస్సేయిన్ పట్ల దేశానికి ఉన్న విశ్వాసానికి నిదర్శనం. వారి అస్తమయం భారతదేశానికే కాక ప్రపంచానికే తీరని లోటు కలిగిస్తున్నది, స్వతంత్ర భారతదేశం మూడవ రాష్ట్రపతి అయిన జాకిర్ హుస్సేయిన్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోగలదు.

డాక్టర్ జాకిర్ హుస్సేయిన్ 8-2-1897—3-5-1969



నిదుర పోమా పాప
నిదురపోవమ్మా
క్లిష్ట సమస్యలు
ఫరిదాబాద్ సమావేశ లాంభాలు
ఇదిగో
ఈదారం నీకాధారం
అంది
పుచ్చుకో!
పంపు సెట్లపై
పన్ను సడలింపు
పన్నులు
ప్రజలు
సోషలిజం కి జై!
సోషలిజమ్,
నాన్ సోషలిజమ్
కి జై!
నాన్ సోషలిజమ్ కి జై!
అతి త్వరగా
వృద్ధి పొందుతున్న
వాటి
నమూనాలు
మార్క్సిస్టులు
నక్సలైట్లు
కొత్త కమ్యూనిస్టు పార్టీ
OOMMEN

ఫరీదాబాద్ - యువ తురుష్కులు - బిర్లాలు

ఫరీదాబాద్‌తో పోట్లాట బాగా బయట పడింది — 'ఎవరిమధ్య ?' అంటే, 'కాంగ్రెసు నాయకులూ, 'యువ తురుష్కుల మని' చెప్పుకునేవారూ'. వీరిద్దరి మధ్య అని జవాబు చెప్పవచ్చు.

'యువ తురుష్కు' లేమిటి? కెమాల్ పాషా తయారుచేసిన జట్టుని 'యువ తురుష్కులు' అని పిలిచేవారు. అప్పట్లో టర్కీని అబ్దుల్ హమీద్ అనే సుల్తాను పాలించేవాడు. అతనికి 'ఉన్మత్తు' డనే బిరుదు ఉండేది. అతనిసభ లంచగొండితనానికీ, చెడుకీ పెట్టింది పేరుగా ఉండేది. యువ తురుష్కులు నిజాయితికి పేరు పొందినవారు.

నేటి కాంగ్రెసుపార్టీ అబ్దుల్ హమీద్ సభవంటిదా ?

నేటి కాంగ్రెసు యువతురుష్కులు అప్పటి కెమాల్‌పాషయువతురుష్కులంతటి నిజాయితీ కలవారా !

యువ తురుష్కుల ఆయుధం

నేటి భారత యువతురుష్కులని గురించి గమనించ తగ్గ విషయం ఒకటి ఉంది. వారు శ్రీ కామరాజు వంటి పెద్ద నాయకులందరినీ వదిలి కేవలం ఉప ప్రధాన మంత్రి శ్రీ దేశాయినే పట్టిస్తున్నారు. ఆయన పేరుని చెడగొట్టటమే వారి ధ్యేయం. దీని కోసం 'బిర్లా' అనే పేరుని ఆయుధంగా వాడుతున్నారు.

ఈ ధోరణిని పరిశీలించాలి.

యువ తురుష్కులనబడ్డే వారందరూ (ఒక్క శ్రీ ధారియాని మినహాయిస్తే) ఉత్తర ప్రదేశం వారే. అంటే, అందరూ శ్రీమతి గాంధీ రాష్ట్రం వారే నన్న మాట. వారు 'యుద్ధం' చేసేది ఒక గుజరాతీతో.

ఇక 'బిర్లాలు చేసే అన్యాయాలు' అనే ఆరోపణని పరిశీలించాలి.

శ్రీమతి గాంధీ మంత్రివర్గం నిర్ణయం

కొంతకాలంక్రితం బిర్లాల వ్యాపార పద్ధతులమీద పరిశోధన జరపాలి అనే నినాదం వినపడింది. ఈ నినాదాన్ని కేంద్ర మంత్రి వర్గంవారు కూడా గమనించి మంత్రివర్గంలో చర్చించారు; ఈ మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షతవహించినవారు మేడమ్ గాంధీగారే. వారి అధ్యక్షత క్రిందనే మంత్రివర్గంవారు బిర్లాల వ్యాపారాలని పరిశోధించనవసరంలేదు, అని నిర్ణయించారు

కాని, ఇటీవలే శ్రీమతి ఇందిరాగాంధి గారు కాంగ్రెసు ఎక్సిక్యూటివ్ సమావేశంలో గొప్ప ప్రజాస్వామ్యవాదినని నిరూపించుకొనటానికేమో బిర్లాల వ్యాపారాలని పరిశోధించాలనే భావం ప్రజలలో నాటుకు పోయిఉందని సెలవు ఇచ్చారు.

అసలు బిర్లాలమీద ఆరోపణ అధికారయుతంగా ఎందుకు జరగటంలేదు?

శ్రీయుతులు ధారియా, చంద్రశేఖరుల వంటి యువతురుష్కులు ఏమన్నాసరే పరిశోధనవల్ల మొరార్జీదేశాయిగారు కాక మరికొందరి పేర్లు బయటపడవచ్చునని అభిజ్ఞవర్గాల అభిప్రాయం. అందుకేనేమో కేంద్రమంత్రివర్గ నిర్ణయం పరిశోధన అక్కర్లేదు అని జరిగింది.

బిర్లా రహస్యాలా?

నెహ్రూ రాజ్యం సాగుతున్నప్పుడు బిర్లా గృహం రహస్యాలు అనే పుస్తకం రెండు వాల్యూమ్‌లలో వెలువడింది. ఇందులో కొన్ని ఆరోపణలు జరిగాయి. దీని చదివిన ఒక అమెరికన్ సమీక్షకుడు అన్నాడుట— బిర్లాలు రచయిత మీద కేసు పెట్టటంకాని, ప్రభుత్వం బిర్లాల మీద కేసు పెట్టటంగాని జరగక పోవటం భారతదేశంలోని వింత పరిస్థితికి నిదర్శనం, అని.

వివియన్ బోస్ విచారణ

శ్రీయుతులు డాల్మియా, శాంతి



దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి 102 వ జయంత్యుత్సవ సందర్భంగా 1969 మే 1 వ జారీచేసిన ప్రత్యేక తపాలా బిళ్ళ.

ప్రసాద్ జెయిన్‌ల వ్యవహారాలని గురించి ఒక హైకోర్టుజడ్జి శ్రీ వివియన్‌బోసు పరిశోధనలు జరిపారు. వారి కంపెనీలని ఇంకా పరిశోధించాలని ఒక 'కమిషన్'ని ఏర్పర చారు. దాని సంగతిని శ్రీయుతులు భూపేష్‌గుప్త, చంద్రశేఖర్లు పట్టించుకోరు. అంతేకాక, శ్రీ శాంతిప్రసాద్ జెయిన్ తాలూకు ఏజంట్లు 'భారత సింహాసనాని'కి దగ్గర అయ్యారు.

బిర్లాలు తమ వ్యవహారాలని పరిశోధించే కమిషన్‌కావాలని తమని తామే అడిగి ఉండవచ్చు. పరిశోధనద్వారా చెడ్డపేరు పోయే అవకాశం ఉండేదేమో—వారు నిరపరాధులే అయితే. ఒకవేళ కొంతదాకా అపరాధులని తెలిస్తే, అంతకి ముందు శ్రీ జెయిన్‌లాగ, వారుకూడా భారత సింహాసనానికి దగ్గర అయ్యేవారేమో ...

అంతర్యుద్ధం

అసలు విషయానికివద్దాము; ప్రస్తుతం జరుగుతున్నది ప్రధానమంత్రికీ, ఇతర కాంగ్రెసువారికీ మధ్య యుద్ధం.

ప్రధానమంత్రి పార్టీవారు మంచి

న్యూఢిల్లీలేఖ

హుషారుగా ఉన్నారు. మేడమ్‌గాంధీ అనుచరులలో ఒకరయిన శ్రీ చంద్రశేఖర్ శ్రీ శాంతిప్రసాద్ జెయిన్ సంగతిని వదిలేసి బిర్లాపేరుని శ్రీ దేశాయిమీద అస్త్రంగా వాడటం ప్రారంభించారు. శ్రీ దేశాయి కొంతకాలం వాదనలలోకి దిగి వ్యవహారాన్ని తమ నాయకులయిన మేడమ్ గాంధీకి వప్పచెప్పారు. శ్రీ చంద్రశేఖర్ మీద తగినచర్య తీసుకోమని కోరారు. శ్రీమతి గాంధీ తమ భృత్యుడిని మందలిస్తూ ఒకలేఖ రాయవలసింది; వారు ఏమి రాశారో కాని శ్రీ ధారియాకూడా ఫరిదాబాద్‌లో శ్రీ మొరార్జీని దూషించటం ప్రారంభించారు

మేడమ్‌గాంధీ సేన

మేడమ్‌గాంధీ సేన ఆగ్రహానికి గురి అయిన వ్యక్తి ఒక్క మొరార్జీదేశాయి ఒక్కరే కాదు; యువ తురుష్కులు శ్రీ నిజలింగప్ప మీదకూడా దాడి చేస్తున్నారు ఆయనని తీసివేసి లాలా గుల్జారీలాల్ నందాని కాంగ్రెసు అధ్యక్షులుగా వెయ్యాలని మేడమ్ గాంధీగారి ఆశ. శ్రీ నిజలింగప్పమీద ఒక తీర్మానం తీసుకువద్దామని శ్రీ కె. డి. మాలవీయా, యువ తురుష్కులూ ప్రయత్నించారు, ఇంకా ప్రయత్నిస్తున్నారు. శ్రీ నిజలింగప్ప తమ ప్రసంగంలో ప్రభుత్వరంగాన్ని విమర్శించటం అనే పాపాన్ని చేశారుట.

అసలు శ్రీ నిజలింగప్ప ఏమన్నారు?

ఆయన అన్నది ఇది: 'మనం పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించాలి; కాని అమ్మకం, ఉత్పత్తి చేసేశక్తి — వాటి రెండిటినీ చూడకుండా పెద్ద పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో పెట్టరాదు. ఇదీ మనం చెయ్యవలసిన పని. ప్రభుత్వరంగంలో కొన్ని పరిశ్రమలని సరిగ్గా నిర్వహించకపోవటంచేత, వాటి యధాశక్తి ప్రకారం ఉత్పత్తి చెయ్యడంలేదని నేను వింటున్నాను. అశాస్త్రీయమయిన పద్ధతుల విూద నడుస్తున్నాయని కూడా నేను వింటున్నాను. ప్రభుత్వరంగం కూడా లాభాలు చెయ్యాలని నా అభిప్రాయం. ఒక పరిశ్రమ ప్రభుత్వ రంగంలో ఉన్నంతమాత్రాన దానికి నష్టం రావాలని కాదు అర్థం...'

సవాలు


మేడమ్ గాంధీగారు ఈ వ్యాఖ్యని సవాలు చేశారు. ప్రభుత్వరంగానికి లాభాలు ముఖ్యం కాదు, అన్నారు. అయినా ప్రభుత్వం నడిపే సంస్థలని పరిశీలించటం జరుగుతోందని ఆమె వప్పుకున్నారు. త్వరలో కావలసిన సంస్కరణలు జరుగుతాయన్నారు.

పార్లమెంటు ఫిబ్రవరిలో సమావేశం అయింది. ప్రతివారం ప్రభుత్వరంగం కంపెనీలని గురించి ప్రశ్నలు వస్తూనే వుంటాయి. ఉత్పత్తి (లేమి)నీ, నష్టాలనీ గుర్తించి సభ్యులు అడుగుతూనే ఉంటారు.

ఆడిటర్ జనరల్, ప్రభుత్వ సంస్థల మీద పార్లమెంటరీ కమిటీ— ఇద్దరూ శ్రీ నిజలింగప్ప వ్యాఖ్యనే బలపరుస్తున్నాయి.

మిగుళ్ల కొరత

నాల్గవ ప్రణాళిక డ్రాఫ్టు వెలువడింది. ప్లానింగ్ కమిషన్ అధ్యక్షులు ఎవరో కాదు మేడమ్ గాంధీగారే. ఈ డ్రాఫ్టు కూడా శ్రీ నిజలింగప్ప వాదాన్నే బలపరు



తాత్కాలిక రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ వి. వి. గిరి.

స్తోంది. ప్రభుత్వరంగంలోని సంస్థలవల్ల 1966—68 లో మిగుళ్లు 337 కోట్ల రూపాయలు ఉంటాయని ఎదురు చూడగా 131 కో రూ॥లు మాత్రమే ఉన్నాయట. అలాగే 1968-69 లో కూడా అనుకున్నదానికన్నా తక్కువ మొత్తాలు మిగిలాయి 1966 నుంచి 1969 దాకా మిగిలిన మొత్తం అనుకున్న దానికన్నా రు. 208 కోట్లు తక్కువ!

ప్రభుత్వరంగం ప్రాజక్టులు వగయిరా కొత్తరకం దేవాలయాలన్నారు (వాటి నిండా లక్షలమంది పూజారులు.) 1974 దాకా జరిగే పంచవర్ష ప్రణాళికలో ఈ దేవాలయాలవల్ల రు. 1326 కోట్లు మిగులుతాయని అంచనా! (కేంద్రం నడిపే వాటివల్ల రు 910, రాష్ట్రాలు నడిపే వాటివల్ల రు. 416 ట.) ఇది నమ్మదగినదేనా ?

రష్యాలో

రష్యాలో కూడా ప్రభుత్వ రంగంలో లాభం ఉండాలనే సిద్ధాంతాన్ని అంగీకరిస్తున్నారు

ఇదంతా శుష్కవాదం. అసలు సంగతి కాంగ్రెసు భవిష్యత్తు.

పండిత కే డి. మాలవీయా తమపార్టీ అధ్యక్షుడిని ఖండించే తీర్మానం కోసం పోట్లు పెడుతున్నారు శ్రీ ధారియా ఒక వయస్సు దాటినవారంతా కాంగ్రెసుని వదిలిపోవాలంటున్నారు ఈ సిద్ధాంతాన్ని తు. చ. తప్పకుండా పట్టిస్తే పరిపాలన నుంచి కూడా ఎందరినో రిటయిరు చేయించాలి — ఉదాహరణకి డా. జాకీర్ హుస్సెయిన్, శ్రీ వి వి గిరి, ఎందరో గవర్నర్లు, ముఖ్యమంత్రులు వగైరా.

ఈ పెద్ద రిటయిర్మెంటు ప్రణాళికని జరిపేది ఎలాగ, ఎవరు ? కాంగ్రెసు పార్టీ తీర్మానంద్వారా కొందరు జరిపిస్తారా ? యువ తురుష్కులా ? వారి కూత ఘనమేకాని పార్టీలో మెజారిటీ ఎవరి పక్షం ఉంది ?

పరిణామాలు

పండిత మోతీలాల్‌నెహ్రూ స్వరాజ్ పార్టీని సృష్టించారు అది నశించింది.

నేతాజీ సుభాష్‌బోస్ మహాత్మాగాంధీ గారికి ఎదురు తిరిగారు. ఆయన ఎక్కడో దూరదేశాల్లో అదృశ్యులయ్యారు.

శ్రీ జయప్రకాశ నారాయణ సోషలిస్టు పార్టీని నిర్మించారు ఆయన ఇప్పుడు చుక్కానిలేని పడవలో విహరిస్తున్నారు

ఆచార్య కృపలానీ కాంగ్రెసుని విడిపోయి ఏమి సాధించారు ? ఆయన సతీమణి ఇంకా కాంగ్రెసులోనే ఉన్నారుకదా !

కాంగ్రెసుని వదిలి అనామకులయి పోయినవారిలో మరికొందరు శ్రీ ఆనె, డాక్టర్ ఖరే లు

కాంగ్రెసుపార్టీ పరిస్థితి బాగా లేదు; నిజమే కాని, అఖిలభారత స్థాయి కలపార్టీ అధ్యక్షేటే కాంగ్రెసుపార్టీవల్లనే ప్రధాన మంత్రిపదవి లభిస్తుంది. దానిని నాశనం చెయ్యటంవల్ల, దానిని వదలటంవల్ల ఏర్పడే పరిణామాలేమిటో మేడమ్ గాంధీ గారికి తెలుసు. ఆమె ఎత్తులు భారతదేశం భవిష్యత్తుని ఎలా మారుస్తాయో త్వరలో తెలుస్తుంది. ●

ఆటలు

ఏదైనా మంచికే!


బ్రిటన్‌లో ఆటల మీద అభిమానం కలవారు పాతపద్ధతిగా ఉంటారనే భావం ఎందరికో ఉంది ఆదివారం 'శాబత్' దినం. అందుకోసం ఆనాడు ఆటలు ఆడరు క్రికెట్ అసలే ఆడరు అని అభిప్రాయం. కాని కొంతకాలంకింద ఈ పద్ధతిని మార్చేశారు ఆదివారాలనాడు 'ఒకేదినం' మాచ్‌లు ప్రవేశ పెట్టారు జనం వీటిని చూస్తారా? అని సందేహించారు కొందరు ఈ సందేహం నిరాధారమయినదని అందరికీ తెలిసిపోయింది సగటున 20 000 మంది ప్రతి ఆదివారం క్రికెట్ చూస్తారు ఇది సంతోషింపతగ్గ విషయం ఎందుకంటే, ఇటీవల క్రికెట్ పోటీల కలెక్షన్లు తగ్గిపోతూ వచ్చాయి. కలెక్షన్లు బాగుండక పోతే ఆట అభివృద్ధి కాదు — ఆటగాళ్లకి ప్రోత్సాహం తగినంతగా దొరకదు కాబట్టి

మదరాసులో 'స్పోర్ట్ అండ్ పాస్టయిమ్,' ట్రాఫీలు రోజుకి ముప్ఫయి ఓవర్ల మాచ్‌లు ఆడ్తారు 30 ఓవర్లలో ఏజట్టువారు ఎన్ని పరుగులు తీస్తారో చూస్తారు. ఇది కాలం దండుగ కాకుండా ఉండటానికి తోడ్పడుతుంది అంతేకాక, త్వరత్వరగా పరుగులు తీసే అలవాటుని ప్రోత్సహిస్తుంది. క్రికెట్ ఆట చురుకుగా సాగుతుంది

ఈ మధ్య 'మందమయిన' క్రికెట్ ఆడటం చాలామందికి అలవాటయి పోయింది. అంటే, వికెట్ పడిపోకుండా బంతికి బాట్ అడ్డం పెడ్తే అదే చాలుననే సిద్ధాంతం కల ఆట అన్నమాట గెలవకపోతే ఫరవాలేదు ఓడిపోక పోతే చాలు అని ఎన్నో క్లబ్బుల టీమ్‌లు ఆడుతూ ఉన్నాయన్నా అతిశయోక్తి లేదు.

రంజీ ట్రోఫీవారు ఈరకం ఆటని 'నిరుత్సాహ పరిచే' నిబంధనలని ప్రవేశపెడుతున్నారు. ఒక ఇన్నింగ్స్‌లో ఎక్కువ పరుగులు చేసినంత మాత్రాన ఒక జట్టువారు ఓగదిసుకు కూర్చోకుండా నిబంధనలు ప్రవేశపెడుతున్నారురు. అన్నియూ మన మేలుకొరకే!

—కె ఎస్. నరసింహన్





అత్తమీదికోపం...!

సింగారం అనే పోలీసు కానిస్టేబుల్‌ను షణ్ముగం అనే అతను పొడిచి చంపేశాడట. సింగారం తమ్ముడూ, షణ్ముగం తమ్ముడూ ఎప్పుడో పోట్లాడుకున్నారట తన తమ్ముడితో పోట్లాడిన వ్యక్తిమీద కసి తీర్చుకోడానికి షణ్ముగం సింగారాన్ని పొడిచి చంపేశాడట. ముసిరిలో పోలీసు వుద్యోగంలో వున్న యితను శలవుపెట్టి స్వగ్రామం వురయూరు వస్తే అక్కడ జరిగిందట. 'అత్తగారి మీద కోపం వచ్చి ...' అన్న సామెతగా లేదీ వ్యవహారం?

పోలేరమ్మ జాతరలో తగాదా- పద్నాలుగు మంది మరణం!

కడపకు 40 మైళ్ళ దూరంలో 'బ్రహ్మంగారి మఠం'లో పోలేరమ్మ జాతర చేయడానికి కొందరు కూడారు ఆ సందర్భంలో జంతు బలిని ఆపడానికి పోలీసు బలగం వెళ్ళిందట. ఆ సందర్భంలో జరిగిన కొట్లాటలో నలుగురు పోలీసులు గాయపడ్డారట ఒక పోలీసు సబ్‌ఇనస్పెక్టర్‌ను కొట్టి ఎత్తుకు పారిపోయారు మొత్తం యీ గొడవలో పదిమంది బయటివారు, నలుగురు పోలీసులూ మరణించినట్లు అనధికారంగా వార్త వెలువడిందట.

ఆశ్రమంలో హత్య, దోపిడీ

బిత్తూర్ (కాన్పూరుకు 15 మైళ్ళ)లోని వాల్మీకి ఆశ్రమంపెద్ద సంత్ గిరేవార్‌దాస్ అనే ఆయన్ని దారుణంగా హత్య చేశారట. ఆశ్రమంలోని శ్రీరాము జానకీ విగ్రహాలకున్న వజ్రాలనగలు వజ్రాలు ఎత్తుకు పోయారట. సంత్ గిరేవార్ దాసు గొంతు పిసికి చంపేశారట. ఇంతకీ హంతకులు ఎవరో తెలీదు.

ఏడుగురు పిల్లల్ని పురిటిలోనే అంతంచేసిన మాతృమూర్తి!

తనకు పుట్టిన ఏడుగురు సంతానాన్ని పురిటిలోనే చంపివేసినట్లు ఫ్రాన్సులో ఒకామె పోలీసులతో చెప్పిందట. 18 సంవత్సరాల క్రితం ఆమెకు [illegible] పుట్టారట. మొత్తం ఏడుగురుని పురిట్లోనే చంపేసి, పెరట్లో పాతి పెట్టిందట ఆ మహా యిల్లాలు. తోటలో ఇద్దరి పిల్లల ఎముకలు మాత్రం దొరికాయట. చనిపోయిన ఏడుగురూ గాక మరో ముగ్గురు పిల్లలున్నారట యీామెకు. అయితే యీామె పేరు మాత్రం పోలీసు శాఖ బయట పెట్టలేదు.

సాధువుసంచిలో పిల్లాడి శవం

సంచిలో ఓ చిన్న పిల్లాడి శవాన్ని వేసుకుని తిరుగుతున్నందువల్ల ఓ సాధుగారిని పోలీసులు అరెస్టు చేశారు. ఇదేమిటి అనడిగితే అదో చంటి పిల్లాడి శవమనీ, దాంతో కాళికాదేవిపూజచేసి దేవిని మెప్పించాలని వివరించాడట. 'హత్య నేను చేయలేదు. ఈ శవం గంగానది వద్ద దొరికింది' అన్నాడట ఆ సాధుగారు.



* * *

అహ్మదాబాదులో కాన్సర్‌తో బాధపడుతున్న ఒక వ్యక్తికి రక్తం ఎక్కించాలని ఆసుపత్రి అధికారులు చెపితే, అతని బంధువుల్లో ఓ ఏడుగురు ముందుకు వచ్చి 2100 సి. సి. రక్తాన్ని దానం చేశారట. కానీ అన్న ప్రకారం ఏప్రిల్ 19 న అపరేషన్ చేయలేదట. అదేమని అడిగితే అతని బంధువు లిచ్చిన రక్తాన్ని మరో పేషెంటుకి ఉపయోగించేశామని, మళ్ళా రక్తం యిస్తేగాని ఆపరేషన్ కుదరదనీ ఆ డాక్టర్లు వివరించారట. 'ఈ సారి అలా చేయం. నిజంగా ఆపరేషను చేసేస్తాం, రక్తం యివ్వండి. డొనేట్' అన్నారట.

ప్రేమకోసం...!

నెవి ఎహిలిన్ అనే 22 ఏళ్ల కుర్రాడు తన ప్రియురాలిని తన కిచ్చి పెళ్లి చేయ నిరాకరించిన ఆమె తలిదండ్రుల మీద కోపం వచ్చి, వెర్రి కోపంతో రైఫిల్ తీసి కనుపించిన వారినందర్నీ కాల్చేశాడట. ఇందులో ఆరుగురు ఆడవారు, నలుగురు మగవారూ చనిపోయారట. మరో ఆరుగురు గాయ పడ్డారట. ఈ గాయపడ్డవారిలో అతని ప్రియురాలి తలిదండ్రులూ, ప్రియురాలూ కూడా వున్నారట. ఇది ఇస్తాంబుల్‌లో జరిగింది.

లండన్‌లో గీతగోవిందం

జయదేవుడు రచించిన గీతగోవిందం అసలు ప్రతి లండన్‌లో వుందిట. జయదేవుని జన్మస్థానం కటక్‌కు చెందిన ఎందులి అనే గ్రామంట. ఆ గీత గోవిందాన్ని ఎందులో పెట్టాలని ఆ ప్రభుత్వం ఆలోచిస్తోంది—బట్‌హౌ !

యిద్దరు అమ్మాయిల అపహరణ

పాట్నాలో సాయంకాలం వాహ్యాళి (షికారు) బయలుదేరిన ఓ యిద్దరమ్మాయిలను బి. ఆర్. ఎ 2951 నంబరున్న కారులోంచి దిగిన ఆగంతకులు ఎత్తుకుపోయారట. వారి జాడ యింకా తెలీలేదు. ఇదీ సంగతి.

* * *

ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో 40 లక్షల కుక్కలు, 30 లక్షల పిల్లులు, పంజరాలలో కోటి పక్షులు, తొట్లలో 15 కోట్ల చేపలు ఉన్నాయని అంచనా. పెంపుడు జీవుల వ్యాపారంలో 50,000 మంది ఉన్నారట. (అమ్మేవారూ, దిగుమతి చేసేవారూ, పంజరాలు తయారుచేసేవారూ చేపలతొట్టిలు చేసేవారూ, ఆహారవస్తువులు అమ్మేవారూ వగయిరా అన్నమాట) -'ది జర్మన్ ట్రిబ్యూన్' నుంచి.

ఆకర్షణీయమయిన యీ బహుమతులు గెలవండి!
అనోలియం "నినాదం పోటీ"లో పాల్గొనండి!

ఈ పోటీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడులకు మాత్రమే పరిమితము.

రు. 1500 గెలవండి

నేడే పాల్గొనండి - ఇది ఎంతో సులభం

మొదటి బహుమతి : 750

రెండవ బహుమతి : 500

మూడవ బహుమతి : 250

ఎలా పాల్గొనటం : మీరు చేయవలసినదల్లా యీ క్రింది వాక్యాన్ని పూర్తి చేయటమే. "అనోలియం అత్యుత్తమమైనది ఎందుకంటే ______" - 15 మాటలకు మించకూడదు. తెలుగు వాక్యాలలో వ్రాయవచ్చును.

నిబంధనలు : 1. ప్రవేశం రుసుం ఏమీ లేదు. కాని, ప్రతి ఎంట్రీతోనూ అనోలియం కొన్న [illegible] 2. బహుమతి పంపకంలో పోటీ వచ్చినట్లయితే బహుమతి మొత్తాన్ని [illegible] సమానంగా పంచటం జరుగుతుంది 3. న్యాయ నిర్ణేతల నిర్ణయాలే తుది నిర్ణయాలు. 4. పోస్టులో పోయిన ఎంట్రీలకు లేదా ఆలస్యంగా అందిన ఎంట్రీలకు పోటీ నిర్వాహకులు బాధ్యులు కారు. ఈ విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరప వీల్లేదు. 5. మూడు బహుమతుల విజేతల పేర్లను, ప్రస్తుతం అనోలియం ప్రకటనలు వచ్చే స్థానిక పత్రికల్లో 1969, జూన్ నెల రెండవ వారంలో ప్రకటించబడును. 6. ఎంట్రీ ఫారాలను అనోలియం పోటీ అని వ్రాసిన కవర్లలో పెట్టి ముఖ్యమైన డీలర్ల [illegible] కలెక్షన్ పెట్టెలో వేయాలి. లేదా అమృతాంజనం లిమిటెడ్. 249 ఏ. చిమెల్లో రోడ్, ఫోర్ట్. బొంబాయి-1, అమృతాంజనం లిమిటెడ్. [illegible] మద్రాసు-4 అమృతాంజనం లిమిటెడ్. 3-6-106/1 హిమాయత్ నగర్. హైదరాబాదు-29. [illegible] ఏ ఒకదానికయినా పంపాలి.

ముగింపు తేదీ 31 మే 69

అనోలియం అత్యుత్తమమైనది. ఎందుకంటే...

____


____

____

పేరు ______________ డీలరు పేరు ______________

చిరునామా ______________ అడ్రసు ______________

____



అనోలియం కోల్డ్ రబ్

ఇలాంటి మరే యితర ఔషధం కన్నా ఎంతో ప్రయోజనకరమైనది

శీఘ్రవిముక్తి

చర్మంలోకి త్వరగా లోతుగాను పెళ్ళి, వెనువెంటనే పనిచేయ నారంభించి బాధా కరమైన ప్రాంతాలకు శీఘ్రవిముక్తి కలిగిస్తుంది.

అంటదు

బట్టలను పాడుచేయదు. అంటదు కనుక గిట్టుదలగనే [illegible] వెనువెంటనే మాయం అవుతుంది.

మృదుమెత్తనిది

ఎలాంటి బాధ కలిగించకుండా, మృదువైన చర్మానికి హాని కలిగించకుండా పనిచేస్తుంది. [illegible]

నేడే ఒక టిన్ను కొనండి

అమృతాంజనం లిమిటెడ్ వారి ఉత్పత్తి

పెమ్మరాజు వెంకట్రావు

ఆంధ్ర ప్రదేశ్ లో అంతఃకలహాలు

తెలంగాణాతో పాటు రాయలసీమ రాష్ట్రం కూడా ఏర్పరచడం మంచిది కాదా?

[శ్రీ పెమ్మరాజు వెంకట్రావు గారు ఎన్నో సంవత్సరాలుగా రాజకీయాలతో అత్యంత సాన్నిహిత్యం కల వ్యక్తి. కొన్నాళ్లు ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శి పదవిని కూడా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణా విషయంలో శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగారు తమ అభిప్రాయాలని సూచిస్తూ రాసిన వ్యాసాన్ని యిక్కడ ప్రచురిస్తున్నాము; ఇవి వారి అభిప్రాయాలని మనవి చేస్తున్నాము. —సం॥]

శతాబ్దాలుగా ముక్కచెక్కలైన తెలుగు జాతి ఏకమై పట్టుమని పదమూడేండ్లు కాలేదు. అప్పుడే అంతఃకలహాలతో సతమతమౌతున్నాం. గతచరిత్ర నేర్పిన గుణపాఠాలు అప్పుడే మరుపా?

ఐత్తరేయ బ్రాహ్మణాలతో, పురాణయితిహాసాలలో, దక్షిణ భారత దేశంలో ప్రముఖ రాజ్యస్థాపకులుగా ఆంధ్రుల ప్రశంస ఉన్నందుకు ఎంత గర్వించాం!

క్రీస్తు పూర్వం, నేటి హైదరాబాదు ప్రాంతంలో రాజ్యాన్ని స్థాపించి నాలుగు వందలఏండ్లు పరిపాలన సాగించిన ఆంధ్ర శాతవాహనుల జ్ఞప్తికి తెచ్చుకొని ఎంత సంతోషించాం!

ఆ రాజ్యాన్ని, ప్రభుత్వాన్ని నిల్పుకోలేక తదుపరి ఏడెనిమిది శతాబ్దాలుగా [illegible]నందుకు ఎంత పరితపించాం.

తిరిగి పదవ శతాబ్దంలో కాకతీయులు నడుంకట్టి తెలుగుజాతి సామ్రాజ్యాన్ని పునః ప్రతిష్ఠించినందుకు ఎంత [illegible]వీగాం!

అంతః కలహాలతో స్వార్థపరత్వంతో కుల వ్యామోహాలతో కాకతీయ రాజ్యం పతనమైనందుకు ఎంత విచారించాం!

మళ్లీ 14 వ శతాబ్దిలో విజయనగర రాజుల కాలంలో పైకివచ్చి ఒక వెలుగు వెలిగినందుకు ఎంత పొంగిపోయాం!

16 వ శతాబ్దిలో విజయనగర సామ్రాజ్యం మహమ్మదీయుల తాకిడికి పడిపోయినందుకు, యిప్పటికీ హంపీ విజయనగరం సందర్శించి కంటనీరు పెట్టుకుంటున్నామే!

గత నాలుగు వందల సంవత్సరాలుగా నానా అగచాట్లుపడి, అనేక అవమానాలకు గురై, దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాతకూడా ఢిల్లీ కాంగ్రెసు పెద్దల చిన్న చూపుకు గురై, చివరకు పొట్టి శ్రీరాములుగారిని బలియిచ్చి రాష్ట్రాన్ని సాధించుకున్నాం.

కమ్యూనిష్టుల, రజాకార్ల ధర్మమా అని నైజాము పరిపాలన అంతమవడం, తదుపరి హైదరాబాదు రాష్ట్ర ప్రజలను భాషలవారీగా ఆయాభాషా ప్రయుక్త రాష్ట్రాలలో కలిపివేయడం, అందువల్ల కోటి జనాభాగల తెలంగాణా ప్రాంతం 1956 లో ఆంధ్ర రాష్ట్రంతో కలిసిపోవడం ఆంధ్రుల చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం.

ఎట్టకేలకు ముక్కోటి ఆంధ్రులు ఏకమై రాజ్యాన్ని ఏర్పరుచుకున్నందుకు, అదికూడా ఏ రాచరికపు ఏలుబడిక్రిందో కాకుండా, ప్రజాస్వామిక వ్యవస్థగా సాధించినందుకు, యావద్భారత దేశంలోను 'మద్రాసీలు' 'హైద్రాబాదీలు' గాకాకుండా ఆంధ్రులుగా తల ఎత్తుకొని తిరుగ గలిగినందుకు ఎంత గర్వించాం.

[illegible]లోనే ఎంత వైపరీత్యం సంభవించింది.

తెలంగాణావారు ఆంధ్రులు కానట్లు, [illegible] [illegible]లవారే ఆంధ్రులైనట్లు, 'ఆంధ్రులు పోవాలి' అంటూ తెలంగాణా ప్రాంతంలో నినాదాలు బయలుదేరడం, అంతేకాదు, ఎవరో కాంగ్రెసు మంత్రులు చేసిన వాగ్దానాలు అమలు పరచక వ్యవహరించినందుకు, వారిని సాధించలేక రాష్ట్రం విడిపోవాలనడం విపరీతం కాకపోతే ఏమిటి?

ఎక్కడో చిచ్చురేగి, ఏ దుష్టశక్తుల గాలికో ప్రజ్వరిల్లి, యావదాంధ్ర దేశాన్ని చుట్టబెట్టిన ఆవేశాలు, కావేషాలు ఎంతటి అత్యాచారాలకు దారితీశాయి.

ఒకరిని పెట్రోలుపోసి నిలువునాకాల్చి చంపారు. ఇంకొకరిని అర్ధాంగి ఎదుటే కట్టికొట్టారు, వేరొకరికి తిరుపతి క్షవరమట, అడుగడుగుల అవమానాలు, కట్టుగుడ్డలతో కుటుంబాలను వెళ్లగొట్టడం, దుకాణాల దోపిడీలు, యిళ్లపై దాడులు, దారి పోయేవారిపై అత్యాచారాలు, మంత్రివరేణ్యుల బొమ్మల దహన కాండలు, స్టేషన్ల ధ్వంసం, బస్సుల విధ్వంసం, రైళ్లనాశనం, కార్లకాల్చులు, లారీలపై దండయాత్రలు, గోడలపై అవాకులు, చవాకులు, ప్రశుతిమించిన అత్యాచారాలు, మితిమించిన అఘాయిత్యాలు, తెలుగునాట తెలుగువారు ఒకరిపైనొకరు, వారేదోచేశారని వీరు, వీరేదో చేశారనివారు సాగించిన అనాగరిక కర్మకాండ, తెలుగువారి ఐక్యతకు ముప్పు తెచ్చింది. తెలుగువారి సంస్కృతికి మచ్చ తెచ్చింది. తెలుగువారి విజ్ఞతకు చేటు తెచ్చింది. ఒక్కమాటలో చెప్పాలంటె తెలుగుజాతికే తలవంపులు తెచ్చింది. తలుచుకుంటే ఒళ్లుసిగ్గుతో కుంచించుకుపోతూంది.

స్వాతంత్ర్యంకోసం బ్రిటిష్ వారితో పోట్లాడిన రోజులలో కూడా, వారిని గురించిగాని వారి స్త్రీల గురించిగాని యింత అసభ్యంగా గోడల మీద ఎవరూ ఏనాడు వ్రాయలేదు.

ఆంధ్ర రాష్ట్రం గురించి ఆందోళన సాగిం

చిన రోజులలో తమిళులగురించి అవశ్యంగా ఎవరూ మాట్లాడ లేదు.

నేటికి తెలుగువారి సంస్కృతి యింత దిగజారి పోయిందా?

ఇంతకీ ఎందుకు జరిగినట్టీ రభస ? ఎవరయ్యా యీ చిచ్చుకి కారకులు అంటే చెప్పాలి ఎనమండు గురు కాంగ్రెసు పెద్దలను, పన్నెండేళ్లనాడు వారు కుదుర్చుకున్న ఒప్పందాన్ని. కాలదోషం పట్టిందాకా ఒప్పందంలోని షరతులను అమలు పెట్టని ఆయా పెద్ద మనుష్యులను.

అవి ఆంధ్ర రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడే రోజులు ఎన్నాళ్లుగానో కలలు గన్న ఆంధ్రుల కోర్కెలు పండి ముక్కోటి ఆంధ్రులు ఏకమవుతున్న శుభ ముహూర్తాలు. ఆనాడు తెలుగునాట కాంగ్రెసు నాయకులైన వారు తమలో తాము చేసుకున్న ఒప్పందాలవి. రద్దు కాబడుతున్న ఆంధ్ర రాష్ట్రం తరపున సంజీవరెడ్డి, గోపాల రెడ్డి, లచ్చన్న, అల్లూరిగారలొక వంక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోచేరదలచిన తెలంగాణా తరపున బూర్గుల, కొండా వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, జె. వి. నరసింగరావులొక ప్రక్క 1956లో అంగీకారం కుదుర్చుకొని చేసుకొన్న ఒప్పందాలవి. ఇంతకీ భావసమైక్యతకు తోడ్పడని యీ ఒడంబడికను చేసుకొనే నిర్ణయాన్ని వీరెందుకు తీసుకున్నట్లు? ఇట్టి నిర్ణయాన్ని చేసుకున్న ఈ పెద్ద మనుష్యులు ఆయా షరతులను అమలుపెట్టక ఎందుకు ఉపేక్ష వహించారు.

ఈ ఒడంబడికలోని విషయాలలో వివిధ చట్టాలలో రూపొందించబడినవిగాక మిగిలినవి ఆరు న్నొక్కటి,

ఈ ఏడు షరతులు కూడ చట్టబద్ధం చేసి ఉంటే ఏ గొడవా లేకుండా పోయేది.

ఈ షరతులలో నాయకులకు సంబంధించినవి నాలుగు. ప్రజలకు సంబంధించినవి మూడు.

నాయకులకు సంబంధించిన నాలుగు షరతులలో తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కొన్నాళ్ల పాటు ప్రత్యేకంగా ఉండాలనే షరతు మొదట్లోనే వదులుకోవడం జరిగింది.

మిగతా మూడు షరతులు వెంటనే అమలు పెట్టబడ్డాయి.

1. తెలంగాణా నాయకులకు 40 వ శాతం మంత్రిపదవులు దొరికాయి.

2. తరువాత వదులుకొన్నా, ఉపముఖ్యమంత్రి పదవి తెలంగాణా వారి కివ్వబడింది.

3. ముఖ్యమైన అయిదు ప్రభుత్వశాఖలలోను రెండుశాఖలు తెలంగాణా మంత్రులు చేపట్టారు.

ఇంక ప్రజలకు సంబంధించిన మూడు షరతులలో ఉర్దూ భాషకు రాష్ట్ర భాషా ప్రతిపత్తి యివ్వబడింది. మిగిలిన రెండు:

1. తెలంగాణా ఆదాయంలో ఖర్చులు పోగా మిగిలిన డబ్బు తెలంగాణాలోనే ఖర్చుపెట్టబడాలనేది ఒకటి.

2. జనాభా దామాషాను తెలంగాణా ప్రాంతీయులకు ప్రభుత్వోద్యోగాలు యివ్వబడాలనేది రెండవది.

ఈ మధ్య జరిగిన ఆందోళనంతా ఈ పై రెండు షరతులు అమలుపరచబడలేదనేగా.

మరి యిన్ని సంవత్సరాలుగా యీ పెద్ద మనుష్యులంతా ఏం చేస్తున్నట్టు.

తెలంగాణా శాసన సభ్యులతో ప్రత్యేకంగా ఏర్పడిన తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఏం చేసినట్టు.

సమాధానం బ్రతికున్న పెద్దమనుష్యులు చెప్పాలి. తెలంగాణా ప్రాంతీయ సంఘం చెప్పాలి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చెప్పాలి.

కాని యిన్నేళ్లుగా ఉపేక్షించడానికి కారణాలు ఏమిటో ఎవరూ చెప్పరు. నాయకులంతా పదవుల కంటి పెట్టుకొని ఊరికే ఉండటం వల్లనే కదా విద్యార్థులు చదువులు మానుకొని ఆందోళన సాగించవలసి వచ్చింది. ప్రజానీకం కూడా వీరి ఉద్యమాన్ని బలపరచవలసి వచ్చింది.

ఆంధ్రదేశంలో జరిగిన అల్లర్లు సంఘ వ్యతిరేక శక్తులు సాగించేరనగానే సరిపోయిందా. పన్నెండేళ్లుగా ఒడంబడిక షరతులను అమలు పరచి ప్రజాక్షేమానికి పాటుబడకుండా ఉపేక్ష వహించడం సంఘ వ్యతిరేక చర్య కాదా?

ఇందుకు బాధ్యులయిన వారంతా సంఘ వ్యతిరేక శక్తులు కారా?

ఈ అంతఃకలహాలు అంతమొందించడానికి నాయకులు, ముఖ్యంగా కాంగ్రెసు నాయకులు ముందుకు వచ్చి ఎవరూ కృషి చేయరు.

ఇదంతా మంత్రుల అంత్యక్రియల కొచ్చింది. వాళ్లే చూసుకుంటారు. మధ్య మన కెందుకంటారు కొందరు.

దీని కంతటికీ ముఖ్యమంత్రే కారణం. అతను మంత్రి వర్గంతోసహా పోతే అన్ని చక్కబడతాయని అంటారు.

బ్రహ్మానందరెడ్డిగారు నిరంకుశంగా వ్యవహరిస్తూ ఎవరి సలహా పాటించడం లేదట.

మరి వీరిని పదవి నుండి దించడానికి శాసన సభ్యులు చేసిన కృషి ఏమిటి?

తెలంగాణా శాసన సభ్యులకు మెజారిటీ లేదట నిజమే. కాని వీరంతా తమ పదవులకు రాజీనామా యిచ్చి తమ అసమ్మతిని ప్రకటించ వచ్చుకదా.


తెలంగాణాకు జరిగిన అన్యాయాలను సరిదిద్దడానికి వీరంతా నాయకత్వం వహించి పనిచేయ వచ్చుకదా.

ముఖ్యమంత్రి మీద విశ్వాసం ఉంటే అట్టి ప్రకటన చేసి, ఈ మంత్రి వర్గం ద్వారానే కార్య సాఫల్యం చేస్తామని చెప్పవచ్చునే.

ఆంధ్రప్రాంతపు శాసన సభ్యులంతా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణా హామీలను వెంటనే అమలుంపెట్టే చర్యలు తీసుకోమని చెప్ప వచ్చుకదా.

రక్షణలు అమలు జరగాలనే ఉద్యమం ఈనాడు ప్రత్యేక తెలంగాణా ఏర్పడాలనే స్థితికి వచ్చి, తెలంగాణాలో గ్రామగ్రామాన ఆందోళన పెరుగుతున్నప్పుడు, మంత్రులు, శాసన సభ్యులు చూస్తూ వూరుకోడంలోగల ఆంతర్య మేమిటో బోధపడటం లేదు.

కాంగ్రెసు పెద్ద మనుష్యుల ఒడంబడిక అమలు పెట్టబడలేదు. ఆ తప్పుని ఒప్పుకొని బ్రహ్మానందరెడ్డి అన్ని పార్టీల నాయకులను సమావేశపరచి తెలంగాణా సమస్యలను చర్చించారు. ఈ నాయకులంతా జనవరి 19 వ తేదీని ఒక కొత్త ఒడంబడిక చేసుకొని అంతా సంతకాలు పెట్టేరు. ఈ కొత్త ఒడంబడిక వెంటనే ప్రభుత్వ ఆర్డరుగా జారీ చేశారు. తెలంగాణా మిగులు నిల్వల గురించి



తీర్పు చెప్పడానికి కేంద్రం నుండి అకౌంటెంటు జనరల్ హోదా గల ఉద్యోగిని రావించారు. తెలంగాణాలో పని చేస్తున్న ఆంధ్ర ఉద్యోగులను ఫిబ్రవరి 28 నాటికి తిరిగి ఆంధ్ర ప్రాంతానికి బదిలీ చేయడానికి నిర్ణయించారు.

కాని యీ ఒడంబడిక జరిగిన వెంటనే అల్లర్లు బయలు దేరాయి. ఫిబ్రవరి 28 వరకు ఆగడానికి కూడా సిద్ధపడలేదు. వెంటనే ఆంధ్రులంతా వెళ్లిపోవాలని బలవంతంగా నెట్టివేయడం జరిగింది. కొత్త ఒడంబడికలో సంతకాలు చేసిన వారంతా యీ చర్యలను అరికట్టలేక పోయారు. ఇంతలో సుప్రీంకోర్టు తీర్పు అమలుకు ప్రతిబంధకంగా వచ్చింది.

జనానికి పెద్ద మనుష్యులన్నా, నాయకులన్నా నమ్మకాలు పోయాయా? ఈ నాయకులంతా చెప్పినా ప్రజలు వినలేదా? ఇంతమంది శాసన సభ్యులు, యితర నాయకులు ప్రజలలో పలుకుబడి లేకుండా పోయారా. లేకపోతే నాయకులే చాటుగా ప్రజలను రెచ్చకొట్టి పైకి పెద్ద మనుష్యులుగా నటిస్తున్నారా?

ఈ ఆందోళన జరిగే రోజులలోనే తెలంగాణా ఓటర్లు యిద్దరు కాంగ్రెసువారిని శాసనసభకు గెలిపించారు. ప్రజలలో పలుకుబడి పోయిందంటే ఎలా నమ్మడం. కొంతమంది కాంగ్రెసు నాయకులే చాటుగా యీ ఉద్యమాన్ని బలపరుస్తున్నారనే వదంతులు ఉన్నాయి.

ఇంత గంద్రగోళం జరిగితే యితర పార్టీలు మాత్రం ఏం జేస్తున్నట్టు.

ఏ అల్లరి బయలుదేరినా పార్టీ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడమేనా?

ఏ సమస్య బయలుదేరినా కులాల ముసుగులో ఆలోచించడమేనా?

తెలుగువారి ఐక్యతకు, అభివృద్ధికి దూరదృష్టితో, స్వార్థరహితంగా కృషి చేయకూడదా?

దేశం ఏమయి పోతున్నా ఎవరికీ పట్టినట్లు లేదు.

బ్రహ్మానందరెడ్డిగారు నిరంకుశంగా వ్యవహరిస్తే, అతన్ని సాధించడానికి దేశం ముక్కలయి పోవాలా?

ఇంతకీ ముఖ్యమంత్రులు నిరంకుశులుగా వ్యవహరిస్తే మిగతా కాంగ్రెసు నాయకులు ప్రతిఘటించకుండా ఎప్పుడు ఊరుకున్నారు.

సంజీవరెడ్డిగారు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆయన మీద దండయాత్ర చేయలేదా.

ఆయన శిలా విగ్రహం ముక్కలు చేయలేదా!

ఆంధ్రదేశంలో వారికి పరపతి లేకుండా చేయడానికి ప్రయత్నించ లేదా.

సంజీవయ్యగారిని ముఖ్యమంత్రి పదవినుండి దించడానికి ఎంత ప్రయత్నం జరిగింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని మాత్రం యిదివరలో ముద్దించారా.

ఎలక్షను కమిటీ సభ్యత్వపు ఎన్నికనాటి నుండి 1967 ఎన్నికల వరకు ఆయన మీద ధ్వజం ఎత్తలేదా.

అయోధ్య, సయోధ్య గొడవ లేమిటి మరి ? శ్రీ బ్రహ్మానందరెడ్డితో ముఖ్యమంత్రి పదవికి

ఆంధ్రప్రదేశ్ లో...

పోటీ చేస్తున్నానని స్వర్గీయ సుబ్బారెడ్డి ప్రకటన చేయలేదా.

అయోధ్య సయోధ్య వర్గాలవారు 1967 ఎన్నికలలో ఒకరి ఓటమికి యింకొకరు తీవ్ర ప్రయత్నాలు చేయలేదా.

పదవులకు సభ్యత్వాలకు యుద్ధాలు చేయవచ్చు. కాని ప్రజల సమస్యలు వచ్చేటప్పటికి ఉదాసీనత వహించడం ఎందుకు.

పెద్ద మనుష్యుల ఒడంబడిక అమలు జరుగక పోవడానికి బాధ్యతంతా బ్రహ్మానందరెడ్డిగారిదేనా! తెలంగాణా మంత్రులకు, శాసన సభ్యులకు బాధ్యత లేదా. పెద్ద మనుష్యులు సంజీవరెడ్డి, గోపాలరెడ్డి, అచ్చన్న, కొండా వెంకటరంగారెడ్డి, చెన్నారెడ్డి, జె. వి. గారలకు బాధ్యత లేదా?

ఏదో బ్రతుకు తెరువు కోసం తెలంగాణా ప్రాంతానికి వచ్చిన వారిని ఏంతప్పు చేశారని హింసించారు. అత్తగారి మీద కోపంతో కోడలు తన పిల్లలను కొట్టినట్లు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంపై కోపంతో కొంతమంది నాయకులు, అమాయకులైన ప్రజలను బాధ పెట్టేరు. ఇప్పుడు రాష్ట్రం విడిపోవాలంటున్నారు. విడిపోవడమంటూ వస్తే నాయకుల స్వార్థప్రయోజనాలకు కాకుండా, ప్రజల క్షేమానికి, అవసరమైతే విడిపోవచ్చును.

ఇంతకీ ఆంధ్రుల కేదో శని ఏనాటి నుండో పట్టింది. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఆందోళన యాభైఏళ్ల క్రితం ప్రారంభించాం. కొన్ని ఏళ్లు ఆందోళన సాగినా యిచ్చే దాత కనిపించ లేదు. వచ్చే ఆశకూడా లేకపోయింది. కాని రాష్ట్ర సాధనకు తెలుగు వాళ్లే కలిసి రాలేదు.

రాయలసీమ నెల్లూరు జిల్లాలవారు ఒకప్పై మొదటి నుండి ఏవో అడ్డుపుల్లలు వేస్తూనే వచ్చారు. మనం ఏకముఖంగా పని చేయలేకపోయాం.

మన తరువాత రాష్ట్రం కోసం ఆందోళన చేసిన ఉత్కళులు ఏనాడో బ్రిటిషువారి హయాములోనే సాధించుకున్నారు.

కొంతమంది రాయలసీమ నాయకులు తాము మద్రాసు రాష్ట్రంలోనే ఉంటామన్నంతవరకూ వెళ్లేరు. చివరకు 1937 లో శ్రీ బాగ్ ఒడంబడిక అనే పేరుతో ఒక ఒడంబడిక జరిగింది. ఈ ఒడంబడికతో గొడవ వదిలిపోయిందను కున్నాము. కాని స్వరాజ్యం వచ్చాక 1948 లో కూడ రాయలసీమ నాయకులు పాతపాటే పాడారు. కోస్తాజిల్లా నాయకులు, ప్రకాశం, పట్టాభి, రంగా గార్లు కలిసి పని చేయలేకపోతున్నారని శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు కోస్తా ఆంధ్రులతో రాయలసీమవారు కలిసి రారని అన్నారని ఆ రోజుల్లో లంకా సుందరం పత్రికల్లో గొడవ చేశాడు.

చివరకు ఆంధ్ర రాష్ట్ర ప్రసక్తి లేకుండానే రాజ్యాంగ చట్టం రూపొందించబడింది. నాయకుల ధర్మమా అని ఆంధ్రరాష్ట్ర స్థాపన వెనుకబడి పోయింది. చివరకు పొట్టి శ్రీరాములుగారు బలి అయితేనే గాని నాయకులకు బుద్ధి రాలేదు.

రాష్ట్రం వచ్చాక ప్రకాశంగారిని అడ్డుపెట్టుకొని రాయలసీమ నాయకులే అధికారాన్ని చేజిక్కించు కున్నారు. శ్రీ బాగ్ ఒడంబడిక మాత్రం మరిచి పోకుండా, విశాఖలో విశ్వవిద్యాలయం, అలానే ఉంచి, రాయలసీమ కర్నూలులో రాజధాని, గుంటూరులో హైకోర్టు ఏర్పడ్డాయి.

తరువాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు, ముఖ్యమంత్రి పదవికి, రాయలసీమ నెల్లూరు నాయకుల మధ్యే పోటీ జరిగింది. ముఖ్యమంత్రి పదవి మాకే మొదట యివ్వాలని తెలంగాణా వారు అడగ లేక పోయారు. కనీసం వంతుల వారీగా, తెలంగాణాకు రాయలసీమకు, కోస్తావారికి ముఖ్యమంత్రి పదవి ఉండాలని కూడా కోరలేదు.

ఆంధ్రప్రదేశ్‌కు రాయలసీమవారే ముఖ్యమంత్రి అయ్యారు. 1956 నుండి 1964 వరకు రాయలసీమవారే ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలించేరు. రాయలసీమ నాయకుల అవసరాలు తీరిపోయాయి గనుక శ్రీ బాగ్ ఒడంబడిక సంగతి ఎవరూ పట్టించుకో లేదు.

ఆంధ్రదేశంలో కోస్తా జిల్లా నాయకత్వం పడగొట్టాలని రాయలసీమవారు కృషి చేశారు. సాధించారు. కోస్తా జిల్లావాసి బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయాక, తెలంగాణావారిని కూడగట్టుకొని రాయలసీమ నాయకులను పడగొట్టేరు. ఇప్పుడు రాయలసీమ నాయకులు, తెలంగాణావారు బ్రహ్మానందరెడ్డిని దించి యీ సారి తెలంగాణావారిని ముఖ్యమంత్రి చెయ్యడం యిప్పుడు జరుగుతున్న రాజకీయ చదరంగపు టాటలోవేస్తున్న పై ఎత్తు. ఇదంతా ప్రాంతీయ దురభిమానాలను రేకెత్తించే విధంగా ఉందని అనుకోకండి. జరుగుతున్న చరిత్ర యిది. ఈసారైనా వంతుల వారిగా ముఖ్యమంత్రి పదవి ఉండాలనే నిర్ణయానికి వస్తే మంచిది.

ఈ సందర్భంలో ఒక సంగతి మాత్రం మరిచి పోకూడదు ఆనాడు ఆంధ్ర రాష్ట్ర స్థాపన ప్రయత్నాలకు రాయలసీమవారు అడ్డు తగలడానికి ఈ నాడు తెలంగాణావారు రాష్ట్రం విడిపోవాలనడానికి, గోదావరి, క్రిష్ణా, గుంటూరు జిల్లాల ప్రజల పట్ల గల అపోహ కారణమంటె సత్యదూరం కాదేమో. శ్రీమంతులైన యీ డెల్టా ప్రాంతీయులు వెనుకబడిన ప్రాంతాలవారిమీద పెత్తనం చెలాయిస్తారనే అనుమానాలు యీ అపోహకు కారణం.

ఏది ఏమైనా తెలుగువారి మధ్య సద్భావం నశించింది. తిరిగి సద్భావాన్ని స్నేహశీలతను పెంపొందించుకోవడం ప్రస్తుతమున్న నాయకుల వల్ల అయే పనిగా కనిపించడం లేదు.

తెలంగాణా రాష్ట్రం విడిపోవడం, మిగతా ప్రాంతం అంతా ఒక రాష్ట్రంగా ఉండటం కూడా ప్రస్తుత పరిస్థితులలో సంభవం కాదు. తిరిగి శ్రీ బాగ్ ఒడంబడిక బైటకు వచ్చి, తగాయిదాలు బయలు దేరుతాయి. బెజవాడ ప్రాంతంలో రాజధాని ఉండడానికి రాయలసీమవారు ఒప్పరు. ఈసారి రాజధాని కర్నూలులో కూడా ఉండదు.

కుంపటిలో ఉంచాలనవచ్చు. తాయిలాలు రక్షణలు పరించి వాదోపవాదాలు బయులుదేరవచ్చు.

కాబట్టి యీసారి ఆంధ్రప్రదేశ్ విడిపోవలసి వస్తే మూడు రాష్ట్రాలుగా విడిపోవడం మంచిది.

భారతదేశం చిన్న చిన్న రాష్ట్రాలుగా ఏర్పడితే పరిపాలనా సౌలభ్యం ఉంటుంది కేంద్రానికి తగినంత బలం ఉండేటట్లు రాజ్యాంగాన్ని రూపొందించు కొనవచ్చు.

20 కోట్ల జనాభా గల అమెరికాలో యాభై రాష్ట్రాలు ఉన్నాయి. బలమైన కేంద్ర ప్రభుత్వం ఉంది. 22 కోట్ల జనాభా గల రష్యాలో 26 రాష్ట్రాలు ఉన్నాయి 18 లక్షల జనాభా నుంచి 1 న్నర కోట్ల జనాభాగల రష్యన్ రిపబ్లిక్కు దాకా 14 రిపబ్లిక్కులు ఉన్నాయి. వీటిలో రష్యా జాతీయులను మినహాయించగా మిగిలిన ఫిన్నిష్, టర్కిష్, మంగోలు జాతీయులతో కూడిన రిపబ్లిక్కులు తిరిగి 13 చిన్న రాష్ట్రాలుగా విభజింపబడ్డాయి జాతులను బట్టి, భాషలను బట్టి, అందరినీ సంతృప్తిపరచడానికి, చిన్న చిన్న రాష్ట్రాలను కమ్యూనిస్టుల నిరంకుశ ప్రభుత్వంలో కూడా ఏర్పాటు చేయక తప్పలేదు

అందుచేత 50 కోట్ల జనాభా గల భారత దేశంలో 50 రాష్ట్రాలు ఏర్పడితే వచ్చే నష్టమేమీ లేదు ప్రతి రాష్ట్రంలోను విభజన గురించి ఆందోళన బయులు దేరడం, చివరకు కేంద్ర ప్రభుత్వం భాషా రాష్ట్రాలకు అంగీకరించినట్టుగా, విభజన కంగీకరించడానికి బదులు, దూరదృష్టితో ఆలోచించి, ముందుగానే పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా చిన్న రాష్ట్రాల వ్యవస్థీకరణకు అంగీకరించడం మంచిది

చిన్న రాష్ట్రాల ఉద్యమానికి ఆంధ్రులు నాంది పలికితే, మిగతా రాష్ట్రాలలో కూడా యీ ఉద్యమానికి సహకారం లభిస్తుంది ఈ ప్రాతిపదిక మీద వెంటనే ఉద్యమాన్ని ప్రారంభిస్తే, 1972 ఎన్నికలకు ముందే ప్రజా పరిషత్తును ఏర్పరుచుకుని కొత్త రాజ్యాంగాన్ని రూపొందించుకొని చిన్న రాష్ట్రాలను స్థాపించి ఎన్నికలు జరిపించుకోవచ్చు ఈలోగా ప్రజా పరిషత్తుకు కేంద్రం అంగీకరించక పోతే, చిన్న రాష్ట్రాల ప్రాతిపదిక మీద 1972 ఎన్నికలలో పాల్గొని విజయాన్ని సాధించవచ్చు. మిగతా కార్యక్రమం తర్వాత అమలు పరుచుకొనవచ్చు. ఈ రకమైన ప్రణాళికతో పురోగమిస్తే, కార్య సాఫల్యత జరుగుతుంది

అంతేగాని ఎవరో మంత్రులు, నాయకులు తప్పుజేశారు గనుక, రాష్ట్రం విడిపోవాలనడం సమంజసంగా లేదు ఒకప్పుడు క్రిష్ణాజిల్లాలో పట్టాభిగారు అయ్యదేవర వారు తగాయిదాపడితే యీ నాయకులకోసం, క్రిష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీని, పెద్దలు రెండు ముక్కలుచేసి, యిద్దరికీ పంచి యిచ్చారు. ఈ మనస్తత్వం నాయకులలోను, ప్రజలలోనూ పోవాలి రాష్ట్ర విభజన నాయకుల కోసం కాదు. అవసరమైతే ప్రజల క్షేమం కోసం జరగాలి.

చిన్న రాష్ట్రాలు దేశంలో ఏర్పడటంవల్ల పరిపాలనా సౌలభ్యం ఉంటుంది. అందువల్ల ప్రజల సమస్యలు తొందరగా పరిష్కారం అవడానికి వీలు ఉంటుంది. ఈ వాదనకు ప్రజాబలం చేకూరితే తెలంగాణ రాష్ట్రమేకాదు రాయల సీమ రాష్ట్రం కూడా ఏర్పడవచ్చు.


తెలుగువారి మధ్య ద్వేషాలు పెంపొందించుకోకుండా, అంతా కలిసి మూడు రాష్ట్రాలు సాధించుకోవచ్చు ఒకరి కొకరు సహాయ పడి అందరి బాగుకోసం కృషి చేయవచ్చు కాబట్టి చిన్న రాష్ట్రాల స్థాపన ఆలోచనను గురించి జాగ్రత్తగా పరిశీలించ వలసిన సమయం వచ్చింది. ఇప్పుడు కావలసినది ఆలోచనగాని ఆవేశం కాదు

ఈనాడు తెలంగాణా రాష్ట్రం వేరు పడాలనే వాదనకు కేంద్రం సుముఖంగా లేదు దేశంలోని ముఖ్యమైన పత్రికలన్నీ వ్యతిరేకంగా వ్యాఖ్యానించాయి. తెలంగాణాలో కూడా నాయకులంతా ఏకాభిప్రాయంగా లేరు. కాకపోతే, రక్షణల అమలుకు కేంద్రం జోక్యం కల్పించుకొని వెంటనే అమలు పరచవచ్చు దీనివల్ల తాత్కాలిక ఉపశాంతి లభించినా శాశ్వత పరిష్కారం కాజాలదు. చాలా రాష్ట్రాలలో వేర్పాటు ధోరణులు ఉన్నాయి. ఈ ధోరణులు పోవాలంటే చిన్నరాష్ట్రాల స్థాపనకు ప్రజాభిప్రాయాన్ని సమకూర్చాలి ఇట్టి ప్రయత్నానికి ఆంధ్రులు పూనుకుంటే శాశ్వత పరిష్కారానికి పునాదులు వేసినవారవుతారు.

ఇవి గాంధీ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న రోజులు. సత్య, అహింసల ఆధారంగా స్వరాజ్యాన్ని సాధించిన మహనీయుని స్మరించుకుంటున్న రోజులు. మహాత్ముని బోధలను విస్మరించి, దౌర్జన్యంతో తెలుగు వారు తమలో తాము కలహించుకోవడం శ్రేయస్కరంకాదు. భావి పౌరుల హృదయాలలో ద్వేష బీజాలు నాటడం మంచిదా? మొన్న శుక్రవారం 'గుడ్ ఫ్రైడే.' క్రైస్తుని సిలువ ఎక్కించిన రోజు. ఒక చెంపను గొడితే రెండవ చెంప చూపించమన్న మహనీయుని సంస్మరించే రోజు. ఆరోజున సికింద్రాబాదులో పోలీసులకు ప్రజలకు మధ్య పెద్ద పోరాటమే జరిగింది ఇప్పటికైనా మించి పోయింది లేదు. ప్రస్తుత పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ విభజనకు కేంద్రం ఆమోదించదు బలమైన కేంద్ర ప్రభుత్వంతో చిన్న చిన్న రాష్ట్రాలుగా దేశాన్ని విభజన చేసే కార్యక్రమానికి యావద్భారత దేశంలోను ప్రజాభిప్రాయాన్ని సమకూర్చే కార్యక్రమాన్ని చేపట్టి పురోగమించడం వల్లనే సత్ఫలితాలు కలుగగలవు దీనివల్ల కొంత ఆలస్యమైనా, దేశం మొత్తానికి లాభం కలుగవచ్చు.

ఇరువది యేండ్లుగా బ్రిటిషువారి పద్ధతిలో పార్లమెంటరీ డెమోక్రసీని అమలు పెట్టుకున్నాము ఇప్పుడు యీ పద్ధతిని మార్చుకొని అమెరికా రాజ్యాంగం వంటి దానిని అనుసరించడం వల్ల బలమైన కేంద్రప్రభుత్వం ఏర్పరుచుకోగలమేమో ఆలోచించుకోవాలి

బుద్ధిమంతులంతా యీ రకమైన ఆలోచనలకు ఒక రూపాన్ని యిచ్చి ప్రజానీకాన్ని సరియైన మార్గాలలో నడిపించ పూనుకుంటారని ఆశిస్తున్నాను. జైహింద్. ●



ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

ఆ. డీ. ఎల్., జెంషెడ్‌పూరు

ముగ్గురు కూతుళ్ళున్న మీరు కొడుకులున్న తల్లినిచూస్తే అయ్యోనాకు కొడుకు లేడే అని అనుకోరా!

కొందరు పుత్ర రత్నాలని చూస్తుంటె అటువంటి కొడుకుల్లేనందుకు సంతోషంగానే వుంటుంది లక్ష్మీరావుగారూ! కుళ్ళుగా ఉండడం లేదు.

హెచ్. ఎస్., మంచిర్యాల

అందరిలాగా మీకూ కుమారుడు కావాలని లేదూ?

మేం యివ్వబోయే జమీందారీకీ ముగ్గురు, చాలరా ఏం? మాకు పున్నామ నరకంలో నమ్మకం లేదు. చచ్చాక ఎవరిడ్చి పారేస్తేనేం? బ్రతికున్నన్నాళ్ళూ సుఖంగా బతికితే చాలదా?

పి. జె, కే., చీరాల

ఏమండీ ప్రేమించడం తప్పా?

తప్పే— అది కొంపలు కూల్చే ప్రేమ అయితే; ఎదుటి వ్యక్తిని కించపరిచేదైతే; సాటి స్త్రీని నిరాధారగా చేసేదైతే; తోటి పురుషుని పరువు తీసేదైతే; నలుగురిలో సిగ్గు పడవలసినదైతే— నిర్భయంగా తప్పని చెప్పవచ్చు— అటువంటి ప్రేమ.

టి. ఎల్. ఆర్., నిజామాబాదు

ఒక మంచి మనిషే దేవునితో సమానం కదా! మరీ దేవుళ్ళ గుళ్ళు ఎందుకంటారు?

ఆ 'మంచి మనిషి' ఈ రోజుల్లో కలికంలోకి కూడా కనపడ్డం లేదు కదా? అందుకే.

స్త్రీలు తమపేరుతో భర్తపేరు కలిపి వ్రాస్తారుకదా? మీరెందుకు వ్రాయరు?

మా వారికి స్వతహాగా పేరుంది బ్రదర్!

పి. ఏ., హైదరాబాదు

ఈ మధ్య ప్రభుత్వోద్యోగులు టీచర్లున్నగువారు రచనలు రచించకూడదని వ్రాశారు నిజమేనా?

నిజమేనట. ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వానుమతితో వ్రారువచ్చునట. కాని అంత ట్రబులెందుకని, ప్రముఖ రేడియో ఉద్యోగులంతా, ప్రభుత్వంలో ఉన్న ప్రముఖ రచయితలంతా, దొంగ సంతకాలతోనో పెళ్ళాల పేర్లతోనో రచనలు సినిమాలకీ, పత్రికలకీ రాస్తుంటారు. కొందరు పేరు కూడా అక్కర లేకుండా కేవలం డబ్బుచ్చుకుని ఊరుకుంటారు. రూలంటూ ఉంటే దాన్ని బ్రేక్ చేయడానికి దారంటూ ఉండనే ఉంటుంది [illegible]ండాల్ గారూ, ధైర్యం వహించండి.

శాంతమూర్తి. హైదరాబాదు

ఇదివరకు కంటె ఇప్పుడు మీ సమాధానాలు బాగుంటున్నాయి. మీకు నా అభివందనలు.

థాంక్యూ. తినగతినగ వేము తీయనుండు.... లాగా నా సమాధానాలకి అలవాటు పడి ఉంటారు!

టి. పి., సికింద్రాబాదు

ఆరుద్రగారిని విడిచి మిమ్మల్ని చేరే లోపల పదిహేను సంవత్సరాలు నెట్టేశారు. ఆరుద్రగారిలో ఉన్న బిగువు మీలోలేదు. ఆరుద్రగారిలో ఉన్న నెమ్మది మీలో మచ్చుకైనా కన్పించలేదు. మీది వట్టి దుడుకు స్వభావమై వుండాలి. ఎంతైనా ఆరు కలాల కృషి మెచ్చుకోక తప్పదు.

అంతేకదా మరి— అపోజిట్స్ ఎట్రాక్ట్!

జి. కే. కే., మెడ్చల్

1969 సంవత్సరంలో మీకు కలలో మీ ఆరాధ్యదైవం కనబడి ఏదైనా వరం కోరుకోమంటే ఏం కోరుకుంటారు?

ప్రోగ్రాం బాగులేకుంటే దానంతట అదే ఆఫ్ అయే రేడియో!

కే. ఎల్. ఆర్., హైద్రాబాదు

టీచరైన ఒక స్నేహితురాలికి జన్మదిన కానుకగా ఇవ్వడానికేదైనా పుస్తకం పేరు చెప్పండి.

ఏ ప్రముఖ పుస్తక సంస్థ కాటలాగైనా దగ్గిర పెట్టుకొండి. అది సులభం.

ఆర్. ఆర్; డి., కొత్తపల్లవరం

మీకు వచ్చే ప్రశ్నలన్నిటికి జవాబిస్తారన్నది పచ్చి అబద్ధం.

ఎలా కనిపెట్టావు చిట్టితల్లీ.

ఎన్. వి. ఆర్., కుర్దారోడ్డు

కొమ్మలు కత్తిరిస్తే చిగురుపెట్టింది కాని మొగ్గ తొడగలేదు. మీకు తెలిసిన సలహా ఏదైనా చెప్పండి.

నేను కాదు— నర్సరీవారు చెప్పాలి. గులాబికి వేయతగిన ఎరువులు నర్సరీలన్నిటిలో అమ్ముతారు. తెప్పించి వేయండి.

బి. వి. కే., కరీంనగరు

నిజం నిప్పులాంటిది అంటారు. నిప్పు కాల్తుంది కదా. అందుకని నిజం చెప్పకూడదంటారా?

సూటిగా నిజం చెప్తే ఒక్కొక్కసారి బెడిసి కొట్టవచ్చు. నిజం చెప్పడంలో కూడా డిప్లొమసీ కావాలి. నొప్పింపక తానొవ్వక.... చెప్పడం ఉత్తమం.

ఎమ్. బి. ఎస్., భువనేశ్వర్

రేడియో స్త్రీల కార్యక్రమంలో పురుషుల కంఠం ఎక్కువసేపు విన్పిస్తుందెందువల్ల?

బహుశా రేడియోస్త్రీల కరువేమో!

ఎస్. ఆర్. కే., ధర్మపురి

ఉన్నతమైన భావాలు ఉత్పన్నమవుతున్న ఈ రోజుల్లో ఆచరణలో ఎవరూ పెట్టలేక పోతున్నారు. కారణం;

ఉత్పన్నమైన భావాలు నేల విడిచి ఉంటున్నాయేమో.

పి. వి. కే. ఎన్., మునగపాక

రామలక్ష్మిగారూ, దేవుడు సృష్టించిన మానవులకంటె మానవుడు సృష్టించిన కాగితాలకు విలువ ఎక్కువగాఉంది. కారణం ఏమిటి?

ముందొచ్చిన చెవులకన్నా వెనుక వచ్చిన కొమ్ములు వాడన్నారు. వినలేదా?

సాగరశ్రీ, అర్లగడ్డ

మీ భర్తగారి కవిత్వం గురించి మీకెలాంటి ఉద్దేశ్యం ఉందో తెలుపగలరా?

నేను వారి కవిత్వాన్నే ముందు ప్రేమించాను సాగర్! ●


లిప్టన్ రూబీ డస్ట్ టీ
చక్కని రంగు, మంచి రుచి,
కమ్మదనము వీటన్నిటితో
నిండినది అతి త్వరలో
తయారగును
మంచి టీని మెచ్చేవారికి లిప్టన్స్ రూబీ డస్ట్.
పైగా రూబీ డస్ట్ ప్రతి పొట్లానికీ ఎన్నో
కప్పులు ఎక్కువ టీని ఇస్తుంది. బలమైన
పానీయ లక్షణంగల టీ. మిక్కిలి రుచి.
హాయి గొల్పించే సువాసన. రూబీ డస్ట్ టీని
త్రాగడం ఆహ్లాదకరం. ఎక్కువ పొదుపు
కూడ యిచ్చును.
RUBY
DUST
లిప్టన్స్ అంటె
మంచి టీ
LIPTON



తూరుపుకొండ ఎరుపెక్కింది.

ప్రాచీకోటికి మేలుకువ వచ్చింది.

కడలి ముసుగులోనుంచి కుంకుమ గాంధ పొడు కన్ను విప్పేడు. జలరాశినుంచి లేచిన సూర్యబింబం జలంలో మునిగి లేచిన పడుచు కాంతివదనంలా వుంది.

చూచుసంతలో ప్రొద్దు బారెడు పైకి జరిగింది. చూపుల్లో కొంచెం కరకు పెరిగింది. తరణి అరుణ కిరణాలకొరడా చురుకు మనేసరికి కెరటాల తురగాలకు పురకల్లో చురుకు హెచ్చింది. పరుగున పురికి దరికి యెగురుతున్నాయి. ఎంతగా ప్రయత్నించినా ధరణి పైకి దూకలేక మోకరిల్లి విరివిగా తురగాలు విడుస్తున్నాయి.

ఉదయకాంతుల్లో అలల గంతుల్లో సముద్రం సంతోషాల మెరుగు దిద్దుకుని మురిసిపోతుంది. ఆ పొద్దు పొడుపుల్లో సముద్రమ్మీదకు వేటకు వెళ్లిన నావలు తెరచాపలతో ఎల్లగొడుగుల్లా లేస్తున్నాయి. సమరంలో వ్యూహము పన్నిన విధంగా పడవలు సాగరంలో బారులు తీరి తేలియాడుతున్నాయి.

సందడితో యెగిరిపడుతున్న తరంగాల పై పందెంతో పరుగిడుతున్న వితురం గాలిలా దరికి దూసుకు వస్తున్నాయి నావలు. దరికి చేరేకొలది దూరదూరంగా వున్న పడవలన్నీ ఒక్కదానికి చేరుకుంటున్నాయి. నావలన్నీ మొగలోకి చేరాయి తొలినావ చెలియలి కట్ట దాటింది. ఆ వెనుకనే ఒక్కొక్కపడవ సముద్రాన్ని వదలి నదిలో ప్రవేశించింది. ప్రతి నావకు యిద్దరు ముగ్గురు జాలరులున్నారు. వారి ముఖాలు విజయగర్వంతో వెలిగిపోతున్నాయి.

పల్లెపడతులంతా వుత్సాహంతో యేటి దరికి వచ్చి మూగరు. గంపలకెత్తుతున్న చేపలను చూచి మురిసిపోతున్నారు. ఆ గుంపులో ఓ పడుచు చుక్కల్లో చందమామలా వుంది. ఆ కన్నెలేడి కన్నార్పకుండా తిన్నగా నావల్లోకి చూస్తుంది, చూపుల్లో ఆతృత అధికమైంది. మనసులో ఆందోళన ఆవరించింది.

'గంగత్తా!' ప్రక్కనున్న ముత్తైదువను పిలిచింది.

'ఎందుకే?' పలికింది గంగమ్మ.

'మీయబ్బాయేడి? కనిపించటం లేదు' సిగ్గుతో చిన్నారి పెదవులు తటపటాయించాయి.

గంగమ్మకూడా కాస్సేపు నావలకేసి నిదానించింది. మగనిని పిలిచి అడిగింది. అందరిదృష్టి మరిడి మీదకు మళ్లింది. 'ఏమయ్యాడంటే యేమయ్యాడు?' ఎవరికుట్టుకు వారే ప్రశ్నించారు.

'మరిడియ్యతో వున్న గున్నయ్యెడో చూడండి' గుంపులోనుంచి అన్నాడొకడు.

గున్నయ్యకోసం చూశారు. అతగాడు కూడా కనిపించలేదు. 'అయితే పడవ తప్పిపోయుంటాది' అని అప్పటికి నిశ్చయించారు.

ఆ పలుకులు కన్నె లేతగుండెను కలవర పరిచాయి. నిలువునా తనువు నీరయ్యింది. దుఃఖం ముంచుకు వచ్చింది.

'కంట తడిపెట్టకు భాగమ్మా! పడవ దారి తప్పివుంటాది.'

'రేపు యేటకు యెళ్లతాంగా యెదకి పట్టుకొత్తాం' అబలకు అప్పటికి ధైర్యం చెప్పారు.

పడవ తప్పిపోయిందో! నడి సముద్రంలో మునిగిపోయిందో!! మళ్లీ మరిడి గున్నయ్యలను కళ్ల చూస్తామన్నమాట వాళ్లకు అనుమానమే!

సాయంత్రానికల్లా ఆ వార్త చుట్టుప్రక్కన పల్లెలకు పాకిపోయింది. ప్రక్క

వళ్ళలో వున్న భాగమ్మ తల్లి మాణిక్యమ్మకు ఈ కబురు వినే సరికి, ఇక కాలూ చేయీ ఆడలేదు. ఎలా వున్నది అలాగే వచ్చి కూతురు చెంత వాలింది. తల్లిని చూచేసరికి భాగమ్మలో వున్న దుఃఖం గట్టుతెగి మరీ పొంగింది. 'అమ్మా!' అంటూ తల్లి ఒడిలో కూలిపోయింది.

తల్లిని పట్టుకుని కూతురు, కూతుర్ని పట్టుకుని తల్లి గొల్లుమన్నారు

'మాణిక్యాదినా! పెద్దదానవు నువ్వే అంత యిదైపోతే యెలా? పిల్లదాన్నేదో సముదాయించాలిగాని, నువ్వు కూడా దాంతో పాటు ఏడుస్తూ కూచుంటే అది మరీ బెంబేలెత్తిపోతాది' పక్కింటి వృద్ధురాలు వచ్చి మందలించింది.

'కడుపుతీపే అనుకో ఏం జేత్తాం! దిగుమింగుకోవాలి.'

'విద్దర బద్దకాన్నుంటే పడవ దారి తప్పుంటాది.'

'భాగమ్మ తాడు గట్టిదైతే ఏదో మొగకు చేరుకుంటారు '

ఇరుగుపొరుగమ్మలు మూగి తలోవిధంగా ఓదార్చారు. వారి మాటలు దుఃఖాన్ని కొంతవరకు శాంతపరిచాయి. పాపం భాగమ్మ యింకా తల్లి ఒడిలోనే తల దాచుకుని వెక్కి వెక్కి పడుతుంది.

నాలుగు రోజులు గడిచాయి. రోజా సముద్రంమీదకు వేటకు పోతున్నారు, వస్తున్నారు. కాని మరిడి నావ జాడ లేమీ దొరకలేదు. క్రింది మొగలో వార్కి పైమొగలో వార్కి కూడా కబురు అంద జేశారు. వారు ఏ జాడ దొరకలేదని తిరుగు కబురు పెట్టారు.

రోజా రోజుకు భాగమ్మ హృదయంలో ఆందోళన అధికమైంది. కూడు నోటికి సహించటంలేదు. తల్లి పూట పూటకు బ్రతిమాలి దగ్గర కూర్చుని మందలించేది. ఓ ముద్ద రెండు ముద్దలు అంతకన్న యెక్కువ నోటికి వెళ్ళేది కాదు 'పోయి వోళ్ల తోటి పోతామేంటే! ఏదో ఇష్టం చేసుకుని నాలుగు మెతుకులు తినాలిగాని' అని అప్పు డప్పుడు కసిరేది మాణిక్యమ్మ.

ఆ మాటకు అసలే నలిగిపోయివున్న భాగమ్మ పసిహృదయం ఎంత తల్లడిల్లేదో ఆ తల్లికేం తెలుసు. గొడ్డలిపెట్టులా తగిలిన ఆ మాటకు గుండె బ్రద్దలుకాగా కుమిలి కుమిలి యేడ్చేది.

భాగమ్మ ఆ రోజుకారోజు బాగా నీరసించి పోతుంది. కూర్చున్నకడనే కూర్చుంటుంది. నిలబడ్డచోటనే నిల్చుంటుంది. ఎప్పుడూ తడియారని కళ్లతో ఎక్కడికో చూస్తూ, ఏదో ఆలోచనల్లో తేలుతూ పరాకుగా వుంటుంది.

వారం తిరిగింది. మరిడి గున్నయ్యల కోసం చూడటంలో ఆతృత తరిగింది. ఇక వారు సముద్రం పాలయ్యారనే నిశ్చయాన్కి వచ్చారు. తొందరలోనే మైల మాపివేయటాన్కి నిర్ణయించారు.

ఆ రోజు—

భాగమ్మ పాలిట పరమశత్రువైంది. పసుపు మెడలోని నల్లపూసలు తెగి ఏటిలో ఏకమైనాయి. ముగ్ధ మొగమీద కుంకుమరేఖ రాలి నేలపాలైంది. చిన్నారి చేతుల గాజులు ముక్కలై మట్టిలో మట్టైనాయి. సంఘ నిబంధనలకు గురియై, స్త్రీకి అలంకారములైన పసుపు కుంకాలకు, పువ్వులకు, గాజులకు దూరమై రెమ్మలు విరిచిన పూలమొక్క అయ్యింది. ఆ ఘడియలో ఆమె లేతమనసు ఎంత బాధ పడివుంటుందో పాపం! చిత్రవధ చేసినా అంత బాధ పడివుండదు. ఏ వందల చిత్రవధల వ్యధనో అనుభవించి వుంటుంది.

* * *

'భాగీ...!భాగీ...!......'మగత నిద్రలో వున్న భాగమ్మ చెవిలో తంబుర తీగలా మ్రోగింది.

ఉలికిపడి కనులు తెరచింది. పిలచేది యెవరా? అని ఆలకించింది.

'అబ్బ !...ఈ మొద్దు నిద్ర రెప్పట్నుం చబ్బిందే ? ... భాగీ!' ఈ సారి గొంతు కొంచెం గట్టిగా పలికింది.

పలుకు ఈసారి మెలకువలోనున్న ఆమె చెవిలో అమృతాన్ని చిలికింది. హృదిలోఆనందాన్ని కెలికింది.

'ఆ గొంతు మావదే' మనసులో అను కుని 'వత్తున్నా మావా!' పరుగున వచ్చి తలుపుతీసింది.

కారుమబ్బు తొలగిన చందమామలా తళుకుమన్నాడు భాగమ్మ కనులలో మరిడి మావ. ఒక్షణం తా కళ్ళుచేసుకుని తన మావను ఎగాదిగా చూచింది భాగమ్మ. మరిడి ముగంనిండా నవ్వు విరిసింది. ఆ నవ్వులో వెన్నెల జల్లుపడుతుంది. క్షణం రెప్ప వేయకుండా మావ మొగంలోనికి సూటిగా చూచింది.

'ఏం భాగీ ! అలా చూత్తున్నావ్ ?' చూపుల్లోనే చిలిపిగా ప్రశ్నించాడు మరిడి.

ఆ చూపులో ఆమె ప్రతిఅణువు ఆనందంతో నిండింది. ఆనందాశ్రువులు పొంగాయి. కను కొలకుల్లో నిండాయి. ఉబ్బిన ఉబలాటంతో శరీరం సత్తువ గోలుపోయింది. కాళ్ళు యిక నిలద్రొక్కలా పోయింది.

'మావా !' బావురుమంటూ గడపదాటి మరిడి గుండెలపైన వాలిపోయింది.

తూలిపోతున్న లతకు అతడు తరువై నిలచాడు. తరువుకు లత చుట్టుకు పోయింది. ఆనందంతో అధరాలు కదల లేదు. కౌగిలిలో కలుసుకున్న హృదయాలు మూగగా మాట్లాడు కున్నాయి. తన్మయంతో కనులు మూతలుపడ్డాయి.

క్షణాలు గడిచాయి. మరిడికన్నులు విడి చాయి తన జాలిగుండెలో దాచుకున్న భాగమ్మ ముగాన్ని మృదువుగా పట్టియెత్తి ఆ ముగంలోనికి ముద్దుగా చూశాడు. కలువ ముఖంలోనికి జాబిలి చూపులు నిలిపి నటులుందా మధుర వీక్షణం. అతివ కనురేఖల్లో ఆనందాశ్రువులు యింకనూ ఆరలేదు. అవి నీటిబొట్లు కావు. చంద్రదర్శనంతో కలువరేకుల్లో పొంగిన అమృతబిందువులు.

'ఇన్నాళ్ళు నన్నొదిలి ఎక్కడున్నావ్ మావా ?' చంటిదానిలా గారం గుడిచింది.

సమాధానంగా మరిడి చేతిలో భాగమ్మ లేతబుగ్గలు నలిగిపోయినాయి. దొండ పళ్ళలాంటి పెదవులు విచ్చుకున్నాయి. ముగాన్ని వంచి ఆనందంతో అందుకున్నాడు మరిడి.

'ఉండుమావా !' వెలిసిగ్గు కురిపించింది. సిగ్గులో కనులు వింత సొగసును పులుపుకున్నాయి.

'నిన్నొదిలి నేనుండగలనా ! అందుకేగా నడి సంద్రంలో సిక్కినా తప్పించుకుని నీపక్క వాలిన' బుజ్జగించాడు

'ఇఁకనుంచి నన్నొంటిగా ఒదిలి నువ్వెక్కడికి యెల్లొద్దు మావా!... [illegible] అయ్యింది భాగమ్మ.

'అయితే మరి పెట్టెలోకి ఎప్పుడెళ్తాం? ఎలా వెళ్తాది?' చిలిపిగా నవ్వాడు మరిడి.

సమాధానం తోచక అమాయకంగా చూచింది భాగమ్మ.

'పిచ్చిపిల్లా! పగలనకుండా రాత్రనకుండా కూడూగుడ్డ కోసం దేవులాడుకునే మనలాంటోళ్లకు ఇక్కడ కాపురం సెయ్యాలంటే ఎడబాటు తప్పదు.'

'మరెక్కడ తప్పుతుంది మావా?' ఉత్సాహంతో అడిగింది.

'ఇన్నాళ్లు నేనున్నచోట. అక్కడ వుందీ లేదూ అన్న బెంగలేదు. ఎప్పుడూ సంతోసంగా గంతులెయ్యొచ్చు ఎంత ఆడినా పాడినా అసూయ పడేవాళ్లే లేరు.' ఉషారుగా చెప్పాడు

'ఐతే ఇంకనే అక్కడికే పోదాం' మగువ మనసు సంబరపడింది

'ఇప్పుడే పోగాం భాగీ!' భాగమ్మ చేయి అందుకుని దారితీశాడు మరిడి. సంతోషంలో మావ జంటను నడిచింది భాగమ్మ.

అత్మలు ఆనందంతో పొంగిపోయాయి. అడుగులు తేలికగా ముందుకు సాగాయి. తిన్నగా పోటిఒడ్డుకు చేరారు. వెన్నెల రాత్రి ఇసుకతిన్నెలో కాలూనేసరికి వారి కాళ్లు లేడిగంతులు గెంతాయి. చల్లని

కడలి గర్భంలో కాపురం

వెన్నెలలో ఇసుక తిన్నెలలో అలా జంటగా గెంతుతుంటే, మల్లె పువ్వుల్లాంటి వలువల్లో మేనులు దాచుకున్న ఆ మిథునం స్వేచ్ఛగా తిరుగాడుతున్న హంసల జంటలా వుంది.

ముందు తాను నావమీదకు దూకాడు మరిడి. చేయి అందించి భాగమ్మను లాగాడు. ఆ వూపుకు వచ్చి ఆమె మరిడిగుండెలపై బడింది. మళ్లీ వారిమేనులు అల్లుకుపోయాయి మోముల నవ్వులు వూచాయి.

కదలింది నీటిలో తెడ్డు.
వదలింది పడవ ఒడ్డు.

శుక్లపక్ష ద్వాదశ చంద్రుడు చక్కగా నవ్వుతున్నాడు. మబ్బు తేపీ అడ్డులేని మూలంగా ఆ నవ్వులను అడ్డుకునే మొనగాడు లేకపోవటంచే ఎడతెరపి లేకుండా జల్లుతున్నాడు. ఆ నవ్వుల్లో ప్రకృతిఅంతా వెండిమెరుగు పెట్టినట్లు మెరుస్తుంది.

తెడ్డు వూపుతో నావ ఒక్కొక్క అడుగే ముందుకు దాటుతుంది. మరిడి తెడ్డు వేస్తున్నాడు భాగమ్మ ఎదురుగా కూర్చుంది. ఓసారి పైనున్న చందమామవంక చూచింది. ఓసారి సరసనున్న మరిడిమావకేసి చూచింది కోమలి మదిలో అనురాగం మూసిరిసింది. కోకిల కంఠం జానిరాగం తీసింది.

'పైనున్న చందమామ
పక్కనా మరిడిమావ
రెప్పవెయ్యక నన్ను
నిక్కినిక్కి సూత్తుంటే
సెప్పరాని సిగ్గదో
కప్పి ముంచెత్తింది
'చందమావ ఎన్నెల్లో
మరిడిమావ నవ్వుల్లో
మోడైన నా బతుకు
మళ్లీ సిగురించింది'

పాట నిలిచింది. పడవ సముద్రాన్ని సమీపించింది. మరిడి మావ పరాకు విడిచి చురుగ్గా తెడ్డు వేయసాగాడు. ఒక్క వూపులో పడవ నదిని దాటి ఉదధిలోనికి దూకింది. మదించిన ఏనుగుల్లా గోల చేస్తూ పరుగున వస్తున్న కెరటాలను మెలకువగా దాటేస్తున్నాడు.


నావ కెరటమ్మీదకు ఎగసినప్పుడు ఆకాశాన్ని అందుకున్నంత అనుభూతి. అంతలోనే పాతాళానికి దిగపోతున్నామేమో అన్న భీతి. పడవ ఒక్కొక్క కెరటాన్నే దాటుతూ దరికి దూరవౌతుంది. దరి దూరమయ్యే కొలదీ అలల విజృంభణ సన్నగిల్లింది. చిరుగంతుల్లో ప్రశాంతంగా వున్న కడలి మధ్యన పడవ ఉయ్యాల లూగుతూ తేలుతుంది.

'బయట అంత అల్లరిచేసే ఈ సంద్రం మయాన ఎంత చల్లగావుంది మావా!' ఉల్లాసంగా ఊపిరి వదలింది భాగమ్మ.

'మంచివాళ్ల తీరే అంత. మాటల్లో కరుకువున్నా మనసులు వెన్న' ఉత్సాహంగా మరిడి పెదవులు కదిలాయి.

కలికి కనులు ఆనందంతో దశదిశలకేసి మిలమిల మెరిశాయి. ఆకాశంచుట్టూ నీటిలోన్కి దిగిపోయింది. చుక్కలతో మెరిసిపోతూ ముత్యాలపరదా దిగవేసినట్లుంది. సాగరగర్భం ఆ దంపతులకు అందాల మందిరంలా వుంది. మెల్లగా వూగుతున్న నావ ఊయల మంచంలాగుంది. మధుర స్మృతులతో మనసులు మైమరిచాయి.

'మావా!' అనురాగంతో మగని ఒడిలో



జారిపోయింది మెగుడు. 'ఎప్పుడూ ఇక్కడే వుండిపోదాం' ఆమె రాగం తీగసాగింది.

'ఇలా జంటగా కలకాలం ఈ సంద్రమ్మ తావే కాపుర ముండిపోదాం.' చెప్పుని కౌగిలిలో బిగించాడు మరిడి.

* * *

త్రుళ్లిపడి లేచింది భాగమ్మ. అప్పుడు ఆమె ముగం కళకళ లాడుతుంది. కళ్లు నులుముకుని చుట్టూ కలియ జూచింది. ఆ క్షణంలో ఆమె వదనం వెల వెల బోయింది. తను మామూలుగా నేలమీద తల్లి ప్రక్కనే పడుకుని వుంది. ఓ క్షణం మనో దృష్టి వెనుకకు మళ్లించి 'అంతా కలా!' అనుకుని భారంగా గాలి పీల్చి విడిచింది. ఇంకా ఆమె హృదయం ఊహాల్లోనే ఊగిసలాడుతుంది.

దిగులుగా వున్న ఆమె ముగంపై గబాలున ఎందుకో చిరునగవు వెలసింది. నవ్వుతూనే పైకి లేచింది. ఒళ్లు తెలియకుండా నిద్రపోతున్న తల్లి ముఖంలోనికి ప్రేమగా చూచింది. చూపులోనే కళ్లల్లో నీళ్లు తిరిగి వేలకు రాలాయి.

'నేను మావను వొదిలి వుండలేను. నేనూ మావవొద్దకే పోతాను' మనసులోనే గొణుగుకుంది.

గుండె దిటవు చేసుకుంది. కళ్ల నీళ్లు తుడుచుకుంది. గుమ్మంకేసి అడుగువేసింది. గడియ తీస్తున్నప్పుడు ఆమె చూపులు ఆకులు రాలిన మోడుల్లావున్న బోడి చేతుల పైన బడ్డాయి. మనసు చివుక్కుమంది. గిర్రున వెనుకకు తిరిగింది. చిలకొయ్యకు వ్రేలాడుతున్న పూసలపేరు తీసి రెండు ముక్కలు చేసి బోడిచేతులకు చుట్టబెట్టుకుంది. అద్దం అందుకుని నీడ చూచుకుంది. నెలబాలుడు కనరాని కాళరాత్రిలా వుంది మొగం. సెలయేరు కరువైన ఎడారిలా వుంది మెడ. కుంకుమరేఖ లేని ముఖాన్ని, మంగళసూత్రం లేని కంఠాన్ని చూచుకునేసరికి కనుకొలుకుల్లో నీళ్లు నిలచాయి. కుంకుమభరిణ తీసి నుదుట బొట్టు పెట్టుకుంది. పసుపుకొమ్ము దారానికి ముడివేసి మెడలో కట్టుకుంది. ఆ క్షణంలో సుమంగళి అయ్యింది.

ఒకసారి అద్దంలో చూచుకుంది. ముసి ముసిగా నవ్వుకుంది. ఈ వెట్టి ఉత్సాహంతో గుడిసెను దాటింది. మనసు తేలిక పడింది.

అప్పటికి చంద్రుడు పడమటి దిక్కు వాలుతున్నాడు. వెన్నెల పుచ్చపువ్వులా వుంది. ఎక్కడా ఏ అలికిడి లేదు. ప్రకృతి అంతా కునుకు తీస్తుంది.

పైట చెంగును నెత్తిమీదకు తీసుకుని ముసుగు కప్పుకుంది. మెల్లగా అడుగులు వేస్తూ వొడ్డును దాటింది. [illegible] ఒడ్డుకు వచ్చింది. పడవలు వరసని కట్టివున్నాయి. ఓ పడవను ఎక్కింది.

తాడు వదిలింది.


నావ కదిలింది.

సముద్రం చంద్రకాంతిని అందుకోవాలనే ఉత్సాహంతో పొంగిపోతుంది.

భాగమ్మ మరిడి మావను చేరుకోవాలనే ఉబలాటంతో పొంగిపోతుంది.

పడవ కెరటాలనుకట్టు దాటింది.

కడలి గర్భంలోకి దారితీసింది.



నలుగురి తలలో నాల్కలాగా మెసలగడం నేర్పు. అది తెలివివాడు చుట్టూ స్నేహితులూ ఆత్మీయులూ ఎవరూ మిగలరు సరికదా ఫలానా ఆవిడ తుమ్మల్లో పొద్దుకూకినట్టు ముఖం పెట్టుకుంటుం దెందుకు ? నవ్వితేనేం ? ఎదుటివారిని సరదాగా పల్కరిస్తేనేం ? అని చెప్పుకుంటారు. 'నాతో ఎవ్వరూ ఎక్కువరోజులు స్నేహంగా ఉండరు. కొద్దిరోజులు గడిచేసరికే నన్ను తప్పించుకు తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. నే మాట్లాడుతున్నా వినిపించు కుంటున్నట్లు అనిపించరు నేనంత బోరెత్తిస్తానా ? గోలగా ఉంటాననీ, ఎప్పుడు తగ్గాలో తెలియదనీ ఒకళ్లతో ఒకళ్లు చెప్పుకుంటూంటే విన్నానుకూడా. ఎక్కడికి వెళ్లినా మూల ఉండిపోవలసి వస్తుందేగాని నలుగురిలో చలాకీగా ఉండకల్గే నేర్పు రావడంలేదు. నా కెందుకీ చిన్న సంగతులు తెలియడంలేదు ఎప్పుడూ పైవాళ్లే ఎందుకు అదృష్టవంతులుగా తోస్తారు ?' అంటూ వాపోతూ దరిదాపు దుఃఖంతో ఉత్తరం తడిపేసిందో కాలేజీ విద్యార్థిని. 'పక్క పెరట్లో గడ్డి ఎప్పుడు పచ్చగా ఉంటుందిట' ప్రతి పశువుకీ. అలాగా పైవాళ్లనేర్పే కష్టపడి గుర్తించుతూ మనం మన మంచి లక్షణాలకి పదును పెట్టకపోతే ఇంతే అవుతుంది.




నా అభిమానులు?

కె. రామలక్ష్మి

సోదరి బాధంతా చిన్నపిల్లల చేష్టగా ఉంది అందరిదృష్టినీ ఆకర్షించడానికి గోల చేస్తే అభాసుకాక తప్పదుకదా? అలా జరిగినప్పుడు తన అదృష్టాన్ని, చేతకాని తనాన్ని నిందించుకుని 'పైవాళ్లు నాకంటె ఎప్పుడూ అదృష్టవంతులు' అని బీదార్పులతో తృప్తిపడుతుంది

కాని నలుగురిలో కలసి మెలసి ఉండ కల్గడం పుట్టుకతో వచ్చే అదృష్టం కాదని చిట్టితల్లికి తెలియకపోతే ఎలా ? అతి అందకత్తెలూ, ప్రజ్ఞావంతులే అందరి దృష్టినీ ఆకర్షించి, అందరినీ ఆకట్టుకోకలరనుకోడంకూడా అర్థంలేని మాట. అందరి ఆదరానికీ పాత్రులయే వాళ్లు 'తెలుసుకో తగ్గట్టు అనిపిస్తా రంతే వీరితో మాట్లాడితే సరదాగా ఉంటుంది. నవ్విస్తారు ఆలోచింపచేస్తారు. అనవసరంగా ఎదుటివారిని ఎత్తిపొడవరు, హింసించరు. వారితో హాయిగా అందరికీ కాలక్షేపం అవుతుంది. అంతే. వీరి మాట నేర్పరితనం ముందు వీరి అందచందాలెవరూ పట్టించుకోరు. అందంగా బొమ్మలా ఉన్న మనిషితో పదినిముషాలు



దాటి గడిపితూడదంటే. అందానికి తోడు వాక్చతురత లేకపోతే అది ఉన్న వారిపైపు మొగ్గక తప్పదు.


ఎదుటివారిలో నిజమైన కుతూహలం ప్రదర్శించ కల్గాలి — మాట్లాడుతూ మాట్లాడుతూ ఏదో ప్రశ్న అడగడం బదులు వినే ఓపిక లేకపోవడం—'ఎంతసేపూ తన గొడవేగాని ఎదుటిగొడవ పట్టించుకోకుండా ఉంటే — ఎలాగ ? ఎదుటివారి మాటకి వినేపాటి గౌరవంకూడా ఇవ్వలేని దానికి స్నేహితులు లేరని బాధపడి ప్రయోజనం శూన్యం.

స్నేహం స్వప్రయోజనాల కోసం చేస్తే


రేయ్! నావాటా రేపు ఒకరోజివ్వరా! అత్తగారింటికెళ్లాలి సొచ్చింది. అసలే మా అత్తగారికి పెద్ద అనుమానం.



అది ఆక్టోకాలం నిలవదు. తమ మెహ ర్బానీ ప్రదర్శనకి స్నేహితులు కావాలని చేరదీయడం కూడా అంతే. మన ప్రాముఖ్యం, మన ప్రత్యేకత, మన ఉన్నతి తెలియ చెప్పడానికే చుట్టూ స్నేహితులు అనుకుంటేనే...ఎవరికీ అక్కరలేనివ్యక్తిగా దూరంగా ఉండిపోవడం జరుగుతుంది. ''స్నేహితులు కావాలి' అనుకునేవారు కనీసం ముందు తనొక స్నేహితురాలు కావాలికదా? స్నేహపాత్రత ప్రదర్శించాలికదా? అది లేకుంటే—తనని పొగిడేవారే స్నేహితులను కుంటే...స్నేహితులని మార్చుకుంటూ పోక తప్పదు! ఎన్నాళ్ళు చేస్తారు స్తోత్ర పాఠం? ఏమంటారు? ''ఎవరూ?



కొత్త స్నేహితురాలా?'' అని మామయ్య అత్తయ్య నెప్పుడూ అడుగుతూ ఉంటాడు 'మరే మన సరస్వతమ్మగారి పక్కింటికి పక్కింటావిడట. వచ్చి పలకరించారు' అంటుంది అత్తయ్య. ఇల్లు దాటి వెళ్ళని అత్తయ్యలో కనబడని స్నేహశీలత ఉంది. అది అందర్నీ ఆకర్షిస్తుంది. అందుకే ఆవిడచుట్టూ అంతా చేరతారు. 'మీ ఆవిడో సంఘం పెట్టవచ్చు మావయ్యా' అంటే 'స్నేహితులు మిగలకుండా పోడానికా' అంటాడు మావయ్య. అభిమాన సంఘా లతో ఆరాధకుల సంఖ్య ఎంత పెరుగు తుందో సౌశీల్యత కొరవైతే స్నేహితులూ అంతే, కలికంలోకి దొరకరు! ●




రంగులరాట్నం

సొరచేపలు సముద్రతీరాన ఉండే వాళ్ళందరికీ పరిచయమే. అయితే మనం చూసేవి సామాన్యంగా, 2, 3 అడుగులకు మించవు. సముద్రంలో 40 అడుగుల వరకూ ఉండే కొన్ని ఘోరమైన సొరచేపలున్నాయి. వాటి దంతాలు చాలా వాడిగా ఉంటాయి. 100 అడుగుల పొడవుండే సొర చేపలుకూడా పురాతన కాలాల్లో జీవిస్తూ ఉండేవి. సొరచేపలకి మామూలు చేపలకి కొన్ని ముఖ్యమైన తేడాలున్నాయి. వీటి శరీరంలో ఎముక లుండవు మృదులాస్థి అనేది మాత్రం ఉంటుంది. అలాగే మామూలు చేపల కున్నట్లు పొలుసులు కూడా కన బడవు. నోటిలో దంతాలులాటివే, చర్మంమీద మొక్కమైన పొలుసు లుంటాయి. నిజానికి ఈ పొలుసులే దంతాలుగా మారాయి. అందువల్లనే, సొరచేప చర్మం 'షాగ్రీన్' అనే గరుకు పరికరం (ఆకురాయిలాగా) తయారు చేస్తారు. ఇక - మొప్ప చీలికలు, విడి విడిగా తలవెనుక, ఇటూ అటూ చెరి 5 ఉంటాయి. మామూలు చేపలకి మొప్పలమీద ఒక కప్పు ఉంటుంది. సొరచేపలు సముద్రంలో ఇతర జంతు వుల్ని వేటాడి తింటాయి. మనిషి దొరికినా తినేస్తాయి. కొద్దికాలంకింద ఆస్ట్రేలియా పూర్వ ప్రధానిని సొర చేపే తిని ఉంటుందని అనుమానిం చారు.

ఒక చిత్రమైన సొరచేప ఉంది దానిని 'సుత్తి తల సొర' అంటారు దాని తల ముందు సుత్తిలాగా ఉంటుంది. కళ్ళు దాని చివర ఉంటాయి నిజానికి దీని ఉపయోగం ఏమిటో మనకి తెలియదు.

సొర చేపలకి దగ్గిర బంధువులే యినవి మరికొన్ని ఉన్నాయి. 'రంపం సొరకి', తల ముందుకు పెద్ద రంపం లాగా ఎదిగి ఉంటుంది. దానిమీద 3, 4 సెంటిమీటర్ల పొడవు దంతాలు అటూ ఇటూ చాలా ఉంటాయి. దానితో రెండు మూడు దెబ్బలు చాలు జీవిని నరకడానికి. 'విద్యుత్తు చేప' (ఎలక్ట్రిక్ రే) ఒకటి ఉంది. ఇది స్వంతంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తుంది. తాకితే బలమైన 'షాక్' మనకి తగులుతుంది. అదే విధంగా స్టింగ్ రే 'కొండి చేప' ఉంది. అదీ సొర తరగతే. దాని తోకమీద కొన్ని ముళ్ళుంటాయి. ఒక్కొక్కప్పుడు అవి 10, 12 అంగుళాలు కూడా ఉం టాయి. పొరపాటున మనం కాలువేస్తే అది గుచ్చుకొని విపరీతమైన బాధ పెడుతుంది. —జమ్మి కోనేటిరావు



ఏది సత్యం? ఏదసత్యం?

సి. ఆనందారామం

జ రి గి న క థ.

కంట్రాక్టరు సుందరరావుగారు అయిశ్వర్య వంతుడు ఆయన భార్య శాంతమ్మ. వారి ఇద్దరి కొడుకుల తర్వాతది కల్యాణి కల్యాణికి వశాళి తటస్థ పడతాడు. అతను పేదవాడు. వాళ్ల పరిచయం ప్రేమగా మారుతుంది. తండ్రి ఆమె కొక పెద్ద సంబంధం తీసుకువస్తాడు. కల్యాణి ఇష్టపడలేదు. కొంత డబ్బు తీసుకుని వశాళితో మద్రాసు పారి పోవాలనుకుంటుంది ఇద్దరూ కలిసి మద్రాసు వచ్చేస్తారు కొద్దిరోజులకే ఇద్దరికీ మనఃక్లేశాలు వస్తాయి వశాళి కల్యాణిని అనుమానిస్తాడు. కల్యాణి సుమిత్రవద్దకి వచ్చి ఆమె సహాయాన్ని కోరుతుంది. సుమిత్ర వశాళి దగ్గరకు వచ్చి అతన్ని మనోవ్యధ నుంచి తప్పించాలని చూస్తుంది కల్యాణిపై అతని కోపాన్ని పోగొట్టాలన్న ప్రయత్నాలన్నీ వ్యర్థమవుతుంటాయి. వశాళి కల్యాణికి చేరు వవుతూనే దూరమవుతుంటాడు కల్యాణి దిగులు నానాటికీ హెచ్చవుతూ వుంటుంది.

12

'మిసెస్ కల్యాణీ! మీరలా కిటికీ దగ్గర నిలబడటం మానెయ్యాలి — లేవండి—'

ఆజ్ఞాపిస్తున్నట్లు అంది శ్యామలా దేవి.

'ఉహు! లేవను—'

అక్కడే నిలబడి బయటికి చూస్తూ తలైనా తిప్పకుండా అంది కల్యాణి — సరిగ్గా వశాళి వచ్చే సమయమది.

'అదే, మీ సమాధానమా? — 'దయచేసి కొంచెంసేపు నన్ను మాట్లాడించకండి—'

విసుక్కుంది కల్యాణి—

అగ్గిమీద గుగ్గిలం పడింది.

ఆ రోజే కల్యాణి ప్రవర్తన గురించి పై అధికారులకు రిపోర్టు వెళ్లింది — మొత్తం స్కూల్‌లోని టీచర్లందరి సంత కాలతో కలిసి.

శివరామయ్యగారికూడా ఈ సంగతి తెలిసింది—ఎంత కమిటీ ప్రెసిడెంట్ అయినా, స్కూల్ అంతా ప్రతిఘటిస్తున్నప్పుడు ఏం చెయ్యగలడు? పైగా అది గర్ల్స్ స్కూల్. అదీగాక శ్యామలాదేవి భర్త సి. ఐ. డి. ఆఫీసర్ — అలాంటి వాళ్లతో విరోధం తనకూ మంచిది కాదు

మానవ ప్రకృతి ఎంత విచిత్రమైనది?

శివరామయ్య సహజంగా చాలా మంచి వాడు—కానీ కల్యాణిని గురించి అతడు విన్న వార్తలు అతనిలో ఒక వింత వికారాన్ని ప్రవేశపెట్టాయి. ఇదివరకే అతడు కల్యాణీ వసంతరావులను గూర్చి కొంత కొంత విన్నాడు — వసంతరావును బాగా తెలిసిన వాడవటంచేత నమ్మలేక పోయాడు పూర్తిగా — ఇప్పుడు శ్యామలాదేవి కథనం కల్యాణిపట్ల పూర్తి తేలికభావాన్ని కలిగించింది శివరామయ్యలో —

క్రొత్త జరిపించి [illegible] కొని, జరి [illegible]

కారులో కూర్చొని కల్యాణి ఇంటికి బయలు దేరాడు, శ్యామలాదేవి చేసిన రిపోర్టు గురించి మాట్లాడే మిషమీద—

శివరామయ్యగారింతకుముందెన్నడూ కల్యాణిని చూడలేదు. ఆయనను — కారు దిగి వస్తున్న శివరామయ్యగారిని తెల్లబోయి చూస్తూ నిలబడింది కల్యాణి.

కల్యాణిని చూసి గతుక్కుమన్నారు శివరామయ్య గారు.

'ఈవిడనేనా, నన్నింత విసనకర్రగా చిత్రించినది?' 'నేను శివరామయ్యను—' దృఢంగా అన్నాడు.

భయంతో సంభ్రమంతో చేతులు జోడించింది. కూర్చోమనాలని కల్యాణికి తోచలేదు. ఆ ఇంట్లో ఎక్కడ కూర్చోవాలో శివరామయ్యకు తేలీ లేదు. ఒక్కసారి ఇల్లు నలుమూలలా పరిశీలించిన ఆయనకు కల్యాణి అనుభవిస్తున్న సౌఖ్యం ఏపాటిదో తేలిగ్గానే అర్థమయింది

'మీ మీద శ్యామలాదేవిగారు రిపోర్టు పంపించారు—'

కల్యాణి మాట్లాడలేదు—

'రోజూ సరిగ్గా కాలేజి తెరిచే సమయానికి కిటికీ దగ్గర నిలబడి రోడ్డు మీదకు పరీక్షగా చూస్తుంటారనీ, వద్దని చెప్పినా వినలేదనీ రిపోర్టు వచ్చింది— నిజమేనా?'

'నిజమే!'

[illegible] శివరామయ్యగారు [illegible]

'గర్ల్స్ స్కూల్లో పనిచేస్తూ కూడా మహిళలకు ఆదర్శంగా ఉండవలసిన మీరీ విధంగా ప్రవర్తించటం న్యాయమేనా?'

కఠినంగా అడిగాడు—

'న్యాయాన్ని గురించి నాకేం తెలీదు'

'అలాగా! మరి మీకు దేన్నిగురించి తెలుసు?'

శివరామయ్యగారి స్వరంలో హేళన.

'మానవత్వం మాత్రమే నేనెరుగుదును'

'నీతి నియమాలు మీకేవీ లేవన్నమాట!'

'లేవు—'

అంత స్పష్టంగా చెప్తున్న కల్యాణిని చూసి మతి పోయింది శివరామయ్యగారికి—

కల్యాణివంక వెకిలిగా చూస్తూ రెండడుగులు ముందు కేసారు వెంటనే 'అబ్బా!' అంటూ కూలబడిపోయారు—

ఆయన చేతులూ కాళ్ళూ స్వాధీనం తప్పిపోయాయి మళ్ళీ పక్షవాతం వచ్చింది ఈ సారి కోలుకోవటం అసంభవమని డాక్టర్ మొదట్లోనే చెప్పారు.

కల్యాణి కంగారుగా ఆయనను సమీపించింది. చటుక్కున రెండు చేతులూ జోడించారు శివరామయ్యగారు

'వద్దమ్మా! నన్ను ముట్టుకోవద్దు డ్రైవర్‌ను పిలు'—

'ఫరవాలేదు బాబయ్యగారూ! ముందు సరిగ్గా పడుకోండి తరువాత డ్రైవర్‌ను పిలుస్తాను—'

చాపమీద ఆయనను సరిగ్గా పడుకోబెట్టి తలకింద దిండు అమర్చింది కల్యాణి

శివరామయ్యగారికి పిల్లల్లేరు—కల్యాణి 'బాబయ్యగారు!' అని పిలిచేసరికి ఆయన హృదయం పులకరించింది—

కల్యాణి డ్రైవర్‌ను పిలిచింది డ్రైవర్ కల్యాణి సహాయంతో శివరామయ్యగారిని కార్లో పడుకోబెట్టాడు—

'అమ్మా! కల్యాణీ!' వాత్సల్యం తొణికిసలాడుతుండగా పిలిచారు—

'ఎందుకు బాబయ్యగారూ!'

'తర్వాత మా ఇంటికి రామ్మా! నాకు సాధ్యమైనంతవరకూ నీకా ఉద్యోగం పోకుండా ఉండటానికి ప్రయత్నిస్తాను. కానీ, వాళ్ళంతా ఒక్కటై నీ మీద కత్తి గట్టారు ముందు నేను డాక్టర్‌కి చూపించుకోవాలి వస్తానమ్మా! రేపు వీలు చూసుకొని నన్ను కలుసుకో!'

'అలాగేనండి!'

చేతులు జోడించింది కల్యాణి — అస్పష్టంగా ఏదో గొణుక్కున్నారు శివరామయ్యగారు. ఆయన కారు కదిలింది.

ఆ మరునాడే కల్యాణి చేతికి ఆర్డరు అందించింది శ్యామలాదేవి టెర్మినేషన్ ఆర్డర్—

కృంగిపోయింది కల్యాణి — వాళ్ళందరి ముందూ తన కన్నీళ్ళు బయటపడకుండా నిగ్రహించుకొని ఇంటికొచ్చి కరువుతీరా ఏడ్చింది. శివరామయ్యగారు గుర్తుకొచ్చారు. నడుచుకొంటూ బయల్దేరింది

శివరామయ్యగారిది రెండంతస్థుల మేడ విశాలమైన ఆవరణ — భ్రమరాంబగారి దిన చర్య అంతా పెత్తనాలతో సరిపోవటంతో ఇంటి గురించి శ్రద్ధ తీసుకునేవారు లేక ఇల్లంతా చాలా అశుభ్రంగా ఉంది. తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి ఎంత



కొట్టినా ఎవరూ పలకలేదు. మెల్లిగా తలుపు తోసుకుని లోపలికెళ్ళింగి హాల్లోనూ ఎవ్వరూ లేరు — బిక్కు బిక్కుమంటూ లోపలి కెళ్ళింది దక్షిణపు గదిలోనుంచి సన్నగా మూలుగు వినిపిస్తోంటే లోపలి కెళ్ళింది – శివరామయ్యగారు మంచంమీద పడుకుని బాధకు మూలుగుతున్నారు—

కల్యాణి దగ్గిరగా వెళ్ళింది

'ఏం కావాలి బాబయ్యగారూ !'

'నువ్వా అమ్మా! కాస్త మంచినీళ్ళు అందుకో తల్లీ!'

కల్యాణి లోపలికెళ్ళి గ్లాసులో మంచి నీళ్ళు తెచ్చి త్రాగించింది–పాపం, ఆయన రెండు చేతులూ, రెండు కాళ్ళూ బొత్తిగా స్వాధీనం తప్పిపోయాయి.

'ఎవ్వరూ లేరా బాబయ్యగారు!'

శివరామయ్యగారు పసిపిల్లాడిలా ఏడ్చేసారు.

'భ్రమరకు మొదటినుండీ నేనంటే నిర్లక్ష్యమేనమ్మా! నాకు తెలుసు — కానీ తెలివఉన్నవాడిని — భరించలేక — దానికి డబ్బు — దర్జా— ఆడంబరం —ఇవి తప్ప ఇంకేమీ అక్కర్లేదు ఇన్నాళ్ళూ అది ఆడించినట్లల్లా ఆడాను ఈ దశలో నన్నిలా వదిలి క్లబ్బుకెళ్ళిపోయింది — ఇంక నా పాట్లు కుక్కలు కూడా ఉండవు–'

కల్యాణి తన పైట చెంగుతో శివరామయ్యగారి కన్నీళ్ళు తుడిచింది.

'అలా అనకండి బాబయ్యగారూ! నే

ఏది సత్యం?...

న్నాను– నేను రోజూ రెండుసార్లు నా వచ్చి మీరెలా ఉన్నారో చూసి పోతుంటాను—'

'ఎందుకమ్మా! నేనేం చెయ్యగలను నీకు ? నిన్ను టర్మినేట్ చేసేసారుకదూ ! నేనేం చెయ్యలేక పోయాను — ఇప్పుడిక పూర్తిగా పడిపోయాను –నావల్ల నీకే ఉపకారమూ జరగదు '

'పోనీలెండి బాబయ్యగారూ, మన చేతుల్లో లేనిదానికి మనమేం చెయ్యగలం? మీరు నాకు సహాయం చెయ్యలేక పోయినంత మాత్రాన నా బాబయ్యగారు కాక పోతారా ? నేను రావటం మానను — మీ దుప్పటి చాలా మాసిపోయింది — వేరే దుప్పటి లేదా?'

'లేకేమమ్మా! ఆ బీరువాలో ఉన్నాయి కావలిసినవన్ని ఓపిగ్గా మార్చేవాళ్ళే లేరు'.

'నేను మారుస్తానుండండి–'

కల్యాణి బీరువాతెరిచి ఇస్త్రీ దుప్పటి తీసింది శివరామయ్యగారిని నెమ్మదిగా లేవనెత్తి వాలుకుర్చీలో కూర్చోబెట్టింది–పక్క దులిపి శుభ్రంగా వేసింది—

'పడుకుంటారా ?'

'కాస్సేపిలా కూర్చోవాలని ఉందమ్మా! పోనీ, నీ కేవైనా పనులుంటాయేమో, పడుకొంటానులే !'

'ఫరవాలేదు లెండి—కొంచెం సేపలా కూర్చోండి–నే నిక్కడే కూర్చుంటాను—భాగవతంలో పద్యాలు కొన్ని నాకు నోటికొచ్చు –చదవనా ?'

'చదువమ్మా !'

కల్యాణి కొన్ని పద్యాలు చదివింది— పొంగిపోయారు శివరామయ్యగారు—

'నా ప్రాణానికి చాలా హాయిగా ఉందమ్మా! ఎంతదృష్టం చేసుకున్నానో. నీలాంటి ఉత్తమురాలి అండ ఈ చరమ దశలో దొరకటానికి—!'

కల్యాణి నవ్వింది 'బాబయ్యగారూ ! ఈ అదృష్టాలూ, దురదృష్టాలూ, అన్నీ మనం చేసుకున్నవాటి ననుసరించే ఉంటాయా ?'

'ఏమోనమ్మా ! ఇట్లాంటి ప్రశ్నలకు సమాధానాలు ఎవరు చెప్పగలరు ? ఎంత ఆలోచించినా సమాధానాలు దొరకవు'

'అందుకే బాబయ్యగారూ ! ముందు బ్రతకటం నేర్చుకోవాలి—మన సుఖాలతోపాటు కష్టాలనుకూడా ప్రేమించగలగాలి–అదే ముక్తి–అదే స్వర్గం–అదే జీవితపరమార్థం—'

'అది సాధ్యమవుతుందా, తల్లీ!'

'సాధ్యంకాదు–ఆ నిరంతర సంఘర్షణే ఈ మానవజీవితం — ఈ సంఘర్షణను జయించిన వ్యక్తికి జీవితం పూర్తయినట్లే! అట్లాంటి వాళ్ళనే కాబోలు పురాణాలు జీవన్ముక్తులని కీర్తించాయి'

'నీకు చాలా తెలుసమ్మా! నీతో మాట్లాడుతోంటే నా బాధంతా మరిచి పోతున్నాను—'

'రేపట్నుంచీ రోజూ మీ దగ్గిర భాగవతం చదువుతాను బాబయ్యగారూ!'

'అంతకంటే కావలిసిందేముందమ్మా! భగవంతుడు నిన్ను చల్లగా చూడాలి—'


ఒక్కసారి నిట్టూర్చి తల వంచుకొంది కల్యాణి.

'పిగ్గుమాలినదానా! నేరుగా ఇంటికే వచ్చావా? నా బ్రతుకులో ఇలా నిప్పులు పోసింది చాలక ఇంకా ఇల్లు గుల్ల చేద్దామని వచ్చావా?'గుమ్మంలోనుండే గర్జిస్తూ వచ్చింది భ్రమరాంబ

వెలవెలపోతూ వించుంది కల్యాణి—

'నేను మీ బ్రతుకులో నిప్పులు పోసానా?'

'దొంగ లంజా! నువ్వు కాకపోతే ఎవరే? నాకు తెలీదనుకున్నావా? డ్రైవర్ నాకంతా




జి-11 గల సింథాల్
యిప్పుడు
ఎక్కువ సువాసన
సమృద్ధియైన నురుగును యిస్తుంది



మీకు లాభసాటిగా ఉండేలా
రెండు సైజులలో లభిస్తోంది

ఈ క్రొత్త, మధ్య రకపు సింథాల్
మీరు కొనగలిగే ధరలో లభిస్తోంది.
ఈ సబ్బులో ఒక ధర తప్ప
తక్కినవన్నీ ఎక్కువే.
ఎక్కువ సువాసన—ఆహ్లాద
కరముగా చాల సేపు నిలిచి ఉంటుంది.
ఎక్కువ నురుగు—మృదువుగా,
సమృద్ధిగా ఉంటుంది.
ఒక్క సింథాల్ లోనే గల,
సాటిలేని జి-11 మిమ్మల్ని
రోజంతా హాయిగా ఉంచుతుంది.



CINTHOL

INTERPUB/CS/16A TEL

ఏజెంట్లు కావలెను

నెలకు రు. 500 మీదగాని లేక ఆకర్షణీయమైన కమిషన్‌పైనగాని ఆర్టు శిల్కు చీరలు. టెరిలిన్ షర్టులు, పాంట్‌గుడ్డలు, స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు వగైరాలకు ఆర్డర్లు పొందుటకు ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. మా ఉచిత షరతుల కాపీలకు, పూర్తి నిడుపుగల శాంపిల్సుకు వ్రాయండి,


Arvind Agencies (A P.T 44)
P. O Box 1408 Delhi—6.

తెల్ల మచ్చలు

ఇదికూడా తెల్లమచ్చలను పోగొట్టుటలో ఇతర మందులకు సమానమేనని మీరు నిస్పృహ చెందేటట్లయితే వెంటనే మాకు శాంపిల్ నకై వ్రాయుండి. లాభం పొందినతర్వాతనే డబ్బు పంపండి. నమ్మకంలేనివారికి ఫార్ములా మాత్రమే పంపెదము. ఉచితంగా ఇస్తామనే ఆకర్షణీయమైన ప్రకటనలు చూచి మోసపోవద్దు.

Western India Co., (V.N)
P.O Katri Sarai (Gaya)

బాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్



ప్రపంచ ఖ్యాతి పొందిన 'నేషనల్ డీలక్స్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను [illegible] రు. 10/- వంతున [illegible] పొందండి. ప్రతి గ్రామానికి, [illegible] వివరములకు:

Music&Sound (A.S.V.P.W M-10)
P. B. 1576, Delhi-6.

తెల్లవెంట్రుకలుండవు

పొగడటం మాకు ఇష్టంలేదు. కానీ మా "కేశ్ రంజన్" ఆయుర్వేదిక్ [illegible] ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లగా మార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. [illegible] కంటిచూపు వృద్ధి చేయును. [illegible] 1000 పైగా [illegible] వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-

Western India Co., (S.N.)
P. O Katri Sarai (Gaya)

ఏది సత్యం?...

చెప్పాడు. నీ యింటికొచ్చారు—ఇలా పడిపోయారు—డాక్టర్ చెప్పలేదా? 'ఏదైనా బలమైన ఉద్రేకం వస్తే పడిపోతారని—' ఇంతకంటె ఏం కావాలి నిదర్శనం? ఇంకా ఏం చక్కబెడదామని వచ్చావ్?'

కల్యాణి మాట్లాడలేకపోయింది.

'నోరు మూసుకో! ఆ ఇల్లాలినేమీ అనకు' ఓపికంతా కూడదీసుకుని అరిచారు శివరామయ్యగారు—

'ఎందుకా అరుపులు? నాకేం భయమనుకున్నావా? ఇల్లాలట! ఇల్లాలు! ఎవరికి ఇల్లాలు? వింతమందికి ఇల్లాలు! అయ్యో నా రాత! ఇంటికొచ్చి నన్నే తిట్టిపోస్తుందమ్మా, నా బ్రతుకు కాలిపోయిందమ్మా.'

భ్రమరాంబ గట్టిగా రాగాలు మొదలుపెట్టింది.

కల్యాణి శివరామయ్యగారివంక తిరిగింది.

'బాబయ్యగారూ మిమ్మల్ని పడుకోబెట్టి వెళ్తాను.'

'వద్దమ్మా! వెళ్ళు—వెళ్ళు—ఇంక రాకు—'

వడిలిపోయిన ముఖంతో అన్నారు శివరామయ్యగారు.

'ఫరవాలేదు...లేవండి—'

కల్యాణి శివరామయ్యగారిని ఆయన పక్కమీద పడుకోబెట్టింది.

'రేపు వస్తాను. భాగవతం కూడా తెస్తాను.'

కల్యాణి నెమ్మదిగా బయటకు నడిచింది.

శివరామయ్యగారిని కల్యాణి పడుకోబెట్టింటే భ్రమరాంబవద్దని వారించలేదు తను పడుకోబెట్టా ననలేదు.

ఆవిడ ఏడుస్తూనే ఉంది. ఎంత ఏడ్చినా ఆవిడ దుఃఖం ఆగటం లేదు, పాపం!

* * *

ఆకలితో కడుపు దహించుకు పోతోంది. ఇంట్లో తినటానికేం లేదు — ఉసూరుమంటూ కూర్చుంది కల్యాణి—

ఈ శరీరం ఎంత విచిత్రమైన యంత్రం? ఎట్లాంటి ఆందోళనలలోనైనా, ఎంతటి చికాకులలోనైనా యాంత్రికమైన దేహావసరాలు తీర్చుకోక తప్పదు. ఇట్లాంటి యాంత్రిక శరీరంలో అత్యంత సున్నితమైన మనసు ఏమూల దాక్కొని ఉందో?

అడుగులచప్పుడుకు హృదయం తీవ్రంగా స్పందించింది — అవి మౌళి అడుగులు — మౌళి లోపలికొచ్చి చాపమీద కూర్చున్నాడు—అతనిముఖం బాగా ఎర్రగాఉంది—

'నిన్ను ఉద్యోగంలోంచి తీసేసారుట కదూ!'

'అవును—'

ఎందుకని మౌళి అడగలేదు—అడిగితే కల్యాణి చెప్పే కారణం వినలేదు.

'నువ్వు రోజూ శివరామయ్యగారింటికెళ్తున్నావుటగా?'

'అవును—'

'ఎందుకు?'

'ఆయనకు పక్షవాతం వచ్చింది. లేవలేకుండా ఉన్నారు. పొద్దున్నా, సాయంత్రం వెళ్ళి ఏం కావాలో చూస్తున్నాను. భాగవతం చదివి వినిపిస్తున్నాను—'

'నీకెందుకు ఈ తిప్పలన్నీ? ఆయన భార్య ఉందిగా!'

'ఉన్నా, ఆవిడ ఈ విషయాలన్నీ పట్టించుకోరు—'

'ఉహూ! అయితే నీకే పట్టిందన్నమాట! ఆయన నీకేమవుతారని ఇంత ఆసక్తి?'

మౌళి స్వరంలో హేళన కల్యాణిని గుచ్చుకొంది. సమాధానం చెప్పకుండా, ఒక్కసారి తలెత్తి చూసి తల దించుకొంది. కల్యాణి చూపులకు విలవిలలాడిపోయాడు మౌళి.

'నాకు తెలుసు కల్యాణీ! నీలో ఏ కోశానా కల్మషం లేదని నాకు తెలుసు—కానీ, అందరూ ఏమనుకొంటున్నారో తెలుసా? ఒకవంక నారాయణమూర్తి నీ దగ్గిరకి రాకపోకలు, నువ్వు శివరామయ్యగారింటికి రాకపోకలు—ఊరు ఊరంతా నిన్నుగురించే అనుకుంటున్నారు వినలేకపోతున్నాను—'

కల్యాణి సమాధానం చెప్పలేదు.

'పోనీ, నువ్వు శివరామయ్యగారింటికెళ్ళటం మానెయ్యరాదూ?'

'ఎలా? ఆయనను చూసే వాళ్ళెవరూ లేరు.'

'అయితే వెళ్ళటం మానవా?'

'ఉహూ! వెళ్ళకుండా ఉండలేను'

మౌళి కళ్ళల్లో నిప్పులు కురిసాయి. విసురుగా లేచాడు.

కల్యాణి దీనంగా అడిగింది.

'నాదగ్గర బొత్తిగా డబ్బులేదు రెండు రోజులనుండి తినటానికి తిండిలేదు. మీ దగ్గరమైనా డబ్బులుంటే ఇవ్వండి'

'సారీ! నా దగ్గరేంలేదు సుమిత్రకు కొత్త చీర కొనాలనుకొంటున్నాను. డబ్బు సరిపోదు—అయినా నీకు శివరామయ్యగా రివ్వరూ ?'

కల్యాణి సమాధానం చెప్పలేదు—వశౌలి విసురుగా వెళ్లిపోయాడు—

గుండెల్లో నొప్పి అధికం కాగా అలాగే చాపమీద వాలిపోయింది కల్యాణి.

కొంచెం సేపట్లోనే అడుగుల చప్పుడు వినిపించింది. వశౌలి స్వభావం తెలిసిన కల్యాణి వశౌలి తిరిగి వచ్చాడనుకొని ఆశగా తలెత్తింది.

సరోజిని ! !

'మిమ్మల్ని ఉద్యోగంనుండి తీసేసారని ఇవాళే తెలిసింది నాకు—ఎలా ఉన్నారో చూద్దామని వచ్చాను'

'ఇలా ఉన్నాను.' నీరసంగా నవ్వింది కల్యాణి—

'అంత నీరసంగా ఉన్నారేం ? అన్నం తిన్నారా ?'

'ఇవాళేకాదు. నిన్నా మొన్నా కూడా తినలేదు.'

ఇంకొకరెవరికయినా కల్యాణి ఈ విషయాన్ని చెప్పగలిగేది కాదు. కానీ, ఈ కొంచెం రోజుల్లోనే, కల్యాణికి సరోజిని సుమిత్ర అంతటి ఆత్మీయురాలై పోయింది.

'ఇప్పుడే వస్తాను—'

సరోజిని వెంటనే వెళ్లి ఒక్క అర గంటలో కారియర్‌తో భోజనం తీసుకొచ్చింది. కల్యాణికి స్వయంగా వడ్డించింది—కల్యాణి వద్దంటున్నా ఎంగిలికూడా తనే తీసింది.

ఆకలిబాధ కల్యాణికి మొదటి సారిగా అర్థమైంది. ఆ బాధ ఎంత దారుణమైంది ? దానిముందు ఇంకే బాధలూ గుర్తురావు. మానావమానాలూ, న్యాయ ధర్మాలూ—అన్నీ అతి తేలిగ్గా ఆ ఆకలి జ్వాలల మరుగున పడిపోతాయి.

రెండు రోజులు ఏం తినకుండా ఒక్కసారిగా తినేసరికి తిన్న తరువాత ఎక్కడలేని నీరసమూ ఆవరించింది. సొమ్మసిల్లి పట్లు పడిపోయింది.

'కల్యాణిగారూ! మీరేం అనుకోకూడదు. ఒక్కమాట !'

సంకోచిస్తూ సంకోచిస్తూ అడిగింది.

'చెప్పండి—'

'మీరు డబ్బుకి ఇబ్బంది పడుతున్నట్లున్నారు. ఈ యాభై మీ దగ్గరుంచండి—'

ఏదో తప్పుచేస్తున్నదానిలా సంకోచపడుతూ యాభైరూపాయలూ కల్యాణి పెట్టెలో పెట్టింది. కల్యాణి గుండెలను చీల్చుకొని ఒక్క నిట్టూర్పు వెలువడింది.

'మీ ఋణం ఎలా తీర్చుకోను సరోజినీ!'

'నన్ను—మీ సర్వ నాశనానికీ కారకుడైన వాడిభార్యను ఇంత నిర్మలంగా అభిమానిస్తున్నారు. ఇంతకంటె ఏం కావాలి నాకు ?'

'నా నాశనానికి ఒకరు కారకులా ? అసలు నేను నాశనమయిందేముందీ ?'

సరోజిని సమాధానం చెప్పలేకపోయింది బాధతో. ఆవిడ కళ్లలో నీళ్లు నిండుకున్నాయి.

'మీ జీవితంలో సుడిగుండాలు మిమ్మల్ని చిన్నతనంలోనే పరిపక్వదశకు లాక్కుపోయాయి. నేను మీతో ఏమని మాట్లాడగలను ?'

సరోజిని గొంతు పూడుకుపోయింది.

మధ్యాహ్నం కాఫీకూడా తయారుచేసి కల్యాణికిచ్చి వెళ్లిపోయింది.

సాయంత్రం వశౌలి వచ్చాడు మళ్లీ—వస్తాడని కల్యాణి అనుకొంటూనే ఉంది.

'ఉన్నావా ? శివరామయ్యగారింటికి వెళ్లిపోయావేమో అనుకున్నాను—'

'వెళ్తాను. ఇంకా చాలా బలహీనంగా ఉంది. కాసేపయ్యాక లేవగలిగే ఓపికొస్తే వెళ్తాను.'

వశౌలి బొమలు ముడిపడ్డాయి.

'డబ్బుకావాలన్నావుకదూ? ఎంతకావాలి?'

'అసలక్కర్లేదు. సరోజినిగారిచ్చారు.'

'ఓ వసంతరావు నిన్నొక కంట కనిపెట్టే ఉన్నాడన్నమాట! ఆ ఇల్లాలిని గూర్చి విన్నానులే! భర్త ఇంట్లోనే అడ్డమైనవాళ్లను పోగుచేస్తున్నా సహించటమే కాక, వాళ్లకు కాఫీ ఫలహారాలు కూడా ఈవిడే అందిస్తుందిట — ఇప్పుడు నీకు డబ్బు తెస్తోందన్నమాట!'


కల్యాణి సమాధానం చెప్పలేదు.

'అయితే నీకు డబ్బక్కర్లేదుకదూ! ఖర్చులన్నీ మానుకుని తెచ్చాను.'

'అక్కర్లేదు. మీ ఖర్చులు మానుకోకండి. సుమిత్రకు చీర కొనండి.'

'ఏమిటిది? నన్ను అనుమానిస్తున్నావా? నేను సుమిత్రా అలాంటి వాళ్లం కాము. క్షణికమైన ఉద్రేకాలకి లొంగిపోం.'

'మిమ్మల్ని అనుమానించే అధికారం కానీ ప్రశ్నించే అధికారంకానీ, ఇంకా నాకు మీరిస్తున్నారని అనుకోవటం లేదు. సుమిత్రమీద నాకనుమానం లేదు. అదీగాక మీరూ సుమిత్రా పెళ్లిచేసుకోవాలను



కొంటే నా అభ్యంతరం ఏమి ఉండదు— ఏదో ఒక రకంగా మీకు మనశ్శాంతి చిక్కి మీరు సుఖంగా ఉంటే అంతే చాలు నాకు—'

'ఛీ! ఛీ!' అని విసురుగా వెళ్లిపోయాడు—

ఆ ఛీత్కారం వసంతరావు ఎవరినుద్దేశించి ఎందుకు చేశాడో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు కల్యాణికి—

* * *

'ఎక్కడి కెళ్లావ్! ఇన్నాళ్లకి నువ్వు షికారు కెళ్లటం నేర్చుకొంటున్నావన్న మాట!'

చేతిలో కేరియర్‌తో అప్పుడే ఇంట్లో అడుగు పెడ్తోన్న సరోజినిని చూసి నవ్వుతూ అన్నాడు వసంతరావు—

'షికారుకెళ్లలేదు కల్యాణిగారింటి నుంచి వస్తున్నాను'

కల్యాణి పేరెత్తగానే ఒక్కక్షణం వసంతరావు ముఖం పాలిపోయింది తన ఉద్వేగాన్నణచుకుంటూ నిర్లక్ష్యంగా 'ఆ కేరియర్ దేనికి?' అన్నాడు

'ఆవిడదగ్గర డబ్బులేదు రెండురోజుల నుంచీ తిండి లేదు వండుకొందుకు శరీరంలో శక్తిలేదు—నేను వండి తీసికెళ్లాను'

వసంతరావు ముఖంలోకి చూసింది సరోజిని చటుక్కున ముఖం తిప్పుకున్నాడు వసంతరావు అతని శరీరం ఆపాదమస్తకమూ వణికింది

ఏది సత్యం?...

దేవుడు లేదు—దయ్యం లేదు.
నీతి లేదు—నియమం లేదు
అన్నీ కల్పితాలు—అంతా మనకోసమే

ఆనందంగా బ్రతకటమే జీవిత ధ్యేయం కానీ, తనెందుకిలా వణికిపోతున్నాడు? తన గుండెలెందుకింత వేగంగా కొట్టుకొంటున్నాయి? కల్యాణి పేరు తన చెవుల్లో పడేసరికి తన నెవరో పొడిచినట్లుగా ఉంటుందేమిటి?

కల్యాణి అదే ఊళ్లో ఉంటోందని వసంతరావుకు తెలుసు—స్కూల్లో చేరటమూ పనిలోంచి తొలగించబడటమూ కూడా తెలుసు—శివరామయ్యగారింటికి కల్యాణి ఎప్పుడూ వస్తూ ఉంటుందని కూడా తెలుసు—

అయినా ఇంతవరకూ కల్యాణిని చూడటానికి సాహసించలేకపోతున్నాడు

కల్యాణికి తను భయపడక్కర్లేదు—తనకు భయమన్నది లేదు—అయినా కల్యాణి ఎక్కడ కనిపిస్తుందోనన్న భయంతో వణికిపోతున్నాడు

ఒకనాడు మామూలుగా కాలేజి కెళ్తున్నాడు అలవాటుగా గర్ల్స్ స్కూల్ వంక చూశాడు కిటికీ దగ్గర నిలబడి ఆర్తితో వసంతరావుని చూస్తోన్న కల్యాణి కంపించింది. కల్యాణి కళ్లకి వసంతరావు తప్ప ఎవరూ కనిపించరు—కానీ అందరి కళ్లకి కల్యాణి కనిపిస్తుంది

ఆ మరునాటినుంచి ఆ రోడ్డుమీంచి రావటమే మానేశాడు—కానీ, కిటికీ దగ్గర నిలబడి కళ్లలో ప్రాణాలన్నీ నిలుపుకొని వసంతరావుని చూపులతో ఆరాధిస్తోన్న కల్యాణి రూపం ఒక్క క్షణమైనా మనసును వీడకుండా ప్రతిక్షణం మనసును తినేస్తోంది.

సరోజిని భోజనం వడ్డిస్తోండగా వంచిన తలెత్తి ఆవిడ ముఖంవంక చూడకుండానే అడిగాడు—

'ఆవిడకెందు కిన్ని అవస్థలు? వసంతరావు ఏమీ సహాయం చెయ్యడా?'

'నాకు తెలీదు—నే నడగలేదు—ఆ పరమ దుఃఖితురాలిని మరింత క్షోభ పెట్టగలిగే శక్తి నాకు లేదు—'

వసంతరావు ముఖం పాలిపోయింది—సరోజిని లోలోపల ఆశ్చర్యపోయింది లక్ష్మి ఆత్మహత్య చేసుకున్ననాడు కూడా ఈ వ్యక్తి కొంచెమయినా పశ్చాత్తాప పడలేదు

ఇన్నాళ్లకు ఈ మరమనిషిలో కూడా చైతన్యం కలుగుతోందా? పశ్చాత్తాపమనేది ఈయన అనుభవంలోకి వస్తుందా అసలు?

మరొక్క మాట మాట్లాడకుండా భోజనం ముగించాడు వసంతరావు—

సరోజిని తనుకూడా భోజనం ముగించుకొని ఇవతలి కొచ్చింది వరండాలో అటు ఇటు అశాంతిగా పచార్లు చేస్తున్నాడు వసంతరావు

సరోజినిని చూడగానే చటుక్కున ఆగి 'ఇప్పుడావిడదగ్గర డబ్బేమైనా ఉందా?' అన్నాడు

'మా నాన్నగారు చీర కొనుక్కోమని పంపిన యాభై ఆవిడకిచ్చి వచ్చాను'


'ఆ కాస్త ఏమూలకి?'

'ఏం చెయ్యను? అంతకంటె నా దగ్గర మాత్రం ఎక్కడిది?'

వసంతరావు గబగబ లోపలికెళ్లి ఖాళీచెక్కుమీద సంతకంపెట్టి సరోజినికిచ్చాడు—

'ఇదిగో! ఇది నీ దగ్గరుంచు—నీకు కావలిసింది తెచ్చుకో! కల్యాణిగారికెంత కావాలో అంత ఇయ్యి—'

పరోక్షంలో ఏ స్త్రీనీ మర్యాదగా బహువచనంతో వ్యవహరించటం వసంతరావు కేనాడు అలవాటులేదు వసంతరావు



…త్యాగిగారి [illegible] త్యాన్ని కలిగించింది.

ఆ చెక్ తీసుకోలేదు.

'తీసుకోవేం ?'

'ఆనాడు లక్ష్మి ఆత్మహత్య చేసుకున్న తరువాత లక్ష్మి భర్తకిలాగే డబ్బిచ్చి నోరు కట్టేసారు అక్కడితో మీ బరువు దిగిపోయినట్లే భావించారు మీరు చేసిన పనిలోని ఘోరం ఆ డబ్బుతో కడుక్కుపోయిందని భావించారు మీరు కానీ అది నిజంకాదు — ఆ డబ్బు మీ ఘోరాన్ని రెండింతలు చేసింది ప్రాణాలు కూడా వదులుకొన్న ఆ శీలవతి సౌశీల్యాన్ని మీరు డబ్బుతో తూచి సరిపెట్టుకోవటం మీ క్షుద్రత్వాన్ని మరింత అధికం చేసింది ఇప్పుడుకూడా మీరు...'

'ఆపు ! సరోజినీ ఆపు, దాన్నీ, దీన్నీ పోల్చకు. అసలు సంబంధం లేదు'

సరోజిని ఇంక మాట్లాడలేదు. చెక్ తీసుకోనూలేదు

తన జేబులోంచి వందరూపాయలు తీసాడు వసంతరావు—

'పోనీ, ఇదియ్యి—నువ్వన్నట్లు నా పాపాన్ని కడుక్కోవటానికి కాదు నా పాపం రెండింతలు కానియ్యి ఆ పాప భారమంతా నేనే మోస్తాను లే! ఈ డబ్బు ఆవిడకియ్యి ప్రసూతానికి'


'ఊహూ! ఇవ్వను ఈ డబ్బు ఆవిడకివ్వటం ఆవిడ నవమానపరచటం — నన్ను నమ్మిన ఆ అమాయకురాలినంత దారుణంగా అవమానించను—'

వసంతరావు ముఖం పాలిపోయింది ఆ డబ్బు జేబులో పడేసుకుని గట్టిగా నవ్వాడు. చెప్పులు తొడుక్కున్నాడు—

'మన ప్రక్క ఊళ్ళో ఎవరో వీధి భాగవతులొచ్చారుట! ఆడవేషం వేసేది 'ఆడవాళ్ళట! వెళ్ళి చూసొస్తా! కలిసేస్తే రాత్రికి రాను—అక్కడే ఉంటా!' విజిల్ వేసుకుంటూ వెళ్ళిపోయాడు

బొమ్మలా నిలబడి పోయింది. తను ఒంటరిగా గడిపిన అనేక భయంకర నిశీథులలో ఇదీ ఒకటి—దానికి చింతలేదు. కానీ తనింత మూర్ఖురాలైందేవిటి? ఈ వ్యక్తిలో పరివర్తన నాశిస్తిందేవిటి?

(ఇంకా వుంది)



అందని శిఖరాలు

అభాచంద్

[illegible] యింపాలా పోర్టికోలో ఆగింది. నౌకరు డోరుతీసి నుంచొన్నాడు. కారు దిగాను. డ్రైవర్ బ్రీఫ్‌కేసు తీసుకొని నా వెంట వచ్చాడు.

నేను హాల్లోకి రాగానే అప్పటి వరకు కబుర్లు చెప్పుకుంటున్న బంధువులు ఒక్కసారిగా ఆపేశారు. ఎవర్నీ పలకరించకుండా మేడమీది నా గదిలోకి వెళ్లాను. మాటు విప్పే ఓపిక లేక అలాగే సోఫాలో ఒరిగాను.

కొంచెం ఉక్కగా ఉంది. ఎయిర్ కండిషనర్ అప్పుడే ఆన్ చేశాడేమో కూల్ కాలేదు.

ఎందుకనో బద్ధకంగా, నీరసంగా ఉంది. కాస్సేపు అలాగే ఉండిపోయాను. బట్లరు ఆపిల్ జ్యూస్ తెచ్చాడు.

నెమ్మదిగా లేచి జ్యూస్ త్రాగి స్నానం చేశాను. అలసట తీరినట్లనిపించింది.

నైటు డ్రెస్ వేసుకొని బాల్కనీ పైకి వెళ్లాను. చల్లగాలి మనసు సేద దీర్చింది. వ్యాయామం శరీరానికి మత్తు కల్గించింది.

సాయంకాలాలు బాల్కనీ మీద కుర్చీలో కూర్చొని మారిపోయే ప్రకృతి అందాలు చూడటం నా కిష్టం. అప్పుడు నాలో ఏవేవో భావాలు రేకెత్తేవి. నాలో ఉన్న కవితావేశానికి రూపకల్పన జరిగేది.

కాని యీ రోజు మనసు దేనిమీదా నిలకడగా నిలవటంలేదు. నాలో భావ సంఘర్షణ బయలుదేరింది.

నౌకరు లైటువేసి వెళ్లాడు.

సాయంత్రపు సంఘటన మరీ మరీ గుర్తుకు వస్తోంది. అది మామూలు సంఘటనే. కాని దాని ప్రభావం నామీద బలీయంగా పడింది.

అయిదు గంటలకు యింటికి వస్తున్నాను. ట్రాఫిక్ జామ్ అవటంవల్ల మధ్యలో కారు కాస్సేపు ఆగింది. ఆ సమయంలో నా ప్రక్కనుంచి ఓ జంట వెళ్లింది. పల్లెటూరి వాళ్లలాగ ఉన్నారు. అతడు చారల చొక్కా వేసుకొని పంచె కట్టుకున్నాడు. మొహాన బొట్టు ఉన్నది. నల్లగా, బక్కగా ఉన్నాడు. ఆ అమ్మాయి చవకరకం టెర్లిన్ చీర కట్టుకుంది. తల నిండా పూలు పెట్టుకుంది. చామన ఛాయ. ముఖంలో ఆకర్షణ ఉంది. అతను ఆమె చెవిలో ఏదో చెబుతున్నాడు. ఆ అమ్మాయి వింటూ నవ్వుతోంది మిగతా ప్రపంచం అంతా మరిచి వాళ్ల లోకంలో వాళ్లున్నారు.

ఆ క్షణంలో వాళ్లకన్న అదృష్టవంతులు లేరనిపించింది నాకు. తరువాత వాళ్లకు ఎన్నో బాధలు, యిబ్బందులు ఉండవచ్చు. కాని ఓ క్షణం అయినా వాళ్లు హాయిగా నవ్వగల్గుతున్నారు.

నేను మనసారా నవ్వి ఎన్ని రోజులయిందో! డబ్బు అన్ని ఆనందాలకి మూలం అయితే, నేనెందుకు హాయిగా ఉండలేక పోతున్నాను.

వాళ్ల సంవత్సరపు సంపాదన నేను ఒక్కరోజు చేసే ఖర్చు అంత ఉండదు. అయినా వాళ్లు సుఖంగానే ఉండ గల్గుతున్నారు.

ఎందుకు నాకీ అశాంతి, అసంతృప్తి!

జీవితంలో మానవుడు కోరుకునేవన్నీ సాధించాను, సంపాదించాను.

లక్షలు ఆదాయం వచ్చే మైకా గనులున్నాయి. ఎక్స్‌పోర్టు, యింపోర్టు బిజినెస్ ఉంది.

ఎన్నో కంపెనీలలో డైరెక్టర్‌నయ్యాను. వందల ఎకరాల భూములున్నాయి.

షుగర్, సిమెంటు ఫాక్టరీలున్నాయి, ఎన్నో కార్లు, మేడలు ఉన్నాయి. ప్రజలలో పేరుంది. మంత్రివర్గంలో పలుకుబడి ఉంది. కొన్ని వేలమంది జీవితాలను శాసించే అధికారం ఉంది. యింకా ఏం కావాలి?

* * *

టైము పదకొండు అయింది. అంతా నిశ్శబ్దంగా ఉంది. పక్కమీద పడుకున్నాను. నిద్ర రావటంలేదు. నౌకరు వచ్చి లైట్లు ఆఫ్‌చేసి వెళ్లాడు.

కాస్సేపు అటు యిటూ తిరిగాను. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ నన్ను పరిహసిస్తున్నదానిలా తోచింది.

భాగ్యవంతులు విలాసాల్లో, వినోదాల్లో మునిగిపోయే సమయం యిది. డ్రింక్ చేస్తూనో, పేకాడుతూనో, బ్లూ ఫిలిమ్స్ చూస్తూనో, లేదా స్త్రీ సాహచర్యంలోనో ఆనందిస్తూ ఉంటారు.

కాని అవకాశం ఉండికూడ నేను ఏకాంతంగా యిలా ఆవేదనతో గడపటం ఎంత దురదృష్టం! యీ విలాసాలకి నేను బానిసనైనా బాగుండేది! కొంత సేపైనా యీ లోకాన్ని మరచి పోయేవాడ్ని.

కాని యీ నాటికి సిగరెట్టు కూడ అలవాటు చేసుకోని నేను మిగతా వ్యసనాలకి ఎలా బానిసను కాగలను?

యిరవయ్యేళ్లనాడు చిన్న యిండస్ట్రీతో ప్రారంభించిన నేను, యీనాడు యింత ఉన్నత స్థితికి రాగల్గాను అంటే అవకాశం, అదృష్టం కలసి రావటం మాత్రమే కారణంకాదు నాలో ఉన్న పట్టుదల, కృషి, నిరంతర తపన. నిగ్రహ శక్తి అన్నీ కలసి తోడ్పడ్డాయి.

* *

ట్రంక్‌కాల్ మాట్లాడుతుంటే ప్యూను విజిటింగ్ స్లిప్ తెచ్చాడు. పి. సుమ అని ఉంది. లోపలకు పిలిపించాను.

ఆమె వచ్చింది. నమస్కారం అందుకుంటూనే కూర్చోమని చెప్పాను. నా మిత్రుడు శ్రీనివాస్ యిచ్చిన లెటరు చూపించింది. ఆమె సర్టిఫికెట్స్ చూశాను. బి. ఏ. పాసయింది. టైపు, షార్టు హాండ్ హయ్యర్.

అప్లికేషన్ రాసియిమ్మని తెల్లకాగితం యిచ్చాను.

ఆమె దస్తూరి చూడటం ఒక ఉద్దేశ్య

మైనా ఆమెను పరిశీలనగా గమనించ
వచ్చనే అభిప్రాయం కూడా ఉంది.

ఆమె తల వంచుకు రాస్తోంది. మనిషి నిరాడంబరంగా ఉంది. యిరవై సంవత్సరాలుండవచ్చు. సహజమైన అందం తప్ప అలంకరణ ఏమిలేదు. తెలివి గలది అనిపించింది.

అంతవరకు ఆమెను చదువగల్గాను. అప్లికేషన్ పూర్తి చేసింది.

నేను ఫోనులో ఏదో మాట్లాడుతూ ఆమెను కాస్సేపు అలాగే కూర్చో పెట్టాను. అమె సహనాన్ని కూడా పరిక్షించాలని నా అభిప్రాయం. ఆమె అలాగే కూర్చుంది. ఆమెలో ఏం జరుగుతుందో అన్నభయం తప్పితే విసుగు, కోపం ప్రస్ఫుటం కాలేదు.

చివరకు అన్నాను.

'చూడు మిస్ ముమా! నీ క్వాలిఫికేషన్స్, ఎక్స్‌పీరియన్స్ అంతా బాగానే ఉంది. కాని ప్రస్తుతం నీకు తగిన ఉద్యోగం ఖాళీగా లేదు. కొన్నాళ్ళయిన తర్వాత అయితే ఏదైనా చూద్దాం!'

ఆమెలో తత్తరపాటు కన్పించింది. ముఖం పాలిపోయింది.

'సార్! ఉద్యోగం దొరుకుతుందని ఎంతో ఆశతో వచ్చాను. యీ ఉద్యోగం దొరక్కపోతే మేము పస్తులుండాల్సిందే సార్! అంతకన్న నేనేమి చెప్పలేను' అంటూ జాలిగా చూసింది.

'నీకంతగా కావాలంటే బొంబాయిలో స్టెనోపోస్ట్ ఖాళీగాఉంది. నీకు అభ్యంతరం లేకపోతే అక్కడ జాయినవవచ్చును'. దృఢ స్వరంతో అన్నాను.

'లేదు సార్! మా అమ్మా నాన్న యిద్దరు తమ్ముళ్లు యిక్కడే ఉన్నారు. బొంబాయిలో ఉద్యోగం అయితే ఏమి ప్రయోజనం ఉండదు సార్. ఎలాగైనా యిక్కడే యిప్పించండి సార్' ప్రాధేయ పూర్వకంగా అడిగింది ఆమె.

నేనేమీ మాట్లాడలేదు. లాభం లేదన్నట్టుగా తల ఊపాను. అయినా ఆమె అక్కణ్ణుంచి కదలలేదు.

'సరే! నీకిక్కడే ఉద్యోగం యిస్తాను. కాని అందులో కొన్ని యిబ్బందులున్నాయి. అది మగవాళ్లకి ప్రత్యేకించినది' అంటూ ఆగాను.



ఆమెలో చైతన్యం కనిపించింది. ఆస క్తిగా నావంక చూస్తోంది.

'అవసరమైతే రాత్రి ఎనిమిదింటి వరకు ఉండాలి. ఒక్కోసారి యింటికి కూడ వచ్చి పనిచెయ్యాల్సి ఉంటుంది. నాతో పాటు మీటింగ్సుకి రావాలి. యివన్నీ ఆడ పిల్లవు గనుక నీకుగాని, మీ యింట్లో వాళ్ళకుగాని అభ్యంతర ముండవచ్చు. అందుకని ఆలోచించుకొని నీ కిష్టమైతే చెప్పు. నా పర్సనల్ అసిస్టెంటుగా వేసుకుంటాను' అని ముగించాను.

ఆమె కాస్సేపు తటపటాయించింది. చివరకు అన్నిటికి అంగీకరించింది. వెంటనే ఉద్యోగంలో జేరమని ఆర్డరు టైపు చేయించి యిచ్చాను ... కొంత ఎడ్వాన్సు తీసుకోమన్నాను. ఆమె వెళ్ళిపోయింది.

రాఘవ్ పెళ్ళికి లీవు కోరటంవల్ల ఆమెకు యీ ఉద్యోగం యివ్వడానికి వీలయింది. నా పర్సనల్ అసిస్టెంటుగా తీసుకోవడం గబట్టి ఆమెను అన్నివిధాలుగా పరీక్షించాల్సి వచ్చింది. మిగతా ఉద్యోగాలకయితే పదిహేను నిముషాల యింటర్వ్యూ ఉంటుంది అంతే.

అప్పుడే చాలా టైమయింది.

అవసరమైన కాగితాలకింద సంతకాలు పెట్టాను...తరువాత నేను, జనరల్ మేనేజరు ఎయిర్‌పోర్టుకి బయలుదేరాం.

* * *

రెండు రోజుల తర్వాత ఉద్యోగంలో

అందని తీరాలు

ప్రవేశించింది సుమ. రాఘవ్ లీవ్‌లో వెళ్ళే ముందు వర్కు అంతా నేర్పమని చెప్పాను. ఆమె తొందరగానే అంతా నేర్చుకొంది. ఎప్పుడూ విసుక్కోకుండా హుషారుగా పని చేసేది.

నాకు ఎలాంటి యిబ్బంది లేకుండా నేను కోరినట్లుగా చేసేది.

ఆమె వచ్చి నెలరోజులయింది. ఆమెలో చాల మార్పు వచ్చింది. మొదట్లో నిర్లిప్తతగా, నిరాడంబరంగా ఉండేది. కాని తరువాత చలాకీగా పనిచేస్తూ సరదాగా మాట్లాడేది. కొంచెం మోడరన్‌గా ఉండటం నేర్చుకొంది. ఆమె కళ్ళలో కొంత కాంతి ప్రవేశించింది.

ఆమెలోని అందం, ఆకర్షణ నన్ను విచలితుణ్ణి చేయసాగాయి. ఎంతోమంది యువతులతో నాకు పరిచయముంది. కొంత మంది యువతులు నాకు దగ్గరకు రావాలని ప్రయత్నించే వాళ్ళు.

ఏనాడూ నా మనస్సు నిగ్రహం తప్ప లేదు. కాని అంతవరకు ఎవరిమీద కలగని భావం ఆమెపై కలగసాగింది. నా ఆలోచనలు ఆమెమీదనే కేంద్రీకృతమయ్యేవి.

కాగితాలు యిచ్చేటప్పుడు ఆమె చేతి వేళ్ళు తగిలితే నాకు అదోలా అయ్యేది. ఆమె మాత్రం నిర్వికారంగా ఉండేది.

మేమిద్దరం ఎన్నోసార్లు ఏకాంతంగా ఉండేవాళ్ళం. నాతో ఏవో చేయాలని పిచ్చి ఊహలు కలిగేవి. ఆమె నిర్మలంగా ఉండేది.

ఆవేశంలో ఏం చేస్తానో అన్న భయం నాలో కలగసాగింది. ఆమెకు దూరంగా ఉండాలని బొంబాయి, ఢిల్లీ కాంపులు వేసుకొనేవాడ్ని. కాని ఆమె ఊహలు నన్ను వెంటాడేవి

ఆమె జ్ఞాపకాలు నన్ను నిలవనిచ్చేవి కావు. అందుకని తిరిగి వచ్చేవాడ్ని.

నాలో ఆవేశం కట్టలు తెంచుకున్నా బయటికి ఎంతో నిశ్చలంగా కన్పించేవాడ్ని. నా హోదా, పరువు, అధికారం నన్ను నిశ్చలునిగా చేసేవి.

ఆమె మనస్సు కనిపెట్టాలని రెండు, మూడుసార్లు చనువుగా భుజాలమీద చేతులు వేశాను. ఆమె నవ్వుతూనే నాకు దూరంగా పోయేది.

ఆమెపై నాకంత ఆకర్షణ కలగటానికి కారణం అదేనేమో అన్పించేది. నాకు పరిచయమైన స్త్రీలందరూ నేను వాళ్ళతో మాట్లాడితే చాలు అన్నట్లుగా వ్యవహరించేవారు. కాని సుమ నన్ను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకపోయినా, నామీద ఏ విధమైన ఆసక్తిగాని, అనురాగంగాని ప్రదర్శించలేదు.


రాఘవ్ సెలవు యింకో నెలరోజులు పొడిగించాడు. సుమతోపాటు రెండుమూడు పార్లు కాంపులకి వెళ్ళవలసి వచ్చింది. అప్పటినుంచి సుమ కొంచెం చనువుగా మెలిగేది. ఆమెలో ఉన్న నిర్లిప్తత, భయం పోయాయి.


నేనుకూడా సరదాగా నవ్వుతూ మాట్లాడే వాడ్ని. ఆఫీసు విషయాలే గాక ఎన్నో విషయాలు చర్చించుకునేవాళ్ళం.

ఆరోజు ఏదోపని ఉండటంవల్ల సుమ యింటిదగ్గర నాతోపాటే ఉండిపోయింది. యిద్దరం కలసి భోంచేశాం. వర్షం జోరుగా కురుస్తోంది. ఉరుములు, మెరుపులతో వాతావరణం తుఫానువచ్చేలా ఉంది.

ఆ వాతావరణంలో అందంగా అలంకరించుకొన్న సుమ ఒంటరిగా ఎదురుగా ఉంటే నా మనస్సు చలించింది. నిగ్రహించుకోలేక పోయాను.

ఆమెను ఒక్కసారి దగ్గరికి లాక్కొని పెదవులు చుంబించాను. యింకా మీదికి





చదవండి:

ఇది చాలా సులభం ప్రత్తి పంట ఎక్కువగా వుండి, రకం బాగుంటే లాభాలు కూడా అధికంగానే వుంటాయి గదా. మీ ప్రత్తి పంటలను, వాటిని నాశనము చేసే చీడ పురుగుల నుండి రక్షించుకొంటే, మీకు అధికంగా లాభాలు వస్తాయి.

కవుటి పురుగులు, కాయలను తినివేసే పురుగులు, 'కట్‌వర్మ్స్' మరియు 'జాసిడ్స్' మొదలగు చీడ పురుగులు మరియు కీటకముల నుండి పంటలకు మంచి రక్షణనిచ్చే మార్గము ఇదిగో 'హీలియోటాక్స్' క్రిమి సంహారక మందును జల్లండి! ఇది ఎంతో బాగా పనిచేస్తుంది. ఒక సారి హీలియోటాక్స్ జల్లితే, వర్షాలు కురిసినా, చీడ పురుగులను నాశనము చేసే దాని శక్తి తగ్గదు

ఇప్పుడే హీలియోటాక్స్ కొనండి 1 మరియు 5 లీటర్ల డబ్బాలలో సులభంగా లభిస్తోంది. మీ స్థానిక డీలరును గాని, దగ్గరలో నున్న రాలీస్ స్టాకిస్టును గాని అడగండి.

నౌరోస్‌జీ వాడియా & సన్స్ (ప్రైవేట్) లిమిటెడ్
నెవిల్ హౌస్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1
—యు ఎస్ ఎ లోని హెర్క్యులిస్ ఇన్‌కార్పొరేటెడ్ వారి ఏకైక దిగుమతిదారు

HERCULES


హీలియోటాక్స్

మీ ప్రత్తి పంటలకు
రక్షణనిచ్చే క్రిమిసంహారక మందు

పూర్తి వివరములకు మీకు దగ్గరలోనున్న, రాలీస్ స్టాకిస్టును అడగండి

ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య
సౌభాగ్యములకు
ఆధారపడునది
లోధ్ర
60 సంవత్సరముల పైగా
ప్రసిద్ధినొందినది





కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు
సీతారామ జవర్లాల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ - సికిందరాబాదు మదురై
బరహంపురం - బెంగుళూరు

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్ వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.

SULEKHA BOOK DEPOT
(E) ALIGARH.

3 నెలలు ఉచిత బహుమతి



కాశ్మీర్ & బెంగుళూర్ ఆర్టు సిల్కు చీరెలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను, రంగులలోను నావద్ద గలవు. పెద్ద సైజులల్ మాత్రమే లభించును. 1 డీలక్సు చీరె రు. 13-50; 2కి రు. 26
3కి రు. 37-50; 4కి రు. 47.
రెండు లేక అంతకుపైచీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్సిల్ ద్వారా పంపెదము.
Atlas Co., (APT-99)
P. B 1329 Delhi 6

అందని తీరాలు

లాక్కోసాగను. అనుకోని యీ పరిస్థితికి సుమ కంగారుపడింది. నెమ్మదిగా విడిపించుకోవటానికి ప్రయత్నించింది.

కాని ఆమెను యింకా బలంగా నాకౌగిల్లో బిగించాను. ఆమెను నాలో కలుపుకోవాలనే తపన. ఏదేదో చేయసాగాను. ఆమె ఎన్నో విధాలుగా నానుండి విడిపోవాలని ప్రయత్నించింది. అంతా వ్యర్థమైంది.

చివరకు నా చెంప మీద బలంగా కొట్టింది. అంతటితో నామైకం వదిలింది. ఆమెను విడిచిపెట్టాను.

నా చెంప తడుముకున్నాను ... కొద్దిగా వాచింది. సుమ బెదురుతూ నావంక చూస్తోంది.

నన్ను చెంపమీద కొట్టే సాహసమా! ఒక యువతికి!

యిది నా వ్యక్తిత్వానికే భంగపాటు. నా గౌరవ మర్యాదలకు తీరని మచ్చ.

నాలో కోపం కట్టలు తెంచుకొంది. చేతికందిన ఫ్లవర్‌వాజు ఆమె పైకెత్తాను. ఆకులా ఒణికిపోతూ భయ విహ్వలయైన ఆమెను చూసేసరికి ఆపని చెయ్యలేకపోయాను. నేలకేసి గట్టిగా కొట్టాను. పగిలిన గాజు పెంకులు చూసిన తర్వాత నా ఆవేగం చల్లారింది.

సుమ ఒకమూలకి ఒదిగి ఏడుస్తోంది. ఆమె కట్టుకొన్న చీర నలిగి పోయింది. జాకెట్టు చిరిగింది. తను చేసిన అపచారానికి బాధపడుతోంది.

నాకు పరిస్థితి అర్థమైంది. ఉద్రేకంలో ఎలాంటి చర్యకు ఒడిగట్టానో తలచుకుని సిగ్గుపడ్డాను. నా ఆవేశానికి నిందించుకొన్నాను. సుమ నివారించకుండా ఉంటే ఏంజరిగేదో! నిష్కళంకమైన నా జీవితంలో యీ చర్య ఏ ఫలితాలకి దారి తీసేదో!

తన శీలరక్షణకోసం నన్నుకూడ తిరస్కరించింది సుమ. నామీద చెయ్యి చేసుకోడానిక్కూడ వెనుదీయలేదు. వ్యక్తిత్వానికి విలువనిచ్చే నేను అది సహించలేనని తెల్సును. దాని పరిణామాలు విపరీతంగా ఉండవచ్చునని తెల్సు. అయినా ధైర్యంగా విపత్కర పరిస్థితిలోనుంచి యిద్దర్నీ తప్పించింది.

సుమ దగ్గరికి వెళ్లాను.

'భయపడకు సుమా! నువ్వు మంచి పని చేశావు. అందుకే నువ్వంటే నాకిష్టం. నిన్ను విడువను, ఎప్పటికీ విడువను' అన్నాను. చివరమాటలు నా నోట్లోనే కరిగి పోయాయి.

* * *

ఆనాటి సంఘటన తర్వాత ఆమెను శాశ్వతంగా నాదాన్నిగా చేసుకోవాలనే తపన నాలో బయలుదేరింది. ఆమెకు ఏం లోపం? చదువు, అందం, గుణం, తెలివితేటలు, అన్నీ ఉన్నాయి. డబ్బులేకపోవచ్చు అంతస్తు లేకపోవచ్చు. కులం వేరు కావచ్చు. నాకు కుల మత పట్టింపులులేవు. అయినా ఆమె ఉన్నత కులస్థురాలుగా కన్పించేది.

నాకు మనుష్యులను చదవగలననే ధైర్యం. నమ్మకం ఉన్నాయి. కొద్ది పరిచయంతోనే ఎదుట వ్యక్తి గుణగణాలను, తెలివి తేటలను కనిపెట్టగలననే విశ్వాసం ఉంది. నా అంచనా ఏనాడూ తప్పలేదు. అందుకనే నేను గర్వపడుతుంటాను.

సుమ నాకు తగిన వ్యక్తి అని విశ్వ యించుకున్నాను. ఆమెను పెళ్లి చేసుకోబోతున్నానని అతి సన్నిహితులకి మాత్రం చెప్పాను. వాళ్లు మొదట నమ్మలేదు.

నేను పెళ్లి చేసుకోవాలనుకోవటం వాళ్లకు ఎంత ఆశ్చర్యం కల్గించిందో, సుమను చేసుకోవాలని నిర్ణయించుకోవటం అంతకన్న ఆశ్చర్యాన్ని కల్గించింది.

ఎన్నో విధాలుగా చెప్పిచూశారు. 'ఎంతో మంది లక్షాధికార్లు పిల్లల్ని యివ్వటానికి సిద్ధంగా ఉండగా ఒక సామాన్య యువతిని చేసుకోవటం అవివేకం' అని ఉద్బోధించారు. జరగకూడనిది జరుగబోతున్నట్టుగా బాధపడ్డారు.

'అదే నా తుదినిర్ణయం' అని చెప్పాను.

'అంత తొందరగా నేను ఏ నిర్ణయానికి రాను. కాని ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ఎట్టి పరిస్థితులలోను వెనుదిరగను' అని నా సంగతి వాళ్లకు తెల్సు గనుక ఏమీ అనలేకపోయారు.

సుమకు ఆ విషయం చెప్పాను. ఎంతో పొంగిపోతుందనుకున్నాను. ఆమె పొంగిపోలేదు. కాని కదలే ఆమె కళ్లల్లో 'అది కలా నిజమా' అనే సందేహం కల్గినట్టు కన్పించింది. ఒక్కక్షణం ఆమె మొహం

ప్రాణమేయుంది. వెతికిన పెళ్ళైతా తల్లి దించుకుంది.

*   *   *

పెళ్ళి యింకా నెలరోజులుంది. నిరాడంబరంగా జరగాలని నా ఉద్దేశ్యం. కాని స్నేహితులు, బంధువులు అన్నీ ఏర్పాట్లు భారీ ఎత్తున చేస్తున్నారు.

సుమకి నగలు చీరెలు బొంబాయినుంచి ప్రత్యేకంగా తెప్పించాను మా ఆఫీసులన్నీ రెండురోజులు సెలవుదినాలుగా ప్రకటించాను పెళ్ళి అయినతర్వాత హనీమూన్‌కి స్విట్జర్లాండు వెళ్ళటానికి ఏర్పాట్లు చేయించాము.

సుమకంతా కలగా అనిపించేది. ఏదీ నమ్మలేకపోయేది. ప్రతిదానికి సంకోచిస్తూ ఉండేది.

*   *   *

మర్నాడు పెళ్ళి. రాత్రి పదింటికి యింటికి వచ్చాను. అందరు కంగారుగా ఉన్నారు సుమ ఉదయం షాపింగ్ కని వెళ్ళిందట అంతవరకు రాలేదు. అప్పటి వరకు యిద్దరం కలిపి వస్తామని అనుకుంటున్నారట నేను ఒక్కణ్ణే రావటంతో వాళ్ళు మరీ బెంబేలు పడ్డారు.

నా రూములోకి వెళ్ళాను.తెల్సిన వాళ్ళందరకు ఫోనుచేశాను సుమ ఎక్కడికీ వెళ్ళలేదు మరి ఏమైనట్టు?

టీపాయ్‌మీద కవరు నాదృష్టి నాకర్షించింది. అది సుమ దస్తూరియే. చించి ఆత్రంగా చదివాను.

'ప్రియమైన . ...

మిమ్మల్ని ఏమని సంబోధించాలో అర్థం కావటంలేదు. మీరు నాకు దైవస్వరూపులు

నా జీవితనికి కొత్తవెలుగుని ప్రసాదించారు అపూర్వమైన స్థానాన్ని నాకు యివ్వడానికి సంకల్పించారు


కాని నేను నిర్భాగ్యురాలిని. నాకంత అదృష్టంలేదు అందుకనే మీనుంచి దూరంగా వెళ్ళిపోతున్నాను.

నాగురించిఎలాంటిప్రయత్నంచేయవద్దు

నేనొక సామాన్యురాలిని, మహోన్నతమైన మీ వ్యక్తిత్వంముందు అల్పురాలిని

యీ పరిస్థితులలో మిమ్మలను విడిచి వెళ్ళితే మీరెంత బాధ పడ్తారో నాకు తెలుసు

కాని నాయీ కఠిన నిర్ణయం తాత్కాలికంగా మీకు బాధకల్గించినా తరువాత





శ్రీ హెచ్. ఎన్. సెత్నా



మనదేశంలో అణుశక్తి వుత్పత్తికి అవసరమైన అనేక ఫాక్టరీలను అట్టే విదేశీ సహాయం లేకుండా నిర్మించగలుగుతున్నారంటే, వైజ్ఞానికరంగంలో మనం సాధించిన పురోభివృద్ధికి యింకేం నిదర్శనం కావాలి? భాభా అణుపరిశోధన కేంద్రం (బొంబాయి) డైరెక్టర్ శ్రీ హెచ్ ఎన్ సెత్నా అనేక, అణుశక్తి వుత్పత్తికి అవసరమైన కేంద్రాల్ని నిర్మించడంలో ప్రముఖపాత్ర నిర్వహించారు ఆల్వే (కేరళ) లోని మోనాజైట్ ప్లాంట్, బొంబాయిలోని థోరియం, యురేనియం మెటల్‌ప్లాంట్, ప్లుటోనియం ప్లాంట్, జాదుగోడా (బీహార్) లోని యురేనియం మిల్లు వీరి దర్శకత్వంలో నిర్మించబడిన ముఖ్యకేంద్రాలు శ్రీ సెత్నా "విజ్ఞానం, వివేకం, ధైర్యం" మొదలైన గుణాల్ని గుర్తించి 1967 లో మిషిగన్ యూనివర్సిటీ (అమెరికా) సెస్క్వి సెంటినియల్ (ఒకటిన్నర శతాబ్దాలు) అవార్డుని వీరికి బహూకరించారు అణుశక్తి శాంతియుత ప్రయోజనాల్ని గురించి 1958 లో జినీవాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన జరిగిన అంతర్జాతీయ సమావేశానికి డిప్యూటీ సెక్రటరీ-జనరల్‌గా శ్రీ సెత్నా పని చేసారు

హోమీ నస్సెర్‌వాన్‌జీ సెత్నా 1923లో పుట్టారు. బొంబాయి సెంట్‌గ్జావియర్ కాలేజీలో విద్య ముగించుకుని, మిషిగన్ యూనివర్సిటీలో యం యస్ ఇ (కెమికల్ ఇంజనీరింగ్) డిగ్రీ తీసుకున్నారు. అప్పటి నుంచి మనదేశంలో అణుశక్తికి సంబంధించిన అనేక నిర్మాణ, పరిశోధన కార్యక్రమాల్లో (1949 నుంచి) ప్రముఖపాత్ర వహించారు

శ్రీ సెత్నా భారత అణుశక్తి కమీషన్‌లో సభ్యులు యూనియన్ కాబినెట్ వైజ్ఞానిక సలహాసంఘ సభ్యులు అంతర్జాతీయ అణుశక్తి ఏజన్సీ యొక్క వైజ్ఞానిక సలహాసంఘ సభ్యులు అంతరిక్ష పరిశోధనలో సంబంధించిన భారత జాతీయ సంఘ సభ్యులు

శ్రీ సెత్నాకి 1960లో శాంతి స్వరూప్ భట్నాగర్ మెమోరియల్ బహుమానం, 1967 లో పద్మభూషణ బిరుదు వచ్చాయి

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.

అందని తీరాలు

నన్ను తలుచుకున్నప్పుడు జాలికలగక పోదనే ఆశతోనే ఈ వుత్తరం రాస్తున్నాను

మీరు నావ్యక్తిత్వాన్నే చూసేరు కాని నా చరిత్రని పట్టించుకోలేదు.

మా వంశాన్నిగాని, మా చుట్టూ ఉన్న పరిస్థితుల్నిగాని చూడలేదు

ఎన్నోసార్లు మీకుచెప్పాలనిఅనుకొన్నాను.

మీ అంతటి గొప్పవ్యక్తికి యిల్లాలిని కాబోతున్నాననే ప్రలోభం నన్ను అడ్డు పెట్టేది మీరు నన్ను పెళ్లిచేసుకోవాలని నిశ్చయించిన నాటినుండి నాలో సంఘర్షణ బయలుదేరింది

మీ పవిత్రమైన ప్రేమని, ఉన్నతమైన మీకుటుంబ గౌరవాన్ని కలుషితం చెయ్యటం నాకిష్టంలేదు

కారణం చెప్పకుండా వెళ్లిపోతే మీరు భరించలేరు అందుకనే యీ భయంకర సత్యం మీకు చెబుతున్నాను

నేనొక వేశ్యకూతురును అదే నేను చేసిన పాపం పవిత్రమైన నా కన్నె మనసును మీకు అర్పించాను కాని మీ జీవితంలో ప్రవేశించే హక్కు నాకు లేదని ఎందుకో అనిపించింది

అందుకనే దూరంగా పోతున్నాను. జీవితానికి సరిపడ్డ ఆదరణాభిమానాలను మీరిచ్చారు అవి చాలు నా మిగిలిన జీవితం గడపటానికి

మీరు ప్రేమతో నాకిచ్చిన నగలన్నీ మీరూములోని అల్మారులో పెట్టాను

యీ అభాగ్యురాలికోసం ఒక్కబొట్టు కన్నీరు కార్చితేచాలు. అంతకన్న నేనాశించేది లేదు

ఇట్లు

—సుమ

నేను నిశ్చేష్టుడనైయ్యాను. నాలో ఎన్నో ఆలోచనలు రేగాయి. సుమ జీవితం గురించి, నలుగురిలో నా పరువుగురించి, నా వ్యక్తిగత పరాజయాన్ని గురించి దేన్ని గురించి బాధ పడాలో నాకర్థంగాలేదు

'సుమ' నిజంగా నీవు మట్టిలో మాణిక్యానివి. నా గౌరవ మర్యాదలకోసం భోగభాగ్యాల్ని సైతం తృణీకరించి ఎవ్వరూ చేయలేని మహోన్నతమైన త్యాగం చేశావు.

"నిజంగా నీలాంటివారు కోటికి ఒకరు ఉంటారు యు ఆర్ వన్ యిన్ మిలియన్'. అనుకున్నాను కుర్చీలో కూలబడిపోతూ ●

వారఫలం

16-5-1969 శుక్రవారం మొదలు 22-5-1969 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి ప్రయాణాలోచనలు చేస్తారు

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి బంధువులకు సహాయం చేస్తారు

వృషభం ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు విద్యావైజ్ఞానికరంగాలలో మీ కృషి రాణిస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది సంతోషకరమైన వార్తను వింటారు

మిధునం: కొన్ని వ్యవహారాల్లో మీరు ప్రయోజనం లేని శ్రమకు గురి కాగలరు మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది వారంమధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి నూతన విషయాలను తెల్సుకొంటారు

స్త్రీలకు—అధిక వ్యయం జరుగుతుంది కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి

కర్కాటకం వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి ఉద్యోగంతో కార్యభారం పెరుగుతుంది వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితి యేర్పడుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు

సింహం అన్నివ్యవహారాల్లో గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు రావలసిన డబ్బు సమయానికి అందగుడు విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది వారం ఆఖరులో అనుకోని చికాకులకు గురి కాగలరు

స్త్రీలకు—సాటివారిలో గౌరవం లభిస్తుంది అధికవ్యయం జరుగుతుంది

కన్య వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది సంతానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

తుల కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది బంధుమిత్రులను కల్సుకొంటారు

వృశ్చికం ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి వారం మధ్యలో అనకోని చికాకులకు గురి కాగలరు ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో తిరిగి అనుకూలమైన మార్పులు వస్తాయి

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు

ధనుస్సు వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి ఆడంబరం కోసం వ్యయం చేస్తారు

మకరం మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది నూతన విషయాలను తెల్సుకొంటారు


కుంభం కొన్ని వవ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది ఉద్యోగంతో గౌరవం లభిస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు వరం మధ్యలో లాభిస్తాయి విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది

స్త్రీలకు—ద్వైవకారలు నెరవేరతాయి బంధుమిత్రులను కల్సుకొంటారు

మీనం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు నూతన విషయాలను తెల్సుకొంటారు

స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

—మహేష్



వెలుగు నీడలు



యలమంచిలి ఝాన్సీలక్ష్మి

సీరియల్

జరిగిన కథ

రాజశేఖరం పెద్ద వ్యాపారస్థుడు. సహృదయుడూ స్నేహశీలి అయిన అతని ఒక్కగానొక్క కుమార్తె అనుపమ. అనుపమ కాలేజి పాటల పోటీలో మొదటి బహుమతి గెల్చుకుంటుంది. అక్కడే ఆమె మధుమూర్తిని చూస్తుంది. మధుమూర్తి తమ ఆప్తమిత్రుడని కుమార్తెకు పరిచయం చేస్తాడు రాజశేఖరం. మధు, వారింట్లో వుంటూ— అనుపమ అనురాగాన్ని రాజశేఖరం అభిమానాన్ని చూరగొంటాడు ... రాధామాధవీయమ్ నృత్య నాటికలో అనుపమ రాధగా వేస్తుంది. మధు తప్పనిసరిగా మాధవుడు కావలసివస్తుంది. అనుపమ మనసువంతా ఆ మాధవుడే ఆవరించుకున్నాడు. ఫారిన్నుంచి అనుపమ బావ విజయకుమార్ వస్తాడు. అతను ప్రవేశించినందు వల్ల అనుపమా మధుమూర్తుల ప్రణయానికి ఏమీ ఆటంకం కల్గలేదు.

4

విజయకుమార్ను రాజశేఖరంగారే మరో యిల్లు చూపించి అతని తల్లిని కూడా రప్పించారు. తండ్రి వుద్దేశ్యం అనుపమకు కూడా అర్థంగాలేదావిషయంలో. అంత వరకూ తమ యింటిలోనే కన్నబిడ్డలా పెంచిన ఆయన ఏ వుద్దేశ్యంతో చేశారో గానీ అది మాత్రం నలుగురికీ వింతగానే గోచరించింది. చనువుగా వుండే ఒకరిద్దరు మిత్రులు కూడా ప్రశ్నించారాయనను అదే సంగతిని గురించి.

'అదేమిటోయ్! రాజశేఖరం! బంగారం వంటి భవిష్యత్తు వున్న వాడికి రెక్కలమర్చి ఎగిరిపొమ్మన్నావ్' అంటూ.

'నా మనస్సుకదే మంచిదిగా తోచిందోయ్!' అన్నారాయన. ఆ రాత్రి చెల్లెలి దగ్గరకు అనుపమతో కూడా వెళ్లారు. కుశలప్రశ్నాదులైన తర్వాత అన్నారాయన చెల్లెలితో—

'చూడమ్మా! భగవంతు డింతవరకు 'విజయ్'ని చల్లగానే చూశాడు. ఆ శుభ కార్యంకూడా జరిపే వుద్దేశ్యం నీలో కలగగానే ఒక్క నీ అన్నయ్యకు మాట మాత్రం చెప్పు! నా మాట కాదనదులే విజయ్.'

అనుపమ గుండెలు వేగంగా స్పందించసాగాయి తండ్రి అన్న మాటలు వినగానే.

'నిమ్ము కాదని నేనెలా అనగలనన్నయ్యా! 'విజయ్' భవిష్యత్తు నీ చేతుల్లోనే వుంది' అన్నది చెల్లెలు.

మౌనంగా తల వూపారాయన. తండ్రి మౌనం అనుపమకేమాత్రమూ నచ్చలేదు. అందుకే అయిష్టత ధ్వనించే స్వరంతో అన్నది లేచి నిలబడి.

''ప్రొద్దుపోతోంది. నేను వెళ్తున్నా నాన్నా'

'పదమ్మా! నేనూ వస్తున్నాను' అంటూ లేచారాయన కూడా.

ఆ రాత్రే మధుమూర్తిని గురించి తన మనస్సు కలలుగంటున్న సంగతి తండ్రి చెవిని వేయాలనుకుంది. కానీ సిగ్గులో పెదవులెంత ప్రయత్నించినా విడివడనే లేదు. మరునాటికి వాయిదా వేసుకుంది. మధుమూర్తి ఆ రోజునే ఇంటిదగ్గర నుంచి జాబు వచ్చిందని అనుమతి తీసుకొని వెళ్ళిపోయాడు ఆఫీసునుంచే.

అనుపమకా సంగతి తెలియగానే కించిత క్రోధం మనస్సున జర జర ప్రాకింది. ఆ రోజునే రాజమండ్రి, ధవళేశ్వరం మొదలైన ప్రాంతాలు చూడ్డానికని కాలేజి

తర్వాత ఓ బృందం బయల్దేరింది. అనుపమ కూడా ప్రయాణమైంది.

*　　　*　　　*

'పాలెం'లో రామయ్యగారి పేరు ప్రతి మనిషికీ పరిచయమే. ఆయన మనస్సు నవనీతం కావడమే అందుకు కారణం. వ్యవసాయమంటే ప్రాణం పెట్టేవారాయన. ఉన్నన్నాళ్ళూ దానకర్ణుడుగానే జీవించాడు. కీర్తి ప్రతిష్ఠలతో తులతూగాడు. ఉన్నట్టుండి జీవిత సంధ్యాసమయాన కలప వ్యాపారంపైన మనస్సు పోయిందాయనకు. మద్రాసులో మంచి గిరాకీ వుందారోజుల్లో. కలపకం అని ఓ మిత్రుడు నమ్మించి వున్న పదెకరాల భూమినీ నాశనం చేయించాడు. తాత తండ్రులనాటి పెంకుటిల్లు తప్ప మరో వస్తువు మిగలని స్థితిలో యింటికి చేరారాయన. వడ్డీలకిచ్చిన నలభై వేలూ హారతి కర్పూరంలా హరించుకు పోయాయి భూమితోపాటే. అప్పటికి శారద, ఆయన పెద్దకుమార్తెకు పదేళ్ళు. మధుమూర్తి వయస్సు ఆరేళ్ళు.

తనచేయి పైనే అన్నట్లు జీవించిన ఆయన హృదయానికా పేదరికం గొడ్డలి పెట్టులా తయారయింది. లేమితో పోరాడుతూన్న యిల్లాలినీ పిల్లలను చూడగానే ఆయన హృదయం నీరైపోయేది. అప్పు అన్న అక్షరాలే చెవిన విన్పించుకోని ఆ దాతకు మరొకరి దగ్గర నోరు విప్పడానికి మనసు ఒప్పలేదు. అదే మనోవ్యాధిగా మారి మహావ్రణమై మనిషిని పీల్చివేయసాగింది నానాటికీ.

'పార్వతీ! పిల్లల్ని, నిన్నూ నట్టేట్లో ముంచి పోతున్నాను' అంటూనే కన్నుమూశారాయన ఓ పుణ్యక్షణాన.

ఆ యిల్లాలి వ్యధకు అంతులేకుండా పోయింది. బిడ్డలేమో పసివాళ్ళు. తానేనాడూ పైసా కోసం శ్రమించిన పాపాన పోలేదు. అంధకారం ఆవరించిన ఆ గృహాన యినుప గజ్జెల తల్లి తిష్ట వేసుకుంది.

రెండు నెలలు గడవడమే దుర్భరమై పోయింది. ఇక మూడువేల నగలు తప్ప చిల్లి కానీ కూడా లేదా గృహాన. వాటిని కూడా కరిగించితే ఆ పసివాళ్ళ బంగారు భవిష్యత్తూ కరిగిపోయినట్లే అనుకుని ఓ నిశ్చయానికి వచ్చిందా యిల్లాలు. ధైర్యంతో మనస్సును నిగ్రహపరచుకుంది. విచారాన్ని హృదయాన ఓ మూల దాచి వేసింది. తమ దగ్గర మొదటి నుంచీ వుంటూన్న నాగన్నకు కబురంపించి రాగానే అన్నది—

'నాగన్నా! ఈ నగల్ని అమ్మేసి వచ్చే డబ్బు వస్తే అంత డబ్బు తీసుకురా!' అతని చేతిలో నగలుంచుతూ.

'అమ్మగారూ! ఆలోచించండి!' అన్నాడతడు గద్గద స్వరంతో.



'ఆలోచించే నీ చేతిలో వుంచాను నాగన్నా! ఇంతకన్నా మరోదారి మంచి దన్పించడం లేదు' అన్నదామె గంభీరంగా.

రెండువేల అయిదు వందలు తెచ్చి చేతిలో పోశాడు నాగన్న సాయంత్రానికే.

'నాగన్నా! కష్టాలూ, పేదరికం మనిషిలోని ధైర్యాన్నీ, ఆశల్నీ సాన బెట్టి పెంచుతాయి...' అని ఓ క్షణం ఆగిందామె

'మన వూళ్ళో హోటలు తెరవాలనుకుంటున్నాను నీ పెట్టుబడితో సాయంగా నువ్వు నిలబడాలి.' అభిమానం సుడులై తిరుగుతోందామె స్వరాన

'అమ్మగారూ! ... సరే!' అంటూ వస్తూన్న దుఃఖాన్ని దిగమింగాడతడు.

మరుసటి రోజునే చెరువు ప్రక్కనే పెద్ద పాక వెలిసింది బెంచీలు, కుర్చీలు వారం రోజుల్లో 'కాఫీ హోటలు' అన్న బోర్డుతో సిద్ధమయ్యాయి.

బస్సుస్టాండూ, పొలాలకు వెళ్ళే దారీ, నలుగురూ వుబుసుపోక కూర్చునే స్థలమూ అదే అయింది హోటలు మానేజరు, సర్వరూ, క్లీనరూ అన్నీ తానే అయ్యాడు నాగన్న రెండు మూడు నెలలవరకూ. నాగన్నదే ననుకున్నారు వూరివారంతా. పెట్టుబడి పార్వతమ్మగారిది, అన్నమాట మాత్రం గోప్యంగా వుంచలేక పోయిందాతని హృదయం.

కానీ ఆ వెనుకనున్న కష్టమంతా

వెలుగు నీడలు

కూడా పార్వతమ్మగారిదే నన్న సంగతి యీ నాటికీ గ్రామస్థులకొక్కరికైనా తెలియలేదు.

రేయనకా, పవలనకా ఓ యిల్లాలు పసివాళ్ల భవిష్యత్తుకోసం రక్తాన్ని ధార పోస్తోందని, అంతటి ఆత్మవిశ్వాసమూ, మనోధైర్యమూ ఆమెలో వున్నాయనీ నాగన్న తప్ప మరో ప్రాణి ఎరుగదు


పగలంతా పాలుపిండి, పిండిరుబ్బి, ఫలహారాలు వండి, పాత్రల్ని శుభ్రంచేసి, పశువుల్ని కంటిపాపల్లా చూసుకుని నడుం వాల్చేసరికి చీకట్లు దట్టంగా అలుముకునేవి పిల్లలకు స్నానం చేయించి, ఆ నాటి పాఠాలగురించి ప్రశ్నలు వేసి, చదివించేది ఓపికతో ఆపైన

ఆ తర్వాత ఉదయాన్నే లేచి చేయవలసిన కార్యక్రమానికి సామగ్రి సిద్ధం జేసుకునే సరికి పదకొండు గంటలు దాటిపోయేవి

'అమ్మగారూ! ఇంకా కన్ను మూయలేదా ?' అనేవాడు నాగన్న ఓ నిద్రబోయి లేచి ఆవలించి విస్తళ్లు కుడుతూన్న యజమానురాల్ని చూసి.

'పడుకుంటాను నాగన్నా! కంటిమీద కునుకే రావడంలేదు అర్ధరాత్రి దాటినా' అనేదా యిల్లాలు

కనులకేగాదు మనస్సుకుకూడా విదురా,



విశ్రాంతి ఏనాడో దూరమైనసంగతి అతనికీ తెలియదు తమకోసం అహర్నిశలూ అమ్మలోని అణువణువూ శ్రమించుతోందని ఆ పసి హృదయాలూ ఎరుగవు—

నాగులు లేచేసరికి పనిలో నిమగ్నమై వుండేదామె అతడు ఆశ్చర్య పోయేవాడు

'మా తల్లికి ఎన్ని కష్టాలొచ్చాయి' అని కన్నీరు నింపుకునేవాడు మౌనంగా అభిమాన పూర్ణ హృదయంతో ఆమె చూడకుండా రాట్నంలా అహర్నిశలూ పనితో అలసిపోయినా ఆ అనురాగమూర్తి ముఖాన విసుగు ఛాయామాత్రంగానైనా గోచరించేదే గాదు ఆ శ్రమతోనే నెలకు రెండు వందలు సంపాదించుకుంటూన్న ఓ మాదిరి ఆస్తిగల యువకుని కిచ్చి శారద వివాహం పూర్తయిం దనిపించుకుంది.

ఆనాడా యిల్లాలిముఖాన చిరునవ్వు మెరపులా తళుక్కున మెరిసి మాయమై పోయిం దాక్షణంలోనే.

మధుమూర్తితోపాటు, మినుకు మినుకుమంటూన్న దీపంముందు తానూ కూర్చుని, కొడుకు చదువుతున్నంతసేపూ పని చేస్తూనే వుండేది. ఇంటరువరకు స్కాలర్‌షిప్‌తో చదువుకుంటూ వచ్చాడతడు. ఫస్టుక్లాసులో వుత్తీర్ణుడైన రోజున ఆమె కనులలో ఆనందాశ్రువులు నిండుకొచ్చాయి.

'అమ్మ కష్టాన్ని గుర్తించగల నీలాంటి కొడుకు వున్నాడన్న ధైర్యం ప్రతి తల్లికీ వుంటే వాంఛనీయమైనది మరొకటేముంటుంది నాయనా ?' అన్నదామె.

ఆ తర్వాత వయసు పైబడిన కారణం మూలాన హోటలుపైనుంచి వస్తూన్న రాబడి పెరగలేదు 'బి ఏ' లో జాయినయ్యాడు మధుమూర్తి.

తల్లి కోరికను కాదనలేక రాజమండ్రి నుంచి వచ్చిన ఉద్యోగాన్ని అంగీకరించాడు. ప్రైవేటుగా బి ఏ. చదవడం మొదలెట్టాడు. ఆ క్షణంలో ఆ తల్లి హృదయం భారాన్ని కొంతవరకు మరిచి తృప్తిగా నిట్టూర్చి ఓ ఒడ్డున చేరిందనుకుంది తన సంసారనావ.

మధుమూర్తి బి ఏ., ముగించగానే రాజశేఖరంగారి సహృదయత మూలాన ఏలూరులో వుద్యోగం లభించింది. మొదటి వుద్యోగం వదిలి వెళ్లిపోయాడు. కానీ అతని జీవితాన అప్పటికే సుఖం శూన్యమై

ఇదిగో!

నైలాన్స్ మరియు యితర సింథెటిక్ దుస్తులకై ప్రత్యేకమైన తెలుపుచేసే తయారు

మీ 'టెరీన్'/కాటన్ నైలాన్ మరియు యితర సింథెటిక్ దుస్తులను మాగ్సిమ్‌ను వాడి అవి ఉండవలసినంత తెల్లగానూ ఉండేలా చేసుకోండి ఇది అన్ని దుస్తులను తెల్లగా చేసే మొట్టమొదటి మరియు ఏకైక తయారు మీ దుస్తులు పచ్చగా, వెలిసిపోయినట్లు అవకుండా మాగ్సిమ్‌ను వాడి క్రొత్తగా, తెల్లగా ఉండేలా చేసుకోండి. దానిని

మాగ్సిమ్

నూలు ఒట్టల కూడ తగినది

మీ నూలు దుస్తులకు కూడ ఉపయోగించవచ్చును. మాగ్సిమ్ కొద్ది చుక్కలు చాల దుస్తులకు చాలును

మాగ్సిమ్ — అన్ని దుస్తులను తెలుపుచేసే మొట్టమొదటి తయారు



జాఫ్రి మేనర్స్ & కంపెనీ లి.

ULKA GWM-1 TEL

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాతప్రతులని తిప్పిపంపకోరే రచయితలు వ్రాతప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఏటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 ఠావు పేజీల పైబడి ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణించబడుతాయి.

కార్టూన్లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్లు తిప్పి పంపకోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులని, కార్టూన్లని వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయములో ఏటువంటి బాధ్యతని స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపగలరు.

సంపాదకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వెలుగునీడలు

[illegible] తల్లి హృదయం ఎంతగానో విలపించ సాగింది అంతులేని బాధతో.

తిరిగే సుడిగుండాలు సృష్టింపబడినట్లు కూతురి కాపురాన కూడా సౌఖ్యం సున్నా చుట్టుకు పోయింది. ఆదాయం తరిగి పోయింది, ఖర్చు పెరిగిపోతోంది. అశాంతితో తిరిగి ఆ యిల్లాలి హృదయం ఆరని జ్వాలలా మండిపోసాగింది.

మధుమూర్తికి నెలనెలా వస్తూన్న రెండువందలు జీతంతో కూతురి సంసారాన్ని కూడా పోషించవలసి వచ్చింది. తన జీవితాన దొర్లిన శాపం తీరేట్లు కన్పించలేదు.

ఆ రోజున యిల్లు చేరిన మధుమూర్తి నాలుగయిదు రోజుల వరకూ గృహ పరిస్థితుల్ని చక్కబరచుకోవడంలోనే సమయమంతా గడిచిపోయి అనుపమకు జాబు వ్రాయడానికైనా తీరిక చిక్కకుండా పోయింది.

పెరట్లో పాలు పితుకుతోంది తల్లి. వరండాలో పడక కుర్చీ వేసుకుని లోనికి వెళ్లాడపుడే మధుమూర్తి — అంతలోనే గేటు తీసిన చప్పుడైంది.

'మాష్టారూ!' అని పిలిచిన కంఠం లోనుంచి విన్పించుతూన్న సంభాషణతో తక్కున ఆగిపోయింది మరోసారి పిలువబోయి.

'నీలం చీరలో ఎంత బావున్నానో చూశారా?' అంటుంది స్త్రీ కంఠం.

'అవును. మాధవీ! ఎంతో అందంగా వున్నావు!' అంటున్నాడు మధుమూర్తి.

'ఈ మల్లెలు నా కోసమే నన్నారుగా? అత్తయ్యకు చెప్పి వస్తానయితే! మాల కట్టమని'

'అరే! అమ్మకెందుకు చెప్పడం? నేను లేనూ? మాల కట్టి జడలో పెడతాను చూడు ఓ నిమిషంలో! ఆ! మరి నువ్వు నా ముందే వుండాలి? ఏం? సరేనా? కూర్చో!' అంటూ మాధవిని కూర్చోబెడుతూండగా విన్పించిన స్వరానికి త్రుళ్లిపడి వెనక్కు దిరిగాడతడు.

'అరే! అనుపమా!! నువ్వా! రా! రా! అమ్మా...' ఆశ్చర్యంతో నిండిపోయింది తని కంఠం.

'అవసరం లేదులెండి! నాటకం అర్థమైంది. చదువూ, సంస్కారం వున్నదనుకుని భ్రమించినందుకు కళ్లు చక్కగా తెరిపించారు. ఇంకా ఎంతమంది మాధవిలు, అనుపమలు బలి అయ్యారో?! వస్తాను! ఇకనుంచయినా నాటకం జాగ్రత్తగా ముగించండి.'

అంటూనే సుడిగాలిలా దూసుకుపోయింది అనుపమ.

'ఏమిటి? నువ్వంటున్నది? అరే! అనుపమా! ఎంతగా పొరపడుతున్నావ్?... అనుపమా! ఒక్కమాట వినిపో!' అంటూ గేటు వరకూ వెళ్లినా అనుపమ ఆగనూ లేదు. అతని మాటల్ని చెవిని వేసుకోనూ లేదు.

దూరంగా వున్న తోటి విద్యార్థినులతో కలిసి పోయింది. మధుమూర్తి కామే అపోహ అర్థమైంది. విహారయాత్ర కని వచ్చి మాష్టారిని చూసి పోదామనుకున్న ఆమె మనస్సున అనుమానం మొలకలా ఎదిగి వృక్షమై వ్రేళ్లు పాతుకుపోయింది.

ఏలూరు చేరినా ఆమె మనస్సు మనస్సున లేదు. రాత్రంతా కలతనిద్రతో, అర్థంగాని ఆలోచనలతో భారంగా గడిచిపోయింది. ఉదయాన తలనొప్పిగా వున్నట్లుండి పెందలకడ లేవలేక పోయింది. తండ్రి ఆతురత చెందుతాడన్న వూహతో ఆయన ఆఫీసుకు వెళ్లేలోపల స్నాన సంధ్యాదులు ముగించి మళ్లీ గదిలో కూర్చుండిపోయింది కాలేజికి సెలవు పంపించి.

పనిమనిషి పదిగంటలకు ఓ బరువైన కవరు తెచ్చి ఆమెచేతిలో వుంచి వెళ్లింది. తనపేరనే వున్న ఆ కవరును చూడగానే ఆశ్చర్యం వేసిందామెకు. వ్రాత గుర్తుపట్టగానే ఆశ్చర్యం స్థానే అంతులేని క్రోధం ఆవహించింది. చింపి వేయాలన్నంతగా ఆవేశం వూగిసలాడిపోయింది.

కానీ మనస్సున దాగిన అనురాగం అడ్డుకట్టు వేసిందా సాహసానికి.

నీలిరంగు కాగితాలపై అక్షరాలు విడి విడిగా లేకపోయినా వ్రాతలో అందం వున్నట్లు, తీరులో ఓసొంపు వున్నట్లు గ్రహించింది.

తనకు తెలియకుండానే చదువసాగింది—

'ప్రియమైన అనుపమా!'

ఆవేశం; అనుమానాన్ని రగిల్చి ప్రజ్వలింప జేస్తోంది. కానీ ఒక్కక్షణం ఆవేశాన్ని దూరంగా విసిరి నామాట వినగలవన్న వూహతో వ్రాస్తున్నాను.

మాస్టారు నాటకాల వూలరంగడు కాదని నీమనస్సుకు తెలుసు. మనస్సు కోరుకున్న వస్తువు మరొకరిదన్న భావనే సహించలేని అనురాగాన అసూయ వుండడం సహజమే! నాకది ఆనందమే!

గవ్వంత ఓరిమితో నీ అనుమానాన్నలా ఆపివుంచు!

జీవితాన్ని అన్ని కోణాలనుంచీ పరిశీలించాలి. అప్పుడే మనిషి విలువ పూర్తిగా అర్ధవౌతుంది.

నీమనస్సున మల్లెలు పూయించిన నేనే త్రుంచి వేయగల ధూర్తుణ్ణిగాను. మూర్ఖుడినీగాలేను. ఆగ్రహాన్ని కబురంపి ఆహ్వానించకు. అశోహతో బాణను విసిరి వేయకు. మోసం అని వెర్రి వూహతో వూగిపోకు—

నీ నుంచి నేనేమీ దాచలేదు. వంచించి నీ మనస్సును దొంగిలించాలేదు. నీ అనురాగమంతా నాదేనన్న క్షణాన కూడా పరవశతతో తూలిపోయి అర్ధాంగివై పోయావనుకుని ఏ దూరతీరాలకో నిన్ను తీసికొని పోలేదు. అలా జరిగితే నీవన్నట్లు నిజంగా నాటకమే అయివుండేది. అందుకు తగిన సాహసం కూడా మన మనస్సుల్లో వున్నదపుడు. మరెందుకు వహౌనంగా వుండిపోయాననుకున్నావు?! ఆ సాహసానికి సుభద్రలా నువ్వు సారథ్యం వహించే దానివే!

నిప్పు రవ్వలాంటి నిజం దహించి వేస్తోంది నా జీవితాన్ని.

నాకు వివాహమైంది! ఆమె పేరు మాధవి. ఈ నిజం నిన్ను కాల్చివేస్తుంది. కానీ దాచి వుంచేంత మోసం నాకింకా అలవడలేదు.

అందాలబొమ్మ ఆమె. మధురానురాగవాహిని మాధవి అంతరంగం.

వెన్నెలనేనై, వెలుగు తానై కలసి కలలుగన్నాం. నవ్వుల పువ్వులు రువ్వుకుంటూ రాధాకృష్ణులమై అనురాగాల బంగారు వూయలల్లో వూగిపోవాలనుకున్నాం. వేయి వసంతాలు మా జీవితాల్లో విరిసి హాయి పొలికించాలని కోరుకున్నాం. కోర్కెల తెరుపై సన్నని వెన్నెలవాన కురియాలని, లేవియలో కలసిన తీయని పాలలా ఏకమైపోవాలనీ వూహల వూయలలో పాడుకున్నాం మధురాతి మధురంగా.

మనస్సులు ఝల్లుమనగా అనురాగపు జల్లులో తనివిదీరా మైమరచి మరోలోకంలో విహరించాం యెన్నాళ్లో.

మాధవి కనులలో విరిసిన కలలకు రూపం నేనై, నాలో మెరిసిన మల్లియలకు పరిమళం తానై మధురగానాల్యాల నల్లుకున్నాం.

కలలు తీరనే లేదు. ఊహలు పాతబడనే లేదు. మనస్సున కొత్తదనం మాసిపోనే లేదు. అమావాస్య రానే వచ్చింది. నీలి మేఘాల పరదాలు పడిపోయాయి జీవితాల పైన.

అనందంతో పరవశించిన క్షణాలు అంతగా స్మృతుల్లో నిలిచిపోలేవు. కానీ దుఃఖంతో విలపించిన క్షణాలు స్మృతిపథం నుంచి రాలిపోవు.

వర్షపు హోరులో మాధవి యింటి దగ్గరనుంచి కబురు వచ్చింది ఆ క్షణమే రమ్మని.

అమ్మా నేనూ బయలుదేరి వెళ్ళాము. అప్పటికే మాధవి [illegible] విహరించుతోంది.


వారంరోజుల విషజ్వరం [illegible] మహా శాపమైంది. మెదడు పూర్తిగా దెబ్బతిని పోయిందన్నారు డాక్టర్లు. మతి స్థిమితం తప్పి నన్ను కూడా—

'ఎవరు మీరు?' అన్నది. [illegible] వచ్చారు? అంటూ ప్రశ్నించింది విస్మయపడుతూ. మాధవికి కాదు పిచ్చిపట్టింది, నాకేమో నన్పించింది.

పగిలి ముక్కలైన నాహృదయాన్నెవరి దగ్గర దాచుకోవాలో అర్థంగాలేదు. మనస్సున మనస్సయిన నా మాధవికి నేనెవరో తెలియనపుడింకా నా జీవితానికి అర్థమేముంది? జీవించాలని ఆశ ఎలా కలుగుతుందింకా? వెర్రిగా చూస్తున్న ఆ కనులలో ఏమున్నదని కలలు గనను?

'వచ్చారా? అబ్బ! రెండురోజులకా? ఎంత పాషాణం! మీ హృదయం!' అంటూ నా హృదయంపై వాలిపోయి [illegible] పోయిన మాధవి 'ఎందుకువచ్చారు?' అనగానే నాలో అగ్నిగుండాలు పెగలు జిమ్మాయి.

మనస్సును నిగ్రహపరచుకుని ఏనో



వూళ్ళు, పట్టణాలు త్రిప్పాను. ఏ డాక్టరూ నా మాధవిని నాకందించలేక పోయాడు. 'బ్రెయిన్ ఆపరేషన్' కూడా అనవసరం అన్నారు. ఆశ అడుగంటి పోయింది. దుఃఖం తప్ప ఏమీ మిగుల్చుకోలేక పోయాను.

జీవమున్న బొమ్మలాంటి మాధవితో యిల్లు జేరుకున్నాను.

నా జీవితాన ఓ బంగారు అధ్యాయం ముగిసింది. మనస్సున్నా లేనివాడిగా మారిపోయాను. మమతలున్నా మసిజేసుకున్నాను.

ఇదీ నా జీవితాన దొర్లిన తీరని శాపం. అప్పటినుంచి మాధవి వున్నా ఏకాకినై పోయాను. ఆమె ధోరణితో మనస్సు రాయిలా మారిపోతుంది నానాటికీ. ఆ పరిస్థితుల్లో బ్రతకనేమో అన్నంత భయం ప్రవేశించింది. బ్రతుకుపైన విరక్తి పెరిగింది. కానీ అమ్మ కోసం జీవించాలి. దుఃఖంతోనే కాలాన్ని వెళ్ళదీస్తున్న అమ్మ హృదయాన్ని యింకా బాధపెట్టలేను. అందుకే ఏలూరు చేరుకున్నాను మీ నాన్నగారు కబురంపగానే.

ఎవరికీ కానివాడిలా, నిర్లిప్తంగా వుండిపోవాలని నిశ్చయించుకున్నాను. కానీ అనురాగాన్ని అందించి చేరువగా వచ్చావు నువ్వు. మనస్సు నాదన్నావు. నీ వయస్సున వసంతం నేనే కావాలన్నావు మనసారా.

ఎంత గరళమైనా అమృతంలా ఆస్వాదించడానికి నిశ్చయించుకున్నానని మనస్సు విప్పి చెప్పావు.

వెలుగునీడలు

కానీ మాధవిని చూడగానే క్రోధంతో, ద్వేషించి పరుగున వెళ్ళిపోయావు — అందుకు బాధపడడం లేదు. ఎందుకంటావా ?

జీవితాన సుఖాన్ని ప్రేమించి తరించలేము. దుఃఖాన్ని అనుభవించే మనుషుల మౌతాము. అందుకే నీ నిర్ణయం మారినా బాధతో నలిగిపోను. నిన్ను శపించను. నీపై ద్వేషం పెంచుకోలేను

ఈ సంగతి ముందుగానే ఎందుకు చెప్పగూడదని ప్రశ్నిస్తావు? 'వంచన చేయదలచి గాబోలు' అని నిలవేస్తావు నన్ను.

నాటకం ఆడాలని నిశ్చయించుకున్నానని ఆరోపించుతావు.

కానీ అందుకు ప్రతిగా నా జవాబులు విని మరీ మరో ప్రశ్న వేయి.

అనుపమా! నీ కనులలో కాంతులున్నవి. కావాలని ఏనాడైనా ఆతురతతో వూగిపోయానా ?

నీతో అంత సన్నిహితంగా వున్నా నా గురించి మనస్సు విప్పి చెప్పుకున్నానా? నిన్నాకర్షించాలని ఆడంబరంగా ప్రవర్తించానా ఎపుడైనా ?

నీ అనురాగబంధాన్ని అడ్డుపెట్టుకుని నిజంగా ఏమైనా చేసివుండగూడదా ? ఇపుడైనా యీ మధుమూర్తిని విశ్వసించుతావనే భావించుతున్నాను — ఎపుడైనా నీ జీవితాన మందారాలు విరియాలనే, ఆనందం పండాలనే మనస్ఫూర్తిగా కోరుతూ మన్నించమని అడుగుతూ—

మిగిలిపోతున్న
నీ
మధుమూర్తి మాష్టారు'

జాబు చదివినంతసేపూ ఆమె హృదయాన అనురాగమూ, విరక్తీ ప్రతిద్వంద్వులై పోరాడుకుంటూనే వున్నాయి. ఆలోచనలు గొలుసుల్లా అల్లుకుపోతూనే వున్నాయి.


'నిజమే! మాష్టారన్నమాట ! కానీ... మనస్సునెలా కుదుటపరచుకోగలను ? తుఫానులా విజృంభించిన యీ అనురాగాన్నెలా శాంతింపజేయను ? మరొకరిపై మనస్సు నిల్పగలనా యింకా ? భగవాన్! యిదేమి పరిస్థితి ? దీనికి తీర్పు ఏ న్యాయమూర్తి నడగను ? ఎవరిపై నేరం మోపను ? పోనీ మాష్టర్ని వివాహమాడితే ? నాన్నగారందుకు అంగీకరించుతారా ? మాధవి స్థానం నాదెలా అవుతుంది అయినా? లోకం కోడై కూయదూ? ఏమున్నదని అతడిని ఎన్నుకున్నావని ? ఒకవేళ మాధవి తిరిగి మామూలు మనిషయితే ? అపుడు...అపుడు !!! ... నేనేమైపోవాలి ? మధుమూర్తి మాష్టారపుడేమంటారు ? ఆయనకేమౌతాను ? భార్యనా ? ఎలా ? మరి మాధవి? ఏమౌతుంది ? చట్టం హర్షించని యీ వివాహానికింకా గౌరవమెక్కడ ?

పరువూ, ప్రతిష్ఠ, నీతి, నియమం లేనిదాననని లోకం నవ్వదా నన్ను ? ఏమో ? ఏమైనాసరే ! అతనిలో అన్ని ఆశలు సృష్టించి, మాటయిచ్చి, మనస్సు వర్పించి కాదనలేనిపుడు !

పరిహాసాల పాలౌతానని మనస్సు నెలా చంపుకోను ? మరో జీవితంలోకి ఎలా అడుగు పెట్టను ? నాకు ఆనందంలేని జీవితం నలుగురికీ నచ్చినంత మాత్రాన వచ్చిన పేరు ప్రఖ్యాతుల్ని ఏం చేసుకోను?'

ఏ నిర్ణయమూ మంచిదని తోచక ఆమె మనస్సు వుయ్యాలలా వూగిపోసాగింది. తండ్రి మనస్సు తనవ్యాకులత గ్రహించుతుందేమోనన్న వూహతో ఆయన కంటిపట్టున వున్నంతసేపూ ముఖాన నవ్వు పులుముకొంటోంది. ఆనందాన్ని అరువు తెచ్చుకొంటోంది.

(ఇంకా ఉంది)





లక్ష్మి చంచలమైనది. అది ఒక చోట స్థిరంగా ఉండేది కాదు. లక్షాధికార్లు భిక్షాధికార్లు కావచ్చును. గర్భ దరిద్రుడు ఒకరూపాయి లాటరీటిక్కెట్టు కొని లక్షాధికారీ కావచ్చు. ఇది అందరికీ తెలుసును.

కానీ, వంశ పరంపరగా ఐశ్వర్యాన్నే అనుభవిస్తున్నవారూ ఉన్నారు. అక్కడ లక్ష్మీదేవి చలనం లేకుండా వుంటుంది. దీనికి కారణం ఊహించతగినదే!

అశుభలక్షణాలవల్ల కీడు కలుగుతున్నట్లే శుభలక్షణాలవల్ల మేలు కలుగుతుంది. ఐశ్వర్యవంతులు తమ సంపద నిలిచేందుకు కొన్ని ఉత్తమ పద్ధతులను అవలంబిస్తారు. దానధర్మాలు చేస్తూ ఉంటారు. దారిద్ర్యాన్ని సూచించే అవగుణాల పొంతకు పోకుండా మంచిగుణాలు అలవరుచుకొనుటకే ప్రయత్నిస్తారు.

మంచిని సూచించే శుభలక్షణాలు ఎన్నో ఉన్నవి. దైహికంగా అశుభలక్షణాలుంటే మనమేమీ చెయ్యలేం. కాని, మనం అలవరచుకోవలసినవి కొన్ని ఉన్నవి. అట్టివి శుభలక్షణాలకింద చేరుతాయి. తక్కినవాటి సంగతి ఎలా ఉన్నా రెండు విషయాల్లో మనం తగిన శ్రద్ధ వహించాలి. అవి—స్నాన, భోజనాలు! స్నానం చెయ్యడానికి ఎక్కువకాలం తీసుకోవాలి; భోజనాన్ని స్వల్పకాలంలో ముగించాలి. ఈరెండూ శుభలక్షణాలు. ఇలా చెప్పడంలో ఔచిత్యం కూడా ఉన్నది.

భోజనానికి కొంచెంకాలానికి ముందు స్నానం చెయ్యటం చాలామందికి అలవాటు. 'వంట సిద్ధమైంది; స్నానంచేసి రండి, భోజనానికి' అని పిలుపురాగానే తొందరగా వాళ్ళచెంబుల నీళ్ళు రెండు భుజాలమీనా పోసుకుని స్నానం అయిందని అనిపించుకోడం కద్దు. అలా చేస్తే శరీరపుమురికి పోదు. ఒళ్ళు బాగా తోముకుని, ఎక్కువ నీటితో స్నానం చేస్తే ఆరోగ్యం. ఇలా స్నానంచెయ్యడానికి ఎక్కువకాలం పడుతుంది.

భోజనానికి కూర్చుంటే—ప్రక్కవాళ్ళతో మాటలాడుతూ తింటే సమయం తెలియదు. ఎంతకాలమైనా పడుతుంది. ఆ సమయంలో మితభోజనానికి అవకాశం తక్కువ. మౌనంగా ఉంటే భోజనం శీఘ్రంగా పూర్తవుతుంది. అందువల్లనే భుజించేటప్పుడు మాటలాడకూడదని పెద్దలు చెప్తారు.

ఆరోగ్య కారకములూ, ఉచితములూ అయిన ఈ శుభలక్షణాలు ఉన్నచోట లక్ష్మి నిలుస్తుంది.

ఈ లక్షణాలకు సంబంధించిన కథ — కల్పితమే కావచ్చు—ప్రజలు ఆచరించడమునకే కావచ్చు—రామాయణంతో ముడిపెట్టబడి ఉన్నది.

శ్రీరాముడు సరయూనదిలో ప్రవేశించి, మానవ దేహాన్ని విడిచి వైకుంఠానికి వెళ్ళినట్లు మనకు తెలుసును. అంతకుముందే సీతాదేవి భూగర్భంలో ప్రవేశించి లక్ష్మీదేవిగా వైకుంఠం చేరుకున్నది.

రామాయణంకథ తెలిసిన అక్కడి ముక్తులైన భక్తులకు ఒక సందేహం కలిగింది—'మహాపతివ్రత అయిన సీతాదేవి తలుచుకుంటే ఒక్కక్షణంలో రావణున్ని భస్మం చెయ్యగలదు. అట్టిస్థితిలో నానా యాతనలూ పడుతూ అశోకవనంలో అంతకాలం ఎందుకు ఉండవలసివచ్చింది' అని సందేహం కలిగిందే కాని—సాహసించి ఎవ్వరూ లక్ష్మీదేవిని యీసంగతి అడగలేకపోయారు.

వారి ముఖలక్షణాలనుబట్టి ఆమె వారి మనస్సులోని సందేహాన్ని గ్రహించి చిరునవ్వు నవ్వుతూ 'మీ సందేహం నాకు తెలిసింది లెండి, నేనంతకాలం లంకలో ఎందుకు ఉండాలి? అని కదూ! వినండి చెపుతా—రావణుడిలో ఎన్ని అవగుణాలున్నా రెండు సుగుణాలున్నాయి. ఆగుణాలు ఎక్కడున్నా సరే, లక్ష్మి అక్కడ ఉండవలసిందే—అవేమిటంటే—రావణుడు భోజనానికి కూర్చుంటే శీఘ్రంగా ముగిస్తాడు; స్నానానికి చాలాకాలం తీసుకుంటాడు—

'శీఘ్రభోజీ చిరస్నాయీ—
అతోమే రావణః ప్రియః'

అనిచెప్పి ఆమె వారి సందేహాన్ని తీర్చివేసింది.

ఒక్కమాట—

పయి శ్లోకపాదంలో 'ప్రియః' అనే మాటకు ఇష్టమైనవాడు అనే అర్థమే కాని మరో అర్థంలేదు.



ప్రేమించదూ?

శ్రీమతి పరిమళా సోమేశ్వర్



గోపాలం మెడిసిన్ మూడవ సంవత్సరం చదువుతున్న రోజులవి.

ఎనాటమీ థియరీకి మిసెస్ లలితా జగన్నాథ్ వచ్చేది. లలిత ఆ సంవత్సరమే యం. బి. బి. యస్ అదే కాలేజీలో ప్యాసై వెంటనే డిమాన్‌స్ట్రేటర్‌గా చేరింది. నిన్న మొన్నటివరకు తమ సీనియర్‌గా ఉంటూ వచ్చిన లలిత యిప్పుడు ఒక్కసారిగా ఆచార్య స్థానాన్ని ఆక్రమించటం గోపాలం క్లాసులోని వాళ్ళకెవరికీ అంతగా రుచించ లేదు. అందువల్ల ఆవిడ నెవరూ గౌరవంగా చూసేవాళ్ళుకాదు.

పైగా లలితకూడా చూట్టానికి సన్నగా పొట్టిగా ఉండి వయసులో చాలా చిన్నగా కనపడేది. ఆమె ముఖంలో హుందాతనంకన్న ఎక్కువగా అమాయకత్వమే కనపడటం వల్ల తెలియనివాళ్ళు చాలామంది ఆమెను విద్యార్థినిగానే భావించేవారు.

పైగా ఆవిడ వట్టి యం బీ బియస్సే కనుక తను మూడవసంవత్సరంలో చదువుకున్న ఎనాటమీనే విద్యార్థులకు కూడా బోధిస్తుంది కాబట్టి ఆవిడవల్ల ఎక్కువగా నేర్చుకునే విషయాలేవీ లేవనీ, టెక్స్టుబుక్కు చదువుకుంటే తమకి కూడా ఆమాత్రం అర్థమవుతుందనీ ఆ క్లాసు విద్యార్థులందరి దృఢవిశ్వాసం. ఈ విషయాలన్నీ మనసులో పెట్టుకుని గోపాలం క్లాసులోని విద్యార్థులెవరూ ఆవిడ చెప్పే పాఠాన్ని శ్రద్ధగా వినేవాళ్ళుకాదు. పైగా విద్యార్థు లందరిలోనూ సహజంగా ఉండే కొంటెతనంవల్ల ఆవిడ పాఠం చెప్తుంటే మధ్యలో అడ్డప్రశ్నలు వేసి విసిగిస్తుండేవారు.

లలితకికూడా బోధనావృత్తి క్రొత్త అవటంవల్ల ఆ కొంటె కోణంగుల ప్రశ్నలతో కంగారు పడిపోయి తను యింటి దగ్గర ఎంతో కష్టపడి తయారుచేసుకున్న పాఠాన్ని కాస్త మర్చిపోయేది. దాంతో ఆ అదను కనిపెట్టి విద్యార్థులింకా ఏడిపించేవారామెను. ఒక్కోసారి వాళ్ళుపెట్టే బాధలువడలేక లలితకు కళ్ళనీళ్ళ పర్యంత మవుతూండేది. ఆమె బలహీనతను గ్రహించిన విద్యార్థులు ఆమెను మరీ విసిగించటం ఆవిడ ఒకటి రెండుసార్లు విద్యార్థులముందే ఏడ్చేసెయ్యటం కూడా జరిగింది. ప్రిన్సిపాల్‌కి చెప్పినాకూడా ఫలితం అంత

ప్రోత్సాహకరంగా లేకపోయింది. ఎందుకంటే విద్యార్థులలో ఒక అభిప్రాయంగాని అలజడిగాని మూక ఉమ్మడిగా తలెత్తిందంటే యిక దానిని ఆపటం బ్రహ్మతరం కూడా కాదని పదిహేనేళ్ళుగా ప్రిన్సిపాలు స్థానంలో ఉంటూవచ్చిన ఆయనకు కుణ్ణంగా తెలుసు. అందుకే ఆవిడ మానాన ఆవిడను వదిలేసి తనకేం పట్టనట్టు ఊరుకున్నాడాయన.

ఇక లలితకు ఎలాగైనా తనే పిల్లలను కంట్రోల్ చేయలేకపోతే ఆ ఉద్యోగానికే రాజీనామా యివ్వవలసిన అగత్యం పట్టవచ్చునని అర్థమైపోయింది. అందువల్ల క్లాసులోకి ప్రవేశిస్తూనే పాఠం చెప్పటం మానివేసి, క్లాసంతా మూలమూలలా పరిశీలించటం, ఎవడైనా కాస్త గొంతెత్తినట్లు కనిపిస్తే అతనిని నిలబెట్టి, ముఖం వాచేలా చివాట్లు పెట్టటం మొదలెట్టింది. మొదట్లో కొద్దిరోజులు యీ మందు పనిచేసినట్లు కనపడ్డా వెంటనే తిరగబెట్టిన జబ్బులా విద్యార్థులలోని 'ఇన్ డిసిప్లిన్'కూడా ద్విగుణీకృత బలంతో విజృంభించింది. ఆవిడ నోటినుండి ఒక్కొక్కతిట్టు బయటకు వస్తున్నకొలదీ ఆ మూలనుండి యీ మూలనుండి పిల్లికూతలు, నక్కకూతలు, ఈలలు, కేకలు కూడా జోరుగానే వినవస్తుండేవి.

ఐతే ఆ క్లాసులోని విద్యార్థులందరూ కూడా ఆమెకు తాటాకులు కట్టేవాళ్ళేననటానికి వీల్లేదు.' ఆమెమీద సానుభూతి అభిమానంకూడా ఉన్న విద్యార్థులు కొందరు లేకపోలేదు. అలాటి వారిలో గోపాలం ముఖ్యుడు. గోపాలం చాలా బుద్ధిమంతుడు. క్లాసులోని తోటి విద్యార్థులందరి కంటె వయసులో చిన్నవాడేకాక బాగా ఎదగనందున మరీ చిన్నవాడిలా కనిపించేవాడు. కష్టపడి చదివి ఎప్పుడూ రాంకులు తెచ్చుకునే విద్యార్థి గోపాలం కొంటెతనం ఏ కోశానాలేని అమాయకుడతను. కాని లలిత క్లాసులో అతను ఏనాడూ అల్లరి చేయకపోయినా తోటి విద్యార్థులంతా ఆమెను ఆటలు పట్టిస్తుంటె లోలోపల ఆనందిస్తుండేవాడు.

ఐతే పైకి ఎన్నడూ అల్లరి చేసినట్లు అతను కనపడక ఫస్టుబెంచీలో మొదటిసీట్లో లెక్చరర్ కుర్చీకి దగ్గర్లో కూర్చుని పాఠాలను ఎంతో శ్రద్ధగా వినే గోపాలాన్ని లలిత ఎంతో అభిమానించేది. 'విద్యార్థులంతాకూడా గోపాలం లాగానే ఉంటే ఎంత బాగుండును!' అనుకునేది, క్లాసులోని విద్యార్థుల ఆకతాయి తనంతో ప్రాణం విసిగిన లలిత ఒక్కొక్కప్పుడు.

ఆమె చెప్పే ప్రతివాక్యాన్నీ నోట్సులో వ్రాసుకునేవాడు గోపాలం. ఆమె ఏ సమయంలో ఎలాటిప్రశ్న వేసినా ఠకీమని జవాబిచ్చేవాడు. ఆమె క్లాసుకు రాగానే క్రితం క్లాసులో ఏ పాఠం ఎంతవరకు చెప్పిందీ అతనే చెప్పేవాడు. అదిచూసి మిగతావాళ్ళంతా ఏడిపించేవారు గోపాలాన్ని. 'ఎందుకురా 'మేడమ్' నలాకాకా పడ్తావు యిప్పట్నుండీ? నువ్వెంత ఆవిడమెప్పు పొందినా నీకేం లాభంలేదుగురూ! ఆవిడేం నీకు మార్కులివ్వదు కదా?' అనేవారు.

'మార్కులకోసమే ప్రొఫెసర్లను 'కాకా' పట్టాలన్న దుర్బుద్ధి నాకేం లేదు. ఆవిడ మనకు గురువు. ఆవిడను గౌరవించటం మన కర్తవ్యం' అనేవాడు గోపాలం. అది విని ఫక్కున నవ్వేవారు మిగతా విద్యార్థులు.

'పోరా చచ్చు దద్దమ్మ! నీలో అసలు సెన్సాఫ్ హ్యూమర్ లేదోయ్! ఎంతసేపూ పుస్తకాలను తినెయ్యటంతప్ప. బంగారు స్వప్నంవంటి విద్యార్థిజీవితాన్ని 'ఎంజాయ్' చెయ్యటమే రాదు నీకు. 'పెద్దఆవిడ చెప్పే బోడిపాఠాలు మనం చదువుకోలేమా? ఆ ఏభై నిమిషాలు సర్దాగా గొడవ చేసి ఆనందించక ఎందుకోయ్ అంత శ్రద్ధగా వినటం?' అనేవారు. వారితో వాదించటం యిష్టంలేక విషయాన్ని మార్చేస్తుండేవాడు గోపాలం.

గోపాలం లలితను గౌరవించటానికి యింకొక కారణంకూడా ఉంది. అతనికిద్దరక్కయ్యలున్నారు. వాళ్ళిద్దరూ కూడా కాలేజీలో లెక్చరర్లుగా పని చేస్తున్నారు. ఆమెను చూస్తున్నప్పుడల్లా తన అక్కయ్యలను ఆ స్థానంలో ఊహించుకునేవాడు గోపాలం. దాంతో ఆవిడను వేళాకోళం చెయ్యటానికి మనసొప్పేది కాదు. పైగా ఆవిడ అవస్థచూసి జాలిపడేవాడు.

అలా ఉండగా ఉన్నట్టుండి ఓరోజున ఆక్లాస్ విద్యార్థులందరికీ ఒక విషయం తెలిసింది—లలిత తల్లి కాబోతున్నట్లు. ఇక అదికూడా వారి వేళాకోళానికి పాత్రమైన విషయంలానే మారింది.

లలిత క్లాస్‌లోకి అడుగు పెట్టగానే 'క్యార్ క్యార్!' మంటూ చిన్నపిల్లడిలా ఏడ్చేడు ఒక విద్యార్థి.

మరో విద్యార్థి 'ళోళ్ళోళ్ళోళ్ళ హాంహా' అంటూ జోలపాడేడు. బోర్డుమీద ఒక పసిపాప బొమ్మ, రెడ్ ట్రయాంగిల్ గీసి ఉన్నాయ్.

ఇవన్నీ చూసి సిగ్గుతో చితికిపోయింది లలిత. వెంటనే రుద్రకాళిలా మారి 'ఛీ! మీరు మనుషులేనా? స్త్రీలోని మాతృత్వాన్ని అపహాస్యం చేసే మీరు భారతీయులేనా? మీలో నానాటికీ సున్నితమైన భావాలు నశించిపోతున్నాయ్. కనీసపు మానవత్వపు విలువలనుకూడా కోల్పోతున్న మీరు మనుష్యులుగా పిలవబడటానికి అర్హులుకారు. మీరు పశువులు జంతువులు...' అంటూ పిచ్చిగా అరచింది.

కొన్ని నిమిషాలపాటు నిశ్శబ్దంగా ఉండిపోయింది క్లాసంతా. ఆవిడ అన్నవిషయం ఆలోచించ దగ్గదిగా కనిపించినప్పటికీ ఆవిడ తమను 'జంతువులు—పశువులు' అనటం యేమాత్రం సమంజసంగా లేదనిపించింది కొందరికి. గోపాలంలాటి ఒకరిద్దరు విద్యార్థులు మాత్రం 'మేడమ్ యీరోజు మంచిడోసే యిచ్చింది వీళ్ళకు' అనుకున్నారు.

ఐనా ఆ క్లాసులో చాలామంది విద్యార్థులకు ఆవిడ వాడినపదాలు చాలా అవమానకరంగా కనిపించినయ్.

ఒకతను లేచినలబడి 'మేడమ్! మీరనవసరంగా నోరు జారుతున్నారు...' అన్నాడు.

దాంతో మరింత రెచ్చిపోయింది లలిత. 'నేను అన్న వాక్యాలో ఒక్కటికూడా అనవసరమైనది లేదు. మిమ్మల్ని దూషించటానికి నేను వాడినపదాలు నిజానికి చాలా తేలికైనవి. ఇంతకంటె ఘాటైన పదాలనుకూడా మీకు వాడవలసి ఉంటుంది' అన్నది ఉద్రేకంగా. ఆకుర్రవాడు మళ్ళీ యేదో అనబోతుంటే పక్కనేఉన్న గోపాలం అతని చెయ్యిపట్టుకుని బలవంతాన కూర్చోపెట్టేడు. 'చూడు రమేశ్! మేడమ్ అసలే ప్రెగ్నెంట్...ఈ సమయంలో బ్లడ్ ప్రెషర్ ఎక్కువగా ఉండటం మాటిమాటికీ ఉద్రేక పడటం సహజం. అలాటప్పుడు అనవసరంగా ఆవిడను చికాకు పర్చటం



తెల్లమచ్చలు

"స్వేత మోచన్" ఆయుర్వేద ఔషధాన్ని వాడిన, మచ్చలరంగు మూడు దినములలో మారగలదు వేలకొలది ప్రజలు దీనిని గొప్పగా కొనియాడి యున్నారు. ప్రచారం కొరకు ఒక పీసా మందు ఉచితంగా పంపుతాము. వెంటనే వ్రాయండి.

Indra Ayurved Bhavan(13)
P. O. Katri Sarai (Gaya)

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL 327 TEL

నన్ను క్షమించరూ ?

అమానుషం కాదూ? ఇలా ఆవిడ ఊరికే ప్రతి చిన్న విషయానికీ ఉద్రేకపడుతుంటే ఆవిడ ఆరోగ్యానికే దెబ్బ. మనకి గురు స్థానంలో ఉన్నవ్యక్తి ఒకటికి రెండు మాట లంటేమాత్రం ఎందుకు మనం కోపం తెచ్చుకోవాలి? మన తల్లిదండ్రులు కోప్ప డితే మనం ఎదురుతిరుగుతామా?' అంటూ నచ్చ చెప్పేడు.

దాంతో రమేశ్ కొంచెం మెత్తపడ్డాడు. 'అది నిజమేననుకో! ఎంతైనా మనం మెడిసిన్ మూడో సంవత్సరంలో ఉన్నాం కదా. మరీ అంత దారుణంగా తిడ్తే మన 'డిగ్నిటీ'కి భంగం కదూ?' అన్నాడు షర్టు కాలరు సవరించుకుంటూ.

గోపాలం రమేశ్‌కి నచ్చచెప్పి కూర్చో పెట్టటం లలిత చూసింది. దాంతో ఆమెకి గోపాలంయెడల మరింత మంచి అభిప్రాయం యేర్పడిపోయింది.

కోపం చల్లారేక పాఠం మొదలెట్టింది లలిత.

రోజులు దొర్లిపోతున్నాయ్. నానాటికీ లలిత క్లాసులో విద్యార్థులు చేసే అల్లరి, లలితలోని అసహనమూడా తీవ్రతరమవు తున్నయ్. నిండు గర్భవతియైన లలిత క్లాసులో కొంచెం కలవరంకాని, ఏమాత్రం శబ్దంగాని వినపడితే చాలు, ఎంతో ఆవే శంతో ఊగిపోతూ రక్తనాళాలు బద్ద లయ్యేంత గట్టిగా అరుస్తూ వాళ్ళను తిట్టేది. ఐతే ఆ క్లాసు విద్యార్థులు ఆవిడ తిట్లను లెక్కచెయ్యటం మాని వేసేరు. ప్రత్యేకం ఆవిడచేత తిట్లు తినే ఉద్దేశ్యంతో అల్లరిచేసే మనస్తత్వాన్ని పెంచుకున్న విద్యార్థులుకూడా కొంద రున్నారు. ఆవిడకోపం వారందరికీ నవ్వు లాటగా తయారయింది.

ఓరోజు మామూలుగా క్లాసు జరుగు తోంది. ఎప్పటిలానే లలిత తన ధోరణి తాను పాఠం చెప్పుకుపోతుంటే పిల్లలంతా ఎవరి గొడవలో వారున్నారు. కొందరు రికార్డులు వ్రాసుకుంటుంటే కొందరు డిటెక్టివ్ నవలలు చదువుకుంటున్నారు. కొందరు 'ముక్కలాట' ఆడుతుంటే మరి కొందరు క్రితం రాత్రి చూసిన ఇంగ్లీష్ పిక్చర్‌లోని హీరోయిన్‌నిగూర్చి మాట్లాడు తున్నారు.

ఐతే ఆవిడ పాఠాన్ని శ్రద్ధగా వింటున్న విద్యార్థి ఆ తొంభైఆరుమందిలోను ఒక్కడుకూడా లేడు.

మొదటి బెంచిలో కూర్చున్న గోపాలం కూడా 'మేడమ్' ముఖంవంక చూస్తూ కూర్చున్నాడే తప్ప అతనికి పాఠంమాత్రం ఏమీ బుర్రకెక్కటం లేదు. పిల్లలు చేసే రణగొణధ్వనిలో యీ మధ్య పాఠం విన టానికికూడా యిష్టం ఉండటం లేదతనికి. ఊరికే క్లాసులో నిశ్శబ్దంగా కూర్చునేవాడు తప్ప పాఠంమీద ధ్యాసే ఉండటం లేదు. 'ఇంటికివెళ్ళి చదువుకుంటే అర్థంకాదా?' అని అనుకునేంతవరకు వచ్చేడు గోపాలం కూడా. ఎంతైనా మరో రెండు నెలల్లో నాల్గవ సంవత్సరంలోకి ప్రవేశించబోతున్న మెడిసిన్ విద్యార్థియ్యే! ఆమాత్రం ధీమా ఉండటంలో అసహజత్వం యేమీలేదు

తదేకంగా మేడమ్ వంకనే చూస్తూ కూర్చున్న గోపాలం బుర్రలో తళుక్కుమని ఒక ఆలోచన మెరిసింది. వెంటనే నోట్ బుక్కులోనుండి ఒక కాగితం చింపి దాని మీద వ్రాయటం మొదలెట్టేడు.

'ఎనాటమీ మేడమ్,
ఎంతో చక్కని మేడమ్!
అందమైన కళ్ళతో,
ఆరని చిరునవ్వుతో,
అలరారే మేడమ్!
ఐతే ఉన్నదొక్కలోపం,
అదే ముక్కుమీద కోపం!'

అని గేయంలాంటి దొకటి చకచకా వ్రాసి పారేసేడు గోపాలం. ఈ మధ్య కవిని కావాలన్న కాంక్ష తీవ్రంగా చెలరేగుతోంది గోపాలంలో. అంత ఆశువుగా వ్రాసేసిన ఆ గేయాన్ని చూసి ఎంతో మురిసిపోయేడు గోపాలం. అంతటితో అతని సంతోషం ఆగలేదు. పక్కనే కూర్చున్న విద్యార్థికి సగర్వంగా చూపించేడు తన పాండితీ ప్రకర్షను. అది చదివి బ్రహ్మానందభరితు డైన ఆ విద్యార్థి తన పక్కవాడికి చూపేడు. అలా బయల్దేరిన ఆ కాగితం ఐదారు నిమిషాల్లో క్లాస్ రూమంతా తిరిగొచ్చింది. దాంతో పెద్ద కలకలం బయల్దేరింది విద్యార్థులలో. నవ్వులూ యీలలు 'శభాష్, వహ్వా!' లాటి కేకలు వినపడసాగినయ్.

ఇప్పుడు!
కేవలం 12 రోజులలోనే ఎక్కువ తెల్లటి పళ్లు!

పెప్సోడెంట్ లోని

ప్రభావకరమైన
క్రొత్త సూత్రము కేవలం
12 రోజులలోనే పళ్లను
ఎక్కువ తెల్లగా ఆరోగ్యకరంగా చేస్తుంది



పెప్సోడెంటు ఇప్పుడు మూడు విధాల అభివృద్ధి పరచబడింది. అది క్రొత్త సూత్రము, క్రొత్త రుచి, క్రొత్త ప్యాక్ కలిగివున్నది. సంవత్సరముల తరబడి పరిశోధన చేసి కనుగొనబడిన ఈ క్రొత్త సూత్రములో 'ఇరియమ్ ప్లస్ ఎల్‌డి 3' వుంది. ప్రభావకరమైన ఈ పదార్థములు పళ్ళమీద నుండే పొరను తొలగించి, పళ్ళకి స్వభావ సిద్ధమైన తెల్లటి మెరుగును యిచ్చును. అవి శక్తివంతముగా పనిచేసి హానికరమైన క్రిములు వుండే అహార తునకలను తొలగించి పళ్లు పాడవకుండా కాపాడును. శీఘ్రంగా పనిచేస్తే, సమృద్ధమయిన నురగ మీ పళ్ళ మధ్యనున్న ప్రతి సందులోకి చొచ్చుకొనిపోయి, పూర్తిగా శుభ్రపరచును. ఎక్కువగా వుండే క్రొత్త మింటు రుచి మీకు ఎంతో నచ్చుతుంది. ఇవ్వేళే క్రొత్త పెప్సోడెంటును కొనండి 12 రోజులలోనే పెప్సోడెంటు యొక్క ప్రభావము మీకు తెలుస్తుంది.

క్రొత్త సూత్రము	క్రొత్త రుచి	క్రొత్త ప్యాక్

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్టమైన తయారీ
రిజిస్టర్డ్ యూసర్స్

HTA-HDL-9073

కిత ఆ విద్యార్థుల కేకలు గోపాలం కవిత్వాన్ని మెచ్చుకుంటూ వేసినవి కావు, మేడమ్‌ని అల్లరి పట్టించటానికి ఒక వినూత్నమైన అద్భుతమైన అవకాశం లభించినందుకు—ఆ విషయాన్ని గ్రహించిన గోపాలం బిక్క చచ్చిపోయేడు.

లలిత పాఠం ఆపి విద్యార్థులవంక తేరి పారజూసింది. వారి కలవరానికి కారణమేమిటో శోధించగా దానికి కారణ భూతమైన కాగితంముక్క ఆమెచేతికి చిక్కింది. అందులో ఉన్నది చదువుతూనే ఆమె ముఖం కందగడ్డలా అయిపోయింది.

ఆ కాగితాన్ని ముక్కముక్కలుగా చింపి వేస్తూ 'ఈ చెత్త వ్రాసిన దౌర్భాగ్యుడెవడు?' అంది.

ఎవ్వరూ మాట్లాడలేదు?

'మిమ్మల్నే! మాట్లాడరేం? తను చేసిన పనిని ఒప్పుకొనే ధైర్యం లేని ఆచవట చచ్చుపీనుగ ఎవరు?' గద్దించింది లలిత.

గోపాలం భయపడుతూ లేచి నిల్చున్నాడు.

అతనిని చూస్తూ అంది లలిత 'నువ్వు చెప్పు గోపాలం. ఆ వ్రాసిన దౌర్భాగ్యుడి పేరేమిటో చెప్పు. తనకి చదువు చెప్పే వ్యక్తిని, తన భావి జీవిత సౌధానికి సోపానాలు నిర్మించే వ్యక్తిని, మాతృ సమానురాలైన స్త్రీని గురించి అంత చులకనగా వ్రాయగలిగిన ఆ క్రీచర్ ఎవరో చెప్పు...' అంది.

గోపాలం కంఠం పెగలి రాలేదు—గుడ్లప్పగించి మేడమ్‌వంక చూస్తూ నిలబడ్డాడు.

నన్ను క్షమించరూ?

'చెప్పు గోపాలం నీ మీద నాకు మంచి నమ్మకం ఉంది. అబద్ధం చెప్పటం ఎంత పాపమో, నిజాన్ని దాచటంకూడా అంతే పాపం.' అన్నది లలిత.

ఆమాట వింటూనే కళ్లనీళ్ల పర్యంతమయింది గోపాలానికి. 'మే...డ...మ్! అది...వ్రా సిం ది ... నేనే!' అన్నాడు మెల్లగా.

పెత్తిన పిడుగుపడ్డట్టు నిశ్చేష్టురాలై నిల్చుంది లలిత కొంతసేపు. తరువాత తేరుకుని 'ఏమిటి గోపాలం! అది వ్రాసింది నువ్వా? నువ్వు...యిలాటి వాడివని కలలో కూడా ఊహించలేకపోయాను. నువ్వెంతో మంచివాడవనుకున్నాను. అందరిలానే అతి సామాన్యమైన విద్యార్థివనుకోలేదు...' ఎంతో బాధపడుతున్నట్లుగా అంది లలిత. ఆమె ఆ సమయంలో ఆ గేయంకోసంకన్నా ఎక్కువగా దానిని వ్రాసింది గోపాలం అన్న విషయాన్ని గురించే బాధపడుతున్నట్లు కనిపించింది.

అది గ్రహించిన గోపాలం సిగ్గుతో బాధతో మరింత కుంచించుకుపోయేడు. తనకి ఎంతో గౌరవపాత్రురాలై, తనని అభిమానించే మేడమ్ విశ్వాసాన్ని యీ ఒక్కరోజుతో పటాపంచలు చేసినందుకు తనని తాను నిందించుకున్నాడు.


ఇంతలో ఆ పిరియడేకాక, కాలేజీయే ముగిసినట్లుగా బెల్లయింది. లలిత గొణుక్కుంటూ— బయటికు వెళ్లిపోయింది. గోపాలం తల వంచుకుని భారంగా అడుగులు వేసుకుంటూ యింటివైపుకు నడచేడు.

గోపాలం మనసంతా పూర్తిగా వికలమై పోయింది. నిజానికి తను చేసింది యేమంత ఘోరమైన విషయం కాకపోవచ్చు. కాని అది మేడమ్‌ని తీవ్రంగా గాయపరచింది. అసలే స్త్రీల మనస్తత్వం చాలా సున్నితంగా ఉంటుంది. ముఖ్యంగా బయటి సంఘంలోకి వచ్చినపుడు ప్రతి స్త్రీ అందరిచేత, ముఖ్యంగా పురుషులచేత గౌరవింపబడాలని కోరుకుంటుంది. అందునా ఉపాధ్యాయవృత్తిలో ఉన్న స్త్రీలు తమ విద్యార్థుల గౌరవాభిమానాలను పొందాలని కోరటంలో ఆశ్చర్యమేమీ లేదు.

ఐతే ఖర్మ కొద్దీగాని మరెందువల్లనన్నాకాని లలితమేడమ్ ఆ వృత్తిలోకి ప్రవేశించిన నాటినుండి విద్యార్థుల మనసును చూరగొనలేక పోయింది. దానికి బాధ్యత ఎక్కువ విద్యార్థులదే! నిజానికి లలిత మేడమ్ పాఠాన్ని ఎంతో చక్కగా, విపులంగా చెప్తుంది. ఆవిడ పాఠం వినాలన్న ఆసక్తి ఉంటే చాలు—సగటు విద్యార్థికి ఆవిడ చెప్పేది యెంతో చక్కగా అర్థమవుతుంది. అలా జరిగినట్లయితే విద్యార్థులందరూ ఆమెనెంతో అభిమానిస్తారు. కాని ఆ క్లాసులోని విద్యార్థులొక్కనాడన్నా ఆవిడ చెప్పే పాఠాన్ని విని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించలేదు. మొదట్నుంచీ ఆవిడమీద తేలిక భావాన్ని ఏర్పరచుకుని ఆమెను కించపరచటానికే ప్రయత్నించేరు తప్ప, కనీసం విద్యార్థులుగా తమ కర్తవ్యాన్ని నెరవేర్చుదామన్న ఉద్దేశ్యంకూడా లేకపోయింది వాళ్లకు.

ఈ విషయాలన్నీ తనకి తెలుసు. అందుకే ఆమెమీద తనకి సానుభూతి ఉండేది. అదీ కాక గురువుగా ఆవిడను గౌరవించేవాడు కూడాను.

ఈ రోజిలా తను ఆమె రూపాన్ని గురించి వర్ణిస్తూ వ్రాయటంలో నిజంగా తను చాలా తప్పుపనే చేసేడు. ముఖ్యంగా ఆ స్థానంలో ఉన్న వ్యక్తిని, మాతృమూర్తి కాబోతున్న ఒక స్త్రీనిగూర్చి వేళాకోళంగా మాట్లాడటం సభ్యతగల మనిషికి తగదు. తనూ ఒక స్త్రీకి కొడుకు. అలాటి మరో స్త్రీకి తండ్రికూడా అవుతాడు భవిష్య



...లో. ఆ స్త్రీని యిలాగేనా తను గౌర వించటం ? తన అక్కయ్యలుకూడా లెక్చ రర్లే! వాళ్లను విద్యార్థులిలా అవమాన పరిస్తే తను సహించగలడా ? ఆమెనవ మాన పరచిన విద్యార్థి రక్తం కళ్ల జూడడా ?

అలా ఆలోచించుకుంటూ యింటికి వెళ్లేడు గోపాలం. ఆ రోజు భోజనం సయించలేదు గోపాలానికి. నిద్రా పట్టలేదు. ఎన్నడూ చెయ్యక చెయ్యక ఒక చిన్న తప్పు చేసి, దానిని మహాపరాధంగా భావించేసరికి అతనికి మనసు చెదిరిపోయినట్లయింది. ఇక ఆపుకోలేక కళ్ల నీళ్లు పెట్టుకుని పెద్దక్కయ్యతో చెప్పేడు జరిగిన సంగ తంతా. అతను చెప్పిందంతావిని ఆమె తమ్ముడివీపు ప్రేమగా నిమిరింది. 'చూడు గోపాలం. ఇలాటివన్నీ చాలా సున్నితమైన విషయాలు. కొందరు వీటిని ఎంత తేలిగ్గా తీసి పారవేస్తారో మరికొందరు వాటికి అంతటి అధిక ప్రాముఖ్యతనిచ్చి ఆలో చిస్తారు. నువ్వు ఇంకా రెండవ రకానికి చెందిన మనిషివి. పైగా ఆవిడ నిండు గర్భిణీ అనికూడా చెప్తున్నావు. అలాటి స్థితిలో ఆమెను బాధపెట్టటం, ఆమెను తెప్పగొట్టటం ఎంత క్రూరత్వమో ఆలో చించు ... సరే కనీసం చేసినదానికి పశ్చా త్తాప పడేపాటి సెన్సిటివ్‌నెస్ అయినా ఉంది. అదే చాలు. ఇప్పటికైనా మించి పోయిందేమీ లేదు. రేపు మేడమ్ దగ్గరకు వెళ్లి క్షమాపణ చెప్పుకో. ఇంక యిలాటి బుద్ధితక్కువ పను లెన్నడూ చెయ్యనవి గట్టిగా చెప్పు ఆవిడతో. ఆవిడ తప్ప కుండా నిన్ను క్షమించి, తిరిగి అభిమాని స్తుందనే నా నమ్మకం.

చూడు గోపాలం. ఈ రోజుల్లో విద్యా ర్థులలో ఒక విచిత్రమైన మనస్తత్వం యేర్పడిపోయింది. చాలామంది విద్యార్థులు తాము సర్వజ్ఞులమనీ, ఉపాధ్యాయుడు చెప్పే పాఠం తాముకూడా చదివి అర్థం చేసుకో గలమని భావిస్తారు. అంతేకాదు. కనీసం తమ ఉపాధ్యాయుల వయస్సుని, వారి స్థానాన్నికూడా గౌరవించటం మానివేస్తు న్నారు. ఇది చాలా విధ్వంసకరమైనపద్ధతి. విద్యవల్ల వినయం రావటం నిజమే కాని వినయంలేని వ్యక్తి విద్య నార్జించలేడన్న విషయంకూడా అంత నిజమే! విద్యార్థికి

ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి



పూర్తికోర్సుప్యాకెట్టు 28 మాత్రలు వెల రు.11/-
సగంకోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రు.
వి పి పి అదనము
ప్రతిచోటు దొరకును

దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘము గాను పనిచేయును
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు

MFRS. SEENU & CO., MADRAS-21

ప్రఖ్యాతి కెమిస్టులు మరియు డ్రగ్గిస్టు లందరివద్ద లభించును.

Advt. Permitted under G.O. MS. No. 1121

సుఖం కావాలంటే?

మీ తీరిక కాలంలో సుఖ సంతోషాలకు "తెలుసుకోదగ్గవి" అనే పుస్తకం చదవండి. అందులో మిమ్మల్ని మైమరపించే ప్రేమగాథలు, నవ్వించే వింతలు, హాస్యాలు, మహాత్ముల జీవిత చరిత్రలు, పెద్దల జీవిత అనుభవాలు, ఆశ్చర్యాన్ని కాలక్షేపాన్ని యిచ్చే అద్భుతాలు, నవీన ఆరోగ్య సాధనలు, విచిత్ర ప్రేమగాథలు, జీవిత విజయమార్గాలు, వివాహ సమస్యలు, తెలివి సమాధానాలు, అద్భుత మానసిక శక్తులు, దివ్య సందేశాలు, ప్రపంచ ఘోరాలు, విషాదాలు, నవీన ఆత్మ పరిశోధనలు, మిత్రులను నవ్వించటానికి పనికొచ్చేవి, మానసిక బాధలు పోగొట్టుకొనే మార్గాలు, ఇంకా మీ కెన్నో విధాల ఆనందానిచ్చే అనేక వందల విషయాలందున్నాయి. వెల రూ. 5/- పోస్టు ఖర్చు ఉచితం. మీ సుఖానికి తప్పక చదవండి. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే మీకొక పుస్తకం వి పి పోస్టుద్వారా పంపబడును. SWASTIK

ఓం! తత్! సత్!



సుఖ జీవిత సేవ

"సిద్ధవైద్యమహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పోట్లు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమురులు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతివ్రేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు వల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట. చూచుటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 11/- తపాల ఖర్చు రు. 2-50

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు.5/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్ P.O., (N.A Dt.)

నన్ను క్షమించరూ ?

...ంగా ఉండవలసిన వినయ విధేయతలు, జ్ఞాన పిపాస, మొదలైన సద్గుణాలన్నీ నావాటికీ చచ్చిపోతున్నాయ్. దీనికి రాజకీయ, సాంఘిక, నైతికమైన కారణాలు ఎన్నో ఉన్నాయ్...ఐతే నువ్వుకూడా యీ రకమైన మనస్తత్వాన్ని అలవర్చుకుంటావని నేనెన్నడూ అనుకోలేదు ...' అంటూ చిన్న ఉపన్యాసం యిచ్చింది.

గోపాలానికి ఆరాత్రి నిద్ర పట్టలేదు సరిగ్గా. ఎప్పుడు తెల్లవారుతుందా ఎప్పుడు కాలేజీకి వెళ్ళి మేడమ్‌ని క్షమాపణ వేడుకుందామా అని తహ తహ లాడి పోతున్నాడతను. రాత్రంతా కలత నిదురే. ఆ నిద్రలో నిండునెలలతో భారంగా కదుల్తున్న లలిత. తను ఆమెను గురించి వ్రాసేడన్న విషయం విని బాధతో, ఆశ్చర్యంతో విశ్చేష్టురాలైనప్పటి ఆమె ఆకృతి...అతని కళ్ళముందు కదలాడ సాగినాయ్. 'మేడమ్! ఇంకెప్పుడూ మిమ్మల్నిలా బాధపెట్టను నన్ను క్షమించండి. నన్ను... నన్ను క్షమించరూ ?' అంటూ కలవరించేడు గోపాలం. మధ్యలో మెలకువ వచ్చినపుడల్లా పీడ కలనుండి మేల్కొన్న వాడిలా భయంతో వణికిపోయేవాడు. జీవితంలో అంతటి మానసిక వేదనకు గురి అవటం అతనికిదే మొదటిసారి! ఆ రాత్రి ఎంతో సుదీర్ఘంగా, విషాదంగా, బరువుగా, భయంకరంగా గడిచింది.

ఎలాగో తెల్లవారింది.

త్వర త్వరగా పనులన్నీ ముగించుకుని కాలేజీకి రోజూకన్నా పావుగంట ముందే చేరుకున్నాడు గోపాలం. కాలేజీగనుక ప్రారంభమైనదంటే లలిత మేడమ్ మొదటి పిరియడ్ క్లాస్‌కి వెళ్ళిపోవచ్చు. కనుక ముందుగానే ఆమె కాలేజీలోకి అడుగు పెడ్తుండగానే ఆమెకు ఎదురై క్షమాపణ చెప్పుకోవాలనుకున్నాడు గోపాలం.

అతను కాలేజీలోకి ప్రవేశించగానే వాతావరణంలో ఏదో మార్పు ఉన్నట్లు ఒక్కక్షణంలోనే గ్రహించ గలిగేడు. విద్యార్థులంతా గుంపులు గుంపులుగా నిలబడి మాట్లాడు కుంటున్నారు. ప్రతి ఒక్కరి ముఖంలోను ఏదో ఆత్రం, కలవరం ఎవరూ క్లాసులకు వెళ్ళే 'మూడ్'లో మాత్రం లేరని స్పష్టంగా తెలిసి పోతోంది.

'కొంపదీసి మళ్ళా స్ట్రైక్ చెయ్యటం లేదుకదా వీళ్ళు ?' అనుకున్నాడు గోపాలం.

గట్టిగా పైకి అంటే తోటి విద్యార్థులు తంతారని భయం కానీ — నిజంగా గోపాలానికి విద్యార్థులు 'స్ట్రైకు'ల పేరిట చేసే ఆర్భాటం అదీ అంటే యే మాత్రం గిట్టదు. నూటికో, కోటికో తప్ప సమ్మెకు మూలకారణాలనబడేవి వారి విద్యా వ్యాసంగానికి, వారి పరిధులకు గాని సంబంధించి ఎప్పుడూ ఉండవు. లేనిపోని వ్యాపకాలను కల్పించుకుని తాత్కాలికంగా తమ విద్యుక్త ధర్మ నిర్వహణలోని బరువు బాధ్యతలనుండి తప్పించుకుంటానికి గాను యేర్పరచుకున్న 'రెడీమేడ్ సాధనాలు' యీ సమ్మెలని గోపాలం అభిప్రాయం.

ఐనా కుతూహలం కొద్దీ యీ సారి యేంకారణం చెప్తారోనని తన క్లాస్‌మేట్ రవీంద్రదగ్గరకు వెళ్ళి అడిగేడు గోపాలం.

రవీంద్ర బిక్కమొహం వేసి 'మన ఎనాటమీ మేడమ్ రాత్రి చనిపోయింది గోపాలం!' అన్నాడు.

'ఏమిటి ? లలిత మేడమ్‌ని గురించేనా



రాజస్థాన్ బాల. (ఫొటో: బి. పి. కృపలానీ)


నువ్వు మాట్లాడుతుంది ? ఆవిడ చచ్చిపోయిందా ? అదెలా సంభవం', ఊపిరి బిగపట్టుకుని హీనస్వరంతో అడిగేడు గోపాలం.

'రాత్రి మేడమ్‌కి 'పెయిన్సు' వచ్చినయ్‌ట మన హాస్పిటల్లోనే చేర్పించేరు. సిజేరియన్ కేస్ అనుకుని చేసేరట ఐనా ఏ కారణంవల్లనో ఆవిడను బ్రతికించలేక పోయేరు హాస్పిటల్ సూపర్నెంట్‌కూడా వచ్చిందట, ఆ కేసును చూడటానికి. కాని ఆవిడకు ఆయువును పొయ్యలేకపోయారెవరూ!' రవీంద్ర కళ్ళవెంబడి జలజల కన్నీరు రాలింది

లలితను రోజూ క్లాసులో ఆటలు పట్టించేవాళ్ళలో రవీంద్ర ప్రముఖుడు. కాని యేదో బాల్య చాపల్యంకొద్దీ, విద్యార్థుల్లో సహజంగా ఉండే కొంటెతనంవల్లను ఆవిడ వేడిపించేవాడుకాని నిజానికి ఆవిడను అవమాన పర్చాలని, బాధపెట్టాలనీ మిగతా విద్యార్థులలాగానే అతనికూడా లేదు. అందుకే లలితయొక్క హఠాన్మరణం రవీంద్రను దుఃఖంలో ముంచివేసింది. నిన్న సాయంత్రం తమక్లాసులో అంత గొడవ జరిపించిన మేడమ్ యీ రోజు యీ లోకంలో లేదన్న సత్యం అతని గుండెను బాకులా పొడుస్తోంది. మృత్యువు యింత క్రూరంగా, నిర్దాక్షిణ్యంగా ఉంటుందని అతను గ్రహించటం అదే మొదటిసారి!

ఇక గోపాలమయితే లలిత మరణవార్త వింటూనే స్పృహతప్పి పడిపోయేడు. సంవత్సరం మొదట్నుండీ ఆమె అభిమానానికి పాత్రుడౌతూ వచ్చి, అనాలోచితంగా చేసిన చిన్న తప్పువల్ల ఆమె మనసుని తీవ్రంగా గాయపరచి, తనతప్పును గుర్తించి ఆవిడను క్షమాపణ వేడుకుని తనయెడల ఆమెకుగల దురభిప్రాయాన్ని పోగొడ్దామన్న గోపాలంలోని సున్నిత హృదయం ఆ దారుణమైన వార్తను భరించలేకపోయింది

స్పృహతప్పి పడిపోయిన గోపాలాన్ని కొందరు విద్యార్థులు మోసుకువెళ్ళి వెంటనే హాస్పిటల్‌లో చేర్పించేరు. స్పృహ వచ్చినప్పుడల్లా 'మేడమ్' నన్ను క్షమించరూ ? ఇంకెప్పుడూ మిమ్మల్ని బాధపెట్టను మేడమ్! ఒక్క పారి నన్ను క్షమించాననండి. మేడమ్! నన్ను క్షమించరూ ?' అంటూ పిచ్చిగా అరవసాగేడు గోపాలం. ●



'ఒకనాడు' అంటూ చిదంబరంతో చూడామణి యేదో చెబుతున్నాడు చంద్రలావు వెళ్ళేసరికి.

'ఒకనాడు నారదుడు నారాయణా నమోనారాయణా' అని పాడుకొంటూ దేవలోకంనుంచి భూలోకంవైపు వస్తున్నాడు. అదేసమయంలో భూలోకం నుంచి వస్తున్న విష్ణుమూర్తి నారదునకు దారిలో కన్పించాడు. వెంటనే నారదుడు విష్ణు మూర్తికి నమస్కరించి యిలాగ అన్నాడు.

'స్వామీ! తాము భూలోకానికి ఒంటరిగా వెళ్ళివస్తున్నట్లున్నారు. పరివారం యెవరూ కన్పించడంలేదు. అత్యవసరమైన పని యేదైనా యేర్పడిందా?'

'నారదా! భక్తరక్షణకంటే నాకు అత్యవసరమైన పని యేమున్నది? భారతదేశంలో నా భక్తుణ్ణి కొంతమంది దుండగులు మోసం చేశారు అతన్ని రక్షించడానికి వెళ్ళి, తిరిగి వస్తున్నాను. భారతదేశంలో మోసం చాలా పెరిగిపోయింది. నువ్వు యిప్పుడు అక్కడకే వెడుతున్నావు. ఎందుకైనా మంచిది. కొంచెం జాగ్రత్తగా ఉండు.'

'స్వామీ!' అని నారదుడు నిర్లక్ష్యంగా నవ్వి విష్ణుమూర్తితో యిలాగ అన్నాడు.

'ఇతరులు యెవరైనా నా తెలివి తేటలను గురించి సందేహిస్తే, నేను అంతగా పట్టించుకోను. కాని మీరే నాతెలివిని గురించి సందేహించడం బాగాలేదు. ఎందుచేతంటే నా తెలివి తేటలు యిదివరకు చాలాసార్లు తమకే యెన్నో సమస్యలను కల్పించాయి.'

'తమ రామావతారసమయంలో తమకు అత్యంత ప్రియుడైన ఆంజనేయునకు తమకు కలహాన్ని కల్పించినది నేను కాదా? తమ కృష్ణావతార సమయంలో తమ ప్రాణ సఖుడైన అర్జునునకు తమకు కలహాన్ని సృష్టించినది నేను కాదా? పారిజాతాపహరణ సమయంలో నా పాత్రను అప్పుడే మరచి పోయారా?' అని నారదుడు విష్ణుమూర్తిని ప్రశ్నించాడు

నారదుని మాటలను విని, విష్ణుమూర్తి పశ్చాత్తాపాన్ని పొందిన వానివలె యిలాగ అన్నాడు.

'అవునవును, నారదా! నీ తెలివితేటలను బాగా సమయానికి గుర్తుకు తెచ్చావు నువ్వు చాలా తెలివైన వాడివి. భూలోకవాసుల తెలివి, అందులో ముఖ్యంగా భారతీయుల తెలివి యిప్పుడు బాగా ముదిరిపోయింది అయినా నువ్వే భారతీయులకంటే తెలివైనవాడివని నాకు నమ్మకం ఉందనుకో కాని నువ్వు యిప్పుడు ఒక్కసారి భారతదేశానికి వెళ్ళి అక్కడ మోసపోకుండా తిరిగి వచ్చావంటే నీ తెలివి మీద నాకే కాకుండా మిగిలిన దేవతలందరకూకూడా నమ్మకం కలుగుతుంది యేమిటంటావు?'

'స్వామీ! మీ మాటను శిరసావహిస్తాను. భారతదేశంలో నాతెలివి రుజువు చేసుకొనడానికి నేను యేమి చెయ్యాలో సెలవియ్యండి'.

'అంత పెద్ద కష్టం యేమీ లేదు, నారదా! నేను నీచేతికి వెయ్యిరూపాయలను యిస్తాను. ఆ వెయ్యి రూపాయలను తీసికొని భారతదేశంలో యేదో ఒక పట్టణానికి నువ్వు వెళ్ళాలి. ఆ డబ్బును పోగొట్టుకొనకుండా నువ్వు ఆపట్టణంలో యిరవై నాలుగు గంటలసేపు ఉండగలిగినట్లయితే భారతీయులు నిన్ను మోసం చేయలేకపోయారని రుజువౌతుంది. అప్పుడు నీ తెలివిని దేవతలూ

'ప్రశ్నావళి' శీర్షికకు ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి,' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

పండిరి గోపాలాచార్యులవారి
బలామృతం
ఆరోగ్యమునకు-బలమునకు
అరుణ
స్త్రీల ఆరోగ్యానికి
బాలపాల
బిడ్డల టానిక్కు
రక్తశోధక
రక్తశుద్ధికి
చ్యవనప్రాశన
దగ్గుకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ · మదరాసు-17

దగ్గు నివారిణి తిరగపెట్టకుండా దగ్గును ఇప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు 157-15 ట్రయల్ రు. 24-97 పై
చెవుడు. పూర్తి కోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147-15. ట్రయల్ రు. 24-97 పై.
కంటిలోని పొర· పక్వమైనా, కాకపోయినా ఆపరేషన్ లేకుండా రు. 87-97 పైసలకు తప్పక నయం చేయబడును.
జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
DR. SHERMAN, F.C.S
181, R. N. Guha Road, Calcutta-28.

నృత్య సంగీత వ్యాస రత్నావళి
రచన : ఆచార్య శ్రీ విస్సా అప్పారావు
సంప్రదాయసిద్ధమైన మన సంగీతమూ, మన నృత్య రీతులూ, సుప్రసిద్ధులైన మన వాగ్గేయకారులూ, సంగీతము—ఆధునిక శబ్దశాస్త్రము, ఇటువంటి విషయములెన్నో అందరకూ సులభముగా తెల్పియజేయు గ్రంథము. ఈ గ్రంథము శ్రీ సాకల వెంకట రాజ మన్నారుగారి అభిప్రాయంతో, శ్రీ పి. సాంబమూర్తి గారి అభిప్రాయంతో ముచ్చటగా అచ్చువేయబడినది. వెల రు. 5 మాత్రమే. అన్ని గ్రంథాలయములలో, కళాశాలలలో వుండదగిన పుస్తకం. ప్రతులకు — 1. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్; 2. శ్రీ విస్సా రామచంద్ర రావు, 78, బాలాజీ కాలనీ, తిరుపతి.

ముగ్గురు మూర్ఖులు

మానవులుగా కూడా 'గుర్తిస్తారు.

'ఓ ఇంతేనా? స్వామీ! అలాగే చేస్తాను' అని నారదుడు విష్ణుమూర్తివైపు చెయ్యి చాపాడు. విష్ణుమూర్తి నారదుని చేతిలో వెయ్యి రూపాయలను ఉంచాడు.

'సరే. ఏ పట్టణం వెళ్ళమంటారో సెలవియ్యండి.'

'ఏపట్టణమైనా ఒకటే. అన్ని పట్టణాల్లోనూ మోసం సమానంగానే ఉంది. అందుచేత నీ యిష్టం వచ్చిన పట్టణానికే వెళ్ళవచ్చు'.

'ఇప్పుడు కృష్ణానది పుష్కరం జరుగుతున్నదికదా! అందుచేత విజయవాడ వెళ్ళి, అక్కడనే యీ యిరవై నాలుగు గంటల సేపూ ఉంటాను. వీలును చూసికొని పుష్కరస్నానం కూడా చేస్తాను.'

'సరే నారదా! అలాగే చేయ్. కాని ఒక విషయాన్ని గుర్తుంచుకో. ఈ యిరవై నాలుగు గంటలసేపు నీ సహజమైన తెలివితేటలతోనే నువ్వు వ్యవహరించవలసి ఉంది. అంతేకాని నీ తపోశక్తి యిప్పుడు పని చేయదు.'

'అలాగే స్వామీ! కాని నన్ను మోసంచేయడానికి మీ మాయను కూడా ఉపయోగించకూడదు. ఇప్పుడు నారదుని తెలివికి విజయవాడపౌరుల తెలివికి మాత్రమే పోటీ జరుగబోతున్నది.'

'అలాగే నారదా! నువ్వు వాళ్ళ మాయను తప్పించుకుంటే చాలును. ఈ విషయంలో నా మాయకూడా కావాలా ?'

'స్వామీ! ఇక సెలవు' అని నారదుడు విష్ణుమూర్తి వద్ద సెలవు తీసికొని విజయవాడవైపు బయల్దేరాడు.

'అప్పుడు సాయంకాలం అయిదుగంటలు దాటింది. నారదుడు విజయవాడ బజారులో ప్రవేశించాడు. విజయవాడ వచ్చేముందు నారదుడు తన వేషాన్ని పూర్తిగా మార్చి వేసి కొన్నాడు. చేతిలో వీణలేదు. మానవుల వలెనే పంచె కట్టుకొన్నాడు. చొక్కా తొడుగు కొన్నాడు. శిరస్సు మీద ఉండే జుట్టు ముడిని మాత్రం అలాగే వదిలివేశాడు.

'జేబులో ఉన్న వెయ్యిరూపాయలను అప్పుడప్పుడు తడిమి చూసుకొంటూ నారదుడు కొంచెందూరం వెళ్లేసరికి, గురువుగారూ! నమస్కారం. మీకోసమే యెదురు చూస్తున్నాం' అంటూ యిద్దరు . యువకులు నారదుని సమీపించారు.

'వారి వయస్సు పాతిక ముప్పై సంవత్సరాలను మించి ఉండదు. ఆ యువకులిద్దరూ చాలా శుభ్రంగా, అందంగా ముస్తాబై ఉన్నారు.

'ఎంతో పరిచయం ఉన్నట్లుగా ఆ యువకులిద్దరూ తనను పలకరించగానే నారదుడు కొంచెం సేపు నిర్ఘాంతపడి, వారలతో యిలా అన్నాడు,

'నాయనలారా! మీరెవ్వరు? నన్ను మీరు యెరుగుదురా? నావలన మీకు యేదైనా సహాయం కావలసి ఉన్నదా?'

'గురువుగారూ! మీరు మాకు కొంచెం సహాయం చేస్తే చాలును. ఈ తెల్లవారు జామున మా చెల్లెలి పెండ్లి జరుగబోతున్నది. మేము చీరలను కొనడానికి బజారుకు వచ్చాము. చీరల నాణ్యం గురించి మాకు యేమీ తెలియదు. అందుచేత మంచి చీరలను యెంచడానికి మా మేనమామ నాలు గ్గంటలకే యిక్కడకు వస్తానన్నాడు. కాని యింత వరకు రాలేదు. అందుచేత మేము యేం చేయాలా?' అని అనుకొంటుండగా మీరు దేవుళ్ళాగా కన్పించారు నాలుగు చీరలను మీరు నాణ్యం చేసిపెడితే చాలును. మీరు కాదంటే, యీ పెళ్ళి ఆగిపోయే పరిస్థితి యేర్పడుతుంది.' అంటూ ఆ యువకు లిద్దరూ నారదుని రెండు చేతులూ పట్టుకొని బ్రతిమాలడం ప్రారంభించారు.

'దీనికి యింతగా బ్రతిమాలాలా? 'నూరు అబద్ధాలు ఆడి అయినా సరే ఒక పెళ్ళి చెయ్యి'మన్నారు పెద్దలు. అందుచేత పెళ్ళి విషయంలో యీ మాత్రం సహాయం చెయ్యడంలో విశేషం యేముంది? పదండి యేదో ఒక బట్టల కొట్టులోనికి వెడదాం.'

'అంతా మీ యిష్టమే గురువుగారూ! మేము యిప్పుడు బొంబాయిలో ఉద్యోగాలను చేస్తూ ఉన్నాం. ఈ పెళ్ళి నిమిత్తమే మేము యిక్కడకు వచ్చాం. అందుచేత మాకు యే బట్టల కొట్టూ తెలియదు. మీరు యేకొట్టుకు వెడదామంటే ఆ కొట్టుకే వెడదాం'

ఆ యువకుల వినయవిధేయతలకు నారదుడు చాలా సంతోషించాడు. వాళ్ళను యిద్దరనూ వెంట పెట్టుకుని నారదుడు అక్కడకు కొంచెం దూరంలో ఉన్న ఒక పెద్ద బట్టల కొట్టులోనికి ప్రవేశించాడు.

బీరువాల్లో ఉన్న చీరలను పైకి తీయించి నారదుడు నాణ్యం చెయ్యడం ప్రారంభించాడు. ఆఖరుకు నారదుడు నాలుగు చీరలను యెంచాడు.' ఆ చీరలను యింటి దగ్గర చూపించి తీసికొని వస్తా'నని చెప్పి ఆయిద్దరు యువకుల్లో ఒకడు ఆ నాలుగు చీరలను తీసికొని వెళ్ళిపోయాడు.

'చీరలు తీసికొనివెళ్ళి చాలాసేపు అయింది. కాని చీరలు తీసికొని వెళ్ళిన యువకుడు తిరిగి రాలేదు కొట్టుముందునుంచి వెడుతున్న జనం వైపు చూశాడు కొట్లో నారదునితోపాటు ఉన్న యువకుడు. వెంటనే అతడు 'అలాగ యెక్కడకు పోతున్నావు. ఇదీ మన కొట్టు' అంటూ కేకలు వేస్తూ కొట్టుబయటకు వచ్చి జనంలో కలిసి వెళ్ళిపోయాడు.

'ఇలాగ మరో పది నిమిషాలు గడచిపోయాయి, కాని ఆ యువకులు తిరిగి రాలేదు. అప్పుడు బట్టల కొట్టు షావుకారు నారదుణ్ణి చూసి 'చీరల డబ్బు యివ్వమన్నాడు.

'చీరల డబ్బేమిటి?' అని నిర్ఘాంతపోయి ప్రశ్నించాడు నారదుడు.

'అదే మీరు యిప్పుడు మా యింటికి పంపిం

చిన చీరల కిమ్మత్తు.'

'మా యింటికి చీరలు పంపించానా? అసలు ఆ కుర్రవాళ్ళు యెవరో కూడా నాకు తెలియదు పట్టినే చీరలు నాణ్యం చూడ్డానికి వాళ్ళతో నేను వచ్చాను కాని వాళ్ళకూ నాకూ యేమీ సంబంధం లేదు'

'ఓహో! అలాగా? వాళ్లకూ నీకూ సంబంధం యెలాగలేదో నేను చూస్తాను. వీణ్ణి పట్టుకోండి' అని బట్టల కొట్టు యజమాని అనగానే కొట్లో ఉన్న పనివాళ్ళువచ్చి నారదుణ్ణి పట్టుకొన్నారు.

నారదుడు వాళ్ళ పట్టునుంచి తప్పించుకొనడానికి ప్రయత్నించాడు. దానితో ఆ పనివాళ్ళు నారదుణ్ణి యింకా గట్టిగా పట్టుకొనడానికి ప్రయత్నించారు. ఈ గింజులాటలో నారదుని చొక్కా జేబులో ఉన్న డబ్బు క్రిందకు పడింది. దాన్ని బట్టల యజమాని చూశాడు.

'దగ్గర డబ్బు ఉంచుకునే యీ నాటకం ఆడుతున్నావా?' అంటూ ఆ యజమాని ఆడబ్బును తీసికొన్నాడు.

'నాలుగు చీరల కిమ్మత్తు రూ 995—00లు అయింది. నారదుని వద్ద దొరికిన డబ్బు రూ 1000—00 ఉంది అందుచేత బట్టలకొట్టు యజమాని నారదునికి రూ. 5—00 లను తిరిగి యిచ్చి వేశాడు

'జాగ్రత్త! దొంగవేషాలు వేద్దామనుకొంటున్నావా? మళ్ళీ యీ చుట్టుపక్కల యెక్కడైనా నువ్వు కనుపిస్తే పోలీసులకు అప్పజెబుతాను' అని బట్టల కొట్టు యజమాని బెదిరించగానే, ఆ కొట్టులోని పనివాళ్లు నారదుణ్ణి బయటకు పంపివేశారు.

'నిష్కారణంగా తొమ్మిది వందల తొంభై అయిదు రూపాయలు అరగంటలో పోయాయి రేపు విష్ణుమూర్తికి సమాధానం యేమనిచెప్పాలి? అని అనుకొంటూ నారదుడు మరొక బజారుకు వెళ్ళాడు.

'అక్కడ పది, పదిహేనుమంది జనులు ఒకచోట గుంపుగా ఉన్నారు. అక్కడ ఉన్న విశేషం యేమిటో తెలిసికొనడానికి నారదుడు కూడా ఆ గుంపు వద్దకు వెళ్లాడు

ఆ గుంపులో ఒక మనిషి బట్టలను వేలం వేస్తున్నాడు. నారదుడు అక్కడకు వెళ్లేసరికి, వేలందారు కొంచెం చిరిగిన జంబుఖానాను వేలం వేయడం ప్రారంభించాడు.

'రామా పరంధామా' 'ఒక్కరూపాయి' అన్నాడు, వేలందారు. వెంటనే పక్కనఉన్న మరో మనిషి 'రెండు' అన్నాడు. 'మూడు' అన్నాడు యింకొకడు. ఇలాగ ఆ జంబుఖానా పాట వందొమ్మిది రూపాయల వరకు వెళ్ళింది. ఇరవై రూపాయలు అయితే యిచ్చివేస్తానని వేలందారు ప్రకటించాడు.

ఇంతలో ఒక కొత్త ఆసామీ నారదుని వద్దకు వచ్చాడు. 'బాబూ పాట యెంతలో ఉంద'ని ఆ ఆసామీ నారదుణ్ణి ప్రశ్నించాడు. 'ఇరవై రూపాయలు' అని నారదుడు సమాధానం యిచ్చాడు.

'నాకు చెవుడు. అందుచేత కొంచెం గట్టిగా చెప్పండి' అనే అర్థంలో ఆ ఆసామీ తన చెవిని చూపిస్తూ నారదునికి సంజ్ఞచేశాడు.

'ఓహో! ఇతను చెవిటివాడు కాబోలు' అని నారదుడు తనలో అనుకొని పైకి గట్టిగా 'యిరవై' అని అన్నాడు.

వెంటనే వేలందారు 'ఒకటి, రెండు, మూడు' అని, జంబుఖానా పాట నారదుడికి ఖాయపరచాడు. ఆ వెంటనే వేలందారు తాలూకు మనిషి డబ్బుకోసం నారదుని దగ్గరకు వచ్చాడు ఆ మనిషి తన దగ్గరకు యెందుకు వచ్చాడో నారదుడికి అర్థంకాలేదు.

'డబ్బేది?' అని ప్రశ్నించాడు వేలందారు తాలూకు మనిషి.

'అదే, నువ్వు యిప్పుడు జంబుఖానాకు పాడిన డబ్బు.'

'నేనేం పాడలేదు'

'ఆ! ఇప్పుడే గదటయ్యా! నువ్వు యిరవై అని కేకవేశావు.'

అది నా పాటకాదు. ఈ చెవిటి మనిషికి చెప్పాను' అని నారదుడు చెవిటి మనిషి కోసం చూస్తే, అతను కనిపించలేదు.

'ఏడయ్యా, చెవిటి మనిషి? ఇంతట్లోకే అబద్ధాలా? అంటూ వేలందారు వచ్చి నారదుని చొక్కా పట్టుకొన్నాడు.

'ఇచ్చెయ్యవయ్యా! డబ్బు యిచ్చెయ్!' అని అక్కడ ఉన్న జనం అందరూ అన్నారు. వాళ్ళందరూ వేలందారు తాలూకు మనుషులేనని వేరే చెప్పవలసిన పని లేదు.

నారదుడు వేలందారు చేతిలోనుంచి చొక్కాను లాక్కోవడానికి ప్రయత్నించాడు. ఆ లాగుకోవడంలో చొక్కా చిరిగింది. అక్కడ చేరిన జనం అందరూ వేలందారుని తరపునే మాట్లాడడం ప్రారంభించారు.

వేలందారు బలంతంగా నారదుడి జేబు వెదకగా అయిదు రూపాయలు మాత్రం కనిపించాయి.. ఇంకా ఇతనివద్ద పదిహేను రూపాయలు యెలాగ వసూలు చేయాలా? అని వేలందారు, అతని మనుష్యులూ ఆలోచిస్తున్నారు.

ఇంతట్లోకే అక్కడకు 'సవరాలు' కడ్తాం' 'జుట్టు కొంటాం' అని కేకలు వేస్తూ సవరాల వర్తకుడొకడు వచ్చాడు.

'సమయానికి వచ్చాడు సవరాల వర్తకుడు. ఇతని జుట్టును అమ్మివేస్తే మన పదిహేను రూపాయలు వస్తాయి' అన్నాడు వేలందారు మనుష్యుల్లో ఒకడు.

వెంటనే సవరాల వర్తకుణ్ణి పిలిచి, నారదుని జుట్టును అమ్మకానికి చూపించాడు. వేలందారు.

'ఈ జుట్టుకు పన్నెండు రూపాయలు యిస్తా' నన్నాడు సవరాల వర్తకుడు.

'ఇతను మాకు పదిహేను రూపాయలు యివ్వవలసి ఉంది. అందుచేత పదిహేను రూపాయలు యిచ్చి యీజుట్టు తీసికొమ్మ'న్నాడు వేలందారు.

పదిహేను రూపాయలు యివ్వడానికి సవరాల వర్తకుడు అంగీకరించాడు.

'అయితే యితన్ని బార్బరుషాపులోనికి తీసికొని వెడదామా? లేక మంగలినే యిక్కడకు తీసికొని

(64వ పేజీ చూడండి)



దర్బార్ చాంద్ (కుంకుం) & కాజల్ తయారు చేయువారు
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)

సినిమా

జానకి జోలపాటవిని నిస్తబ్ధులైన శ్రోతలు

'నిదురకన్నెలు నీతో ఆటలాడేవేళ !

నీతల్లి పాడెరా—కన్నీటిజోలా!' అంటూ నేపథ్యగాయని జానకి గోల్డెన్ స్టుడియోలో పాడుతుంటే, విన్న ప్రతివారు అలాగే నిస్తబ్ధులై పాటలో లీనమై పోయారంటే నమ్మండి: ఈ పాటను పాడిన జానకిని వెండితెరపై మీరు చూడలేకపోయినా శ్రీరంజని పెదవులనుండి వెలువడడాన్ని చూస్తారుగ. ఏ చిత్రంలోనని మీకు చెప్పాలిగ. బి. వి. రాజా నిర్మిస్తున్న 'రాజసింహ' చిత్రంలో శ్రీరంజని ఉయ్యాలలో పసికందయిన తన కుమారుడ్ని పరుండబెట్టి జోలపాట పాడుతుంది. ఈ పాటను వీటూరి వ్రాయగా, సత్యం సంగీతాన్ని సమకూర్చారు. కాంతారావు, రాజనాల, సత్యనారాయణ, బాలకృష్ణ, రాజశ్రీ, మీనాకుమారి ముఖ్యపాత్రలను పోషిస్తున్న యీ చిత్రానికి సుబ్బరామదాసు దర్శకులు.

కొత్త నర్తకికోసం ప్రయత్నిస్తున్న కృష్ణ

కృష్ణ ఫయిల్ తిరగేస్తుంటారు; జగ్గయ్య అక్కడికి వస్తారు; రాగనే తన తమ్ముడయిన కృష్ణతో 'తమ్ముడూ, మన కళా కేంద్రానికి కొత్త డ్యాన్సర్ని చూడు. విజయలలిత నృత్యాన్ని యెంత కాలం చూస్తారు చెప్పు ?'

కృష్ణ : ఎలాగన్నయ్యా, చూడడం.

జగ్గయ్య: నువ్వు తప్పకుండా చూడాలి. మన డ్యాన్సు మాష్టారు వున్నారుగా. వారి సహాయంతో మరొక కొత్తమ్మాయిని వెతుకు: ప్రయత్నిస్తే యెందుకు దొరకరు ?

కృష్ణ : అలాగే అన్నయ్యా. ప్రయత్నిస్తాను.

జగ్గయ్య: సాధించాలి.—'కట్' అన్నారు దర్శకుడు బాబూరావు; ఈ సన్నివేశం నాగవల్లీ పిక్చర్స్ నిర్మిస్తున్న 'జరిగిన కథ' చిత్రంలో మీరు చూడనున్నారు. జగ్గయ్య మాటమేరకు కొత్త డ్యాన్సరుకోసం కృష్ణ ప్రయత్నించారా ? ఆమె యెవరు ? యెక్కడ్నించి వచ్చింది ? అనేడి వివరాలకు 'జరిగిన కథ' సరయిన సమాధానం యిస్తుంది. శ్రీ ప్రభాకరరావు నిర్మిస్తున్న యీ సాంఘిక చిత్రంలోని ముఖ్య పాత్రలను జగ్గయ్య, కృష్ణ, రాజనాల, కాంచన, విజయలలిత, రాజబాబు, బాలకృష్ణ ధరించారు. శ్రీపినిసెట్టి రచన సాగించిన యీ చిత్రాన్ని ఆంధ్రాలో జ్యోతి పిక్చర్స్ మేనెలలో విడుదల చేస్తారని తెలుస్తూంది.

'అన్నయ్య చేతితో ఏంపెట్టినా అమృతంలా ఉంటుంది'

ఎన్. టి. రామారావు డైనింగుటేబిలు ముందు కూర్చుని కూనిరాగాలు తీస్తుంటారు. వంటింట్లో చలం, శోభన్‌బాబు వంట చేస్తుంటారు; ఏరా, యింకా కాలేదా అని రామారావు కేకవేస్తారు. ఇదిగో వచ్చేసాం అన్నయ్యా అంటూ శోభన్, చలం దూసుకు వస్తారు వచ్చి యిద్దరూ తాము తయారుచేసిన పదార్థాలను రామారావు నోటిముందు పెడతారు.

చలం: నా కొబ్బరికాయపచ్చడి తిను అన్నయ్యా.

శోభన్: నా మునక్కాయకూర తిను అన్నయ్యా.

చలం: నా పచ్చడి.

శోభన్: నా కూర.

చలం : ఒరేయ్, కూర, నీ కూర ముందు తింటే నా పచ్చడి రుచేం తెలుస్తుందోయ్.

శోభన్: ఒరేయ్ పచ్చడి; నీ పచ్చడి తింటే నా కూరమజా యేం తెలుస్తుందోయ్.

రామారావు : అబ్బబ్బ...పూరకోండ్రా మీరు ఇలారండి. (అంటూ తలా ఒక ముద్ద కలిపిపెడ్తారు)

ఇద్దరూ: అన్నయ్య చేతితో యేం పెట్టినా అమృతంలాగా వుందిరోయ్—'కట్' అన్నారు.

దర్శకులు కె. విశ్వనాథ్; 'షాట్ బ్రహ్మాండంగా వచ్చింది' అన్నారు కెమెరా




'జగత్ కిలాడీలు'లో విజయలలిత.

10 అంశాలు

డాబర్

ఆమ్లా హేర్ ఆయిల్



ప్రజాదరణకు

మూలం.

1. డాబర్ ఆమ్లా హేర్ ఆయిల్‌ను కల్తీ లేని అసలైన తాజా వస్తువులతో తయారు చేసారు.

2. డాబర్ ఆమ్లా హేర్ ఆయిల్ మెదడుకు చలవ చేస్తుంది.

మిగతా అంశాలు తర్వాత తెల్పుతాం.

Western/D/69

డాబర్

(డాక్టర్ యస్. కె. బర్మన్) ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా-29.

మెన్ సంపత్ ఈ హాస్యఘట్టం యెందులోదో తెలుసా? ఎస్. వి. ఎస్. పిక్చర్స్ నిర్మిస్తున్న మూడవ చిత్రంలోనిదే. శ్రీ జగన్నాథరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి పద్మనాభన్ కథ వ్రాయగా, జూనియర్ సముద్రాల సంభాషణలను సమకూర్చారు. టి.వి. రాజు సంగీతాన్ని వినిపిస్తున్న యీ సాంఘిక చిత్రంలోని ముఖ్యపాత్రలను రామారావు, శోభన్‌బాబు, చలం, సత్యనారాయణ, వాణిశ్రీ, చంద్రకళ, ఛాయాదేవి పోషిస్తున్నారు.

విజయనిర్మల, రామకృష్ణలపై చిత్రీకరించే పాట

నిదురపో — నిదురపో
నిదురలో నీ నవ్వులు
పువ్వుల తళతళలై
మువ్వల గలగలలై
మురిపించగా, మైమరిపించగా,
నిదురపో !!

ఈ పాట దిగ్విజయా ఫిలింస్ నిర్మిస్తున్న 'ప్రేమకానుక' చిత్రంలోనిది. పాడిందెవరో తెలుసా? జయదేవ్ అనే గాయకుడు. ఇతడెవరోకాదు. 'చిలకా గోరింక' చిత్రంలో పాడిన పాటగాడే. ఈ పాట చిత్రంలో విజయనిర్మల, రామకృష్ణలపై చిత్రీకరింపబడుతుంది. జయశేఖర్ మరియు రత్నంలు నిర్మించే యీ చిత్రంలో హరనాథ్, మిక్కిలినేని, నాగయ్య ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రం ఆంధ్రలో రాయల్ ఫిలింస్ ద్వారా విడుదలౌతుంది.

సినిమా

తాతినేని రామారావు దర్శకత్వంలో రెండవ చిత్రం

మార్చి 1968 లో ప్రారంభించబడిన 'సత్తెకాలపు సత్తెయ్య' చిత్రం యింత వరకు విడుదల కాలేదేమని చాలా మంది ఎదురుచూడటం సహజం. విడుదల గాక పోవడానికి ప్రత్యేక కారణాలంటూ యేమీ లేవు. కొన్ని రోజుల క్రితం ప్రసాద్‌ను కలిసినప్పుడు 'మీ పిక్చరు యెప్పుడు విడుదలవుతుంది?' అని అడిగాను. 'మే నెలలో తప్పకుండా రిలీజు చెయ్యాలి. వెంటనే తాతినేని రామారావుగారి దర్శకత్వంలో మరొక చిత్రాన్ని నిర్మించాలని అనుకుంటున్నాను' అని వెల్లడించారు.

ఏడుకొండలవాడికి మొక్కుకున్న సావిత్రి

శ్రీ ఎన్. టి. రామారావు కుర్చీలో కూర్చుని టేబిలుపైవున్న పుస్తకాన్ని తిరగేస్తున్న సమయానికి శ్రీమతి సావిత్రి హడావిడిగా వస్తుంది.

సావిత్రి: ఏమండీ...అన్నట్లు మీతో మాట్లాడుతూ వాడి సంగతే మరచి పోయాను. ఏడీ వాడు?

రామారావు: వాడు లేడే! మా చెల్లెలికి సెలవులు కదా, కాన్వెంటుకు వెళ్లి తీసుకు రారా అని విజయవాడకు పంపించాను.

సావిత్రి: అయ్యోయ్యో! ఎంతపని చేసారండీ. వాడికసలే ముక్కుమీద కోపం. వాడ్ని ఒంటరిగా పంపారే. వాడు యేం తెచ్చిపెడ్తాడో?

రామారావు: అబ్బబ్బ...ఏం ఫర్వాలేదు. వాడికి తోడుగా చెల్లెమ్మ వుంటుందిగా. అన్నా చెల్లెలు హాయిగా తిరిగొస్తారు.

సావిత్రి: ఏం వస్తారో ఏమిటో! ఏడుకొండలవాడా తండ్రీ! వాడు ఏ దెబ్బలాటలకు దిగకుండా యింటికి తిరిగొస్తే నీకు అయిదు కొబ్బరికాయలు కొడ్తాను. ఆఁ! 'కట్' అన్నారు దర్శకులు ప్రకాశరావుగారు. ఈ సన్నివేశం శ్రీరాజ్ ఆర్ట్సు పిక్చర్స్ నిర్మిస్తున్న 'విచిత్ర కుటుంబం'లో మీరు చూడగలరు. ఇందులో ఎన్. టి. రామారావుకు తమ్ముడిగా కృష్ణ, చెల్లెలిగా సంధ్యారాణి నటిస్తున్నారు. సావిత్రి భయపడ్డట్టు హీరో కృష్ణ ఏదయినా తగాదా తెచ్చిపెడ్తాడా? లేక ఆ ఏడుకొండలవాడి పుణ్యమా అంటూ తన చెల్లెలు సంధ్యారాణిని సురక్షితంగా యిల్లు చేరుస్తాడా? అనెడి ప్రశ్నలకు మే 28 న విజయ పిక్చర్స్ మీకు సరయిన సమాధానాన్ని యివ్వగలరు. శ్రీ సుంకువల్లి భారీ ఎత్తున నిర్మిస్తున్న యీ సాంఘిక



'భలేరంగడు'లో నాగేశ్వరరావు, విజయలలిత, పద్మనాభం.

మీకు తెలుసా?

ఎలిజబెత్ టైలర్ అందాన్ని చూడడానికై ఆమె నటించే చిత్రాలను చూస్తానంటారుట శ్రీమతి పద్మిని.

'పీపుల్స్ స్టార్' బిరుదాంకితుడయిన శ్రీ రాజకపూర్ కుమార్తెకు యిటీవల వివాహం జరిగింది. ప్రతి రోజూ నూతన దంపతులకు విందు భోజనాలు తప్పడంలేదట.

శ్రీరాజకపూర్ కుమార్తె పెండ్లికి వచ్చిన కార్ల సంఖ్య 2,500; వివాహానికి ఉపయోగించబడ్డ బల్బులసంఖ్య 1,00,000 ట.

కోర్టులో విచారింపబడే ప్రతి సాక్షి చేత 'సత్యప్రమాణం' చేయించడం ఆచారం. కానీ 'దునియా' అనెడి హిందీ చిత్రంలో శ్రీమతి వైజయంతీమాలచే అలా చేయించక పోవడాన్ని మీరు గమనించారా?



'విచిత్రకుటుంబం'లో షీలా

చిత్రంలో వెండితెర అతిరథ మహారథు లందరూ ముఖ్యపాత్రలను పోషించారు. శ్రీ గోపాలక్రిష్ణన్ వ్రాసిన కథకు భమిడి పాటి రాధాక్రిష్ణగారు సంభాషణలను సమ కూర్చారు; సంగీతాన్ని శ్రీ టి. వి. రాజు, కెమరాను శ్రీ సంపత్, ఆర్టును శ్రీకృష్ణా రావు నిర్వహించారు.

మొదటి సారిగా

కృష్ణ ద్విపాత్రాభినయం

శ్రీ రాజనాల ఘరానా పెద్దమనిషి; ఆకారంలో సౌమ్యత, ఆచరణలో క్రౌర్యం కన్పడుతుంది; ఇతని గ్యాంగులో విజయ లలిత ఒక సభ్యురాలు; ఆమెద్వారా కృష్ణను పరిచయం చేసుకుని, తన అవసరాలను తీర్చడానికై అతనికి కారు, డబ్బు, బంగళా యిచ్చి సత్కరిస్తాడు.

ఒకరోజు కృష్ణ కారును వేగంగా డ్రైవుచేస్తూ పోతుంటారు; అదే సమయానికి శ్రీకాంత్‌వద్ద సహాయకురాలిగా వుండే విజయనిర్మల స్కూటరులో యెదురౌస్తుంది. కారు స్కూటరు ఢీకొంటాయి; విజయనిర్మల క్రింద పడ్తుంది. దాన్నిచూచి కృష్ణ నవ్వుతాడు.

విజయనిర్మల: మీరు మగవాళ్ళుకారా?

కృష్ణ: ఏం, కన్పించడంలేదా!

విజయనిర్మల: ఒక అబల నేలమీద పడితే, పళ్ళు యికిలిస్తూ చూడకపోతే కాస్త చెయ్యిచ్చి సహాయ పడకూడదూ.

కృష్ణ: చెయ్యి యిస్తేగా? అంటూ విజయనిర్మలను పైకి లేపుతాడు; అతని తాకిడికి ఆమె అయిసే అయిపోయి, అలాగే కృష్ణను చూస్తుండిపోయింది. 'కట్' అన్నారు దర్శకులు శ్రీ సుబ్బరామదాసు. ఈ సన్నివేశం యెందులోదని చెప్పారిగా. శ్రీ వై. వి రావ్ నిర్మిస్తున్న 'టక్కరి దొంగ చక్కని చుక్క' చిత్రంలోనిది. మే 22 న పూర్ణాపిక్చర్స్ ద్వారా విడుదల కానున్న యీ చిత్రంలో ఎస్.ఎస్. లాల్ కెమరా వివిధ కోణాలలో కదిలింది.

Phone : 440603

VENUS TUTORIAL INSTITUTE

53-A, USMAN ROAD, MADRAS-17.

ఆంధ్రా మెట్రిక్యులేషన్, పి. యు. సి.,

మద్రాసు XI Std., పి. యు. సి. తరగతులు జరుపబడుచున్నవి.

బాలికలకు ప్రత్యేక తరగతులు.

వివరములకు ప్రిన్సిపాలుకు 50 పై॥ స్టాంపులు పంపుతూ వ్రాయండి.


Y. RAMOJI RAO, M.Ed., Principal.

డాక్టర్ వాసూస్ కేశరాజ్ ఎసెన్సు

2oz వెల రు 2/- లు. దీనిని 150 గ్రాముల కొబ్బరి నూనెలో కలిపి వాడాలి. సుమారు నెల రోజులకు పైగా సరిపోతుంది. డాక్టర్ వాసూస్ కేశరాజ్ వాడితే చిన్న వయసులో జుట్టు నెరిసినవారికి తిరిగి నల్లబడు తుంది. చుండ్రును తగ్గిస్తుంది. జుట్టు వూడడం ఆపుచేస్తుంది జుట్టును వొత్తుగా పొడుగ్గా పెంచుతుంది. కళ్ళకు చలువచేసి కాంతినిస్తుంది. మెదడును ఉత్తేజపరచి జ్ఞాపకశక్తిని వృద్ధిపరుస్తుంది.

చిన్న వయసులో జుట్టు ఎందుకు నెరుస్తుంది? జుట్టు ఎందుకు వూడి పోతుంది? చుండ్రు అంటే ఏమిటి? ఎలా తగ్గుతుంది? పేనుకొరుకుకు మందు ఏమిటి? జుట్టు వొత్తుగా పొడుగ్గా ఎలా పెరుగుతుంది? జుట్టును ఆరోగ్యవంతముగా వుంచుకోడం ఎలా? మొదలైన సమస్యలకు శాస్త్రీయమైన సమాధానములతో కూడిన పుస్తకం కావాలా? 25 పైసల పోస్టలు స్టాంపులు పంపండి

డాక్టర్ వాసూ ప్రోడక్ట్సు, వివేకనగర్, హైదరాబాద్-20.



'ఆదర్శ కుటుంబం'లో జయలలిత, నాగేశ్వరరావు.

కృష్ణ ద్విపాత్రాభినయం (మొదటిసారి) చేస్తున్న యీ చిత్రంలో హాలీవుడ్ చిత్రాల వాతావరణం చాలావరకు కన్పిస్తుందని అనుకుంటున్నారు. మహారథి సంభాషణలను, సత్యం సంగీతాన్ని, చలం అర్జునను, నారాయణరావు దుస్తులశాఖను నిర్వహించిన యీ చిత్రం అన్ని తరగతుల ప్రేక్షకులను మెప్పించగలదని రషెస్ చూసినవారు అభిప్రాయపడుతున్నారు.

భర్తచేసిన నేరం?
అంజలీదేవి కలతలకి కారణం?

శ్రీమతి అంజలీదేవి అపరలక్ష్మీదేవిలా నిల్చుని ఏడుకొండలస్వామిని పంపువిష్ణుతో ధ్యానిస్తూవుంది; ఆ సమయానికే పోలీసు యిన్స్పెక్టర్ యూనిఫారమ్‌లో శ్రీ కృష్ణంరాజు యింట్లోకి అడుగుపెడ్తాడు. ఆనతల్లి యొక్క పరిస్థితినిచూచి 'అమ్మా, దేవుడు దేవుడుకాడా'? అని ప్రశ్నిస్తాడు. 'నాయనా అదేముడే మనకిప్పుడు కాస్త నీడ, నిలకడను యిచ్చివున్నాడు. మరో సంవత్సరం గడిచిందంటే మీ నాన్నగారు విడుదలై వస్తారు' అని సమాధానమిస్తుంది. 'కట్' అన్నారు. దర్శకులు శ్రీ బి. వి ప్రసాద్; ఈ సన్నివేశంలో తల్లిగా అంజలీదేవి కర్తవ్య నిర్వాహకుడయిన కుమారుడిగా కృష్ణంరాజు చక్కటి హావభావాన్ని ప్రదర్శించారు. శ్రీమతి అంజలీదేవి కలతకు గల కారణమేమిటి? ఆమె భర్త చేసిన నేరం ఏమిటి? అనెడి ప్రశ్నలకు చిన్ని ప్రభద్రు నిర్మిస్తున్న సాంఘిక చిత్రమే సమాధానం యివ్వాలి. శ్రీ బి. వి. ప్రసాద్ వ్రాసిన కథకు శ్రీ ఆత్రేయ సంభాషణలను వ్రాసారు; శ్రీ ఆదినారాయణరావు సంగీతాన్ని, స్వామి ఛాయా గ్రహణాన్ని, శ్రీ ఎ. కె. శేఖర్ కళాదర్శకత్వాన్ని, నిర్వహిస్తున్న యీ చిత్రంలో విజయనిర్మల, కృష్ణ, గుమ్మడి, నాగభూషణం, రాజబాబు, రమాప్రభ ముఖ్య పాత్రధారులు; లక్ష్మీఫిలింస్ ద్వారా విడుదల కానున్న




'పంచకల్యాణి దొంగల రాణి'లో
విజయలలిత

యీ చిత్రం మహిళాలోకానికి ఆదర్శప్రాయంగా వుండగలదని వూహించబడుతోంది.

సినిమా

కె. ఆర్. విజయని
ప్రేమించిన బాలకృష్ణ

శ్రీమతి సూర్యకాంతం హాస్యనటుడు బాలకృష్ణకు అన్నం వడ్డిస్తూ వుంది; అతగాడు అన్నం తింటూ శ్రీమతి కె. ఆర్ విజయను కలవరిస్తుంటాడు;



ఆస్తులు అంతస్తులు లో ప్రసన్నరాణి, విజయలలిత

అప్పుడు శ్రీ పద్మనాభం అడ్డుపడి "ఒరేయ్ పాం పాట్నా, నక్క యెక్కడ-నాగలోకం యెక్కడరా — మరోసారి ఆమె టాపిక్ ఎత్తావో నీ డొక్క చీల్చి డోలు కట్టేస్తా జాగ్రత్త!' అంటూ వెళ్లిపోతారు. ఈ సన్నివేశాన్ని శ్రీ ఆదుర్తి నరసింహమూర్తి 'మా మంచి అక్కయ్య' చిత్రానికిగాను చిత్రీకరించారు; సూర్యకాంతం పద్మనాభంకు యేమౌతుంది? కె. ఆర్. విజయను బాలకృష్ణ ప్రేమిం



'కన్నుల పండుగ'లో గీతాంజలి

చాడా? అతడి ప్రేమను ఆమె ఆమోదించిందా? అనేది సందేహాలను పై చిత్రమే తీర్చాలి. శ్రీ ఆనందమోహన్ నిర్మిస్తున్న యీ చిత్రం ఒక మళయాళచిత్రం ఆధారంగా నిర్మింపబడ్తాంది; వి. ఎస్.ఆర్. స్వామి కెమెరాను, బి.ఎస్. కృష్ణ ఆర్టును, కోదండపాణి సంగీతాన్ని నిర్వహించే యీ చిత్రంలో శ్రీయుతులు రంగారావు, కృష్ణ, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, రాజబాబు, అల్లు రామలింగయ్య, ధూళిపాళ, బాలకృష్ణ, మరియు శోభన్‌బాబు ముఖ్య భూమికలను ధరిస్తున్నారు విజయ, శోభన్లు, రాజశ్రీ, కృష్ణలు ప్రేమికుల జంటలుగా నటిస్తున్నారు.

కుమ్మరి మొల్లగా
కుమారి వాణిశ్రీ

ప్రముఖ హాస్యనటుడు, నాల్గుచిత్రాల నిర్మాత, దర్శకుడు అయిన శ్రీ పద్మనాభం యిప్పుడు 'కుమ్మరిమొల్ల'ను తెరకెక్కించే ప్రయత్నాలను పూర్తిచేసారు. శ్రీ ఇంటూరి వేంకటేశ్వరరావు వ్రాసిన యీ కథను తెలుగులో నిర్మించే హక్కులను రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ కొనినట్లు, చిత్రనిర్మాణం జూన్‌లో ప్రారంభం కానున్నట్లు శ్రీ పద్మనాభం వెల్లడించారు. 'మొల్ల' పాత్రను కుమారి వాణిశ్రీ ధరిస్తారు. ఇతర ముఖ్యపాత్రలను పద్మనాభం, గుమ్మడి, నాగభూషణం, అల్లు రామలింగయ్య, గీతాంజలి, హేమలత పోషించనున్నట్లు, సంభాషణలను శ్రీ బి. ఎస్. ఆచార్య, ఛాయాగ్రహణాన్ని సత్యనారాయణ, సంగీతాన్ని కోదండపాణి నిర్వహించనున్నట్లు వ్యక్తపరిచారు. అంతేగాక యింతవరకు ఆర్టు డైరెక్టరు శ్రీ బి. ఎస్. కృష్ణకు సహాయకుడిగా వుంటున్న శ్రీ అనంతరామన్‌కు కళా దర్శకత్వాన్ని అప్పగించినట్లు కూడా చెప్పారు ఈ చిత్రంగాక మరో మూడు కథలు తయారుచేసి వుంచినట్లు, ఆయాచిత్రాలకు తగిన నటీనటుల కాల్‌షీట్ల అవకాశాన్నిబట్టి ఆ చిత్రాలను నిర్మించ దలచినట్లు చెపుతూ తానే యీ చిత్రా లన్నింటికీ దర్శకుడిగా వుండగలనని విపులీకరించారు.

* * *

ఈ సంవత్సరం శ్రీ గంగాధరరావు నిర్మాతగా రెండు సాంఘిక చిత్రాలు విడుదలయ్యాయి; నవశక్తి పిక్చర్స్ బ్యానర్‌లో విడుదలయిన 'నిండు సంసారం' అన్ని కేంద్రాలలో విజయవంతంగా ప్రదర్శింప బడింది; హైదరాబాదు మూవీస్ విడుదలచేసిన 'అర్ధరాత్రి' కూడా మంచి పేరును, పేరుకుతగ్గ డబ్బును తెచ్చిపెడ్తానే వుంది; ఇప్పుడు జరుగుతున్న చిత్రాల రేసులో బయటపడడం నిజంగా 'జాక్‌పాట్' సాధన లాంటిదే.

— శ్రీనివాస్ ●

సినిమా డైరీ

● చిన్ని బ్రదర్స్ షూటింగ్ ఎ. వి. ఎం స్టుడియోలో ఏప్రిల్ 18 నుండి 26 వరకు జరిగింది. శ్రీమతి అంజలీదేవి, శ్రీయుతులు గుమ్మడి, కృష్ణంరాజు పాల్గొన్న సన్నివేశాలను శ్రీ బి. వి. ప్రసాద్ చిత్రీకరించారు.

● శ్రీ రాజ్ ఆర్ట్సు పిక్చర్స్ "విచిత్ర కుటుంబం" షూటింగు గతవారం ఎ. వి. ఎం. మరియు ప్రసాద్ స్టూడియోలలో జరిగింది. శ్రీ కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో శ్రీ ఎన్. టి. ఆర్., కృష్ణ, శోభన్‌బాబు, శ్రీమతి సావిత్రి, విజయనిర్మల, షీలా మరియు ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు. శ్రీ సుంకువల్లి నిర్మిస్తున్న యీ చిత్రం మే 28 న విజయాపిక్చర్స్ ద్వారా విడుదలౌతుంది.

● వీనస్ స్టుడియోలో శ్రీ కె. విశ్వనాథన్ దర్శకత్వంలో శ్రీ ఎన్. టి. ఆర్., శోభన్‌బాబు, చలం, వాణిశ్రీ, చంద్రకళ, సత్యనారాయణ, ఛాయాదేవి పాల్గొన్న సన్నివేశాలు చిత్రీకరించబడ్డాయి.

● విజయా గార్డెన్స్‌లో కృష్ణ, వాణిశ్రీలు పాడిన ప్రేమగీతాన్ని దర్శకులు అయ్యర్ మూర్తి "జగత్ కిలాడీలు" చిత్రానికి గాను మే 1న చిత్రీకరించారు.

● శ్రీ విజయభట్ ప్రొడక్షన్స్ "భలేరంగడు" షూటింగు సారధి స్టుడియోలో ఏప్రిల్ 15 నుండి మే 4 వరకు జరిగింది. శ్రీ తాతినేని రామారావు దర్శకత్వంలో ముఖ్య నటీనటులందరూ పాల్గొన్నారు.

● ఎ. ఎం. ప్రొడక్షన్స్ "మామంచి అక్కయ్య" షూటింగు ఏప్రిల్ 26,27 తేదుల్లో జరిగింది పద్మనాభం, బాలకృష్ణ, సూర్యకాంతం పాల్గొన్నారు

పుస్తకాలు

శరత్‌బాబు

(వ్యాసం. రచయిత: శ్రీ జె. వి. రమణారెడ్డి, ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2 వెల: రూ. (1—50)

ఆంధ్రులకు శరత్ రచనలు తెలిసినంతగా, శరత్‌ను గూర్చిన రచనలు తెలియవు. ఈ వ్యాసం శరత్ జీవిత సాహిత్య పరిచయం చేస్తుంది.

శరత్ రచనలతోపాటు జీవితమూ, వాటితో పాటు నాటి భారతదేశ చరిత్రనూ చెప్పింది వ్యాసం.

శరత్ జీవితం అతన్ని రచయితను చేసింది కాని సిద్ధాంతాలు కావు. సమాజ సందర్శనానంతరోపలబ్ధి సిద్ధాంతం నివృత్తి ప్రేరకమూ కాదు, ప్రవృత్తి నిరపేక్షితమూ కాదు.

రాజకీయం అతనికి అంటలేదు. అంటుకొన్న అల్ప రాజకీయాలు సమాజం నుంచి, ఆలోచన నుంచి, బాధలనుంచి తోటి మనుష్యుల నుంచి వచ్చినవే కాని కొన్ని సిద్ధాంతాల స్వీకరణ ఫలితంకాదు.

గతాగత మధ్యస్థ రేఖ శరత్. నాటి సమాజాన్ని అతను ప్రేమించినంతగా, మరెవరూ ప్రేమించ లేదు.

సాహిత్యం సామాన్యుల దగ్గరకు తీసుకువచ్చిన సామాన్యుడు శరత్.

శరత్ సాహిత్యంలో జీవితంలో ఎందుకోగానీ అనంతంగా తెలుగుదనం కనబడుతుంది. ఈ దృష్టిలో వ్యాసకర్త ఆలోచించివుంటే బంగారానికి తావి అబ్బినట్లు వ్యాసం మరింత శోభించి వుండేది.

పరిశోధనతో కూడిన ఈ వ్యాసం ఫలవంత మయింది. ఇటువంటి రచనలు తెలుగునాట ఎంతో అవసరం.

—మనోరాణి

ముగ్గురు మూర్ఖులు

(57 వ పేజీ తరువాయి)

వద్దామా?' అని ప్రశ్నించాడు వేలందారు.

'ఎందుకు బాబూ? మంగ లెందుకు? నా దగ్గర కత్తి ఉంది. మీరందరూ కలిసి కదలకుండా యితన్ని పట్టుకొంటే చాలును. అయిదు నిమిషాల్లో నేను మొత్తం పని పూర్తి చేయనా?' అన్నాడు నవరాల వర్తకుడు.

'నారదుడు 'కుయ్యో' 'మొర్రో' అంటున్నా వినిపించుకోకుండా వేలందారు మనుషులందరూ కలిసి 'నారదుని బుజల మీద చేతులు వేసి అతన్ని కూర్చో పెట్టారు. వాళ్ళందరూ అతన్ని గట్టిగా పట్టుకొని ఉండగా నవరాల వర్తకుడు నారదునికి నున్నగా గుండు చేసి వేశాడు. ఆ జుట్టు నంతటినీ తీసికొని, నవరాల వర్తకుడు వేలందారుకు పదిహేను రూపాయలను యిచ్చివేశాడు.

వెంటనే నారదుని గుండు మీద ఆ జంబుఖాను కప్పాడు వేలందారు. 'ఇక యీ చుట్టు ప్రక్కలకు రావద్దు' అంటూ నారదునికి వీడ్కోలు యిచ్చారు వేలందారు మనుష్యులు.

'మిగిలిన అయిదు రూపాయలూ పోయాయి. జుట్టు కూడా పోయింది. ఈ పట్టణంలో యింకా ఉంటే యింకెన్ని మోసాలు జరుగుతాయో' అని నారదుడు భయపడి పట్టణం బయటకు వడివడిగా నడక సాగించాడు.

'సార్', 'సార్' యెక్కడకు వెడుతున్నారు?' అని ప్రశ్నించాడు— ఒక రిక్షావాలా.

'ఊరి బయటకు పోతున్నాను.'

'రిక్షా యెక్కండి సార్!'

'నా దగ్గర డబ్బులేవు!'

'డబ్బు లేకపోతే యేంలెండి. మీలాటి వాళ్ళకు నౌఖరీ చేస్తే పూరికే పోతుందా? నేనూ పూరి బయటకే పోతున్నాను. రిక్షా యెక్కండి' అన్నాడు రిక్షావాలా.

'నాయనా! ఇంతసేపటికి బుద్ధిమంతుణ్ణి నిన్నొక్కడినే చూశాను' అంటూ నారదుడు రిక్షా యెక్కాడు. రిక్షాలో కాళ్ళు పెట్టుకొనే చోట ఉన్న మూటను నారదుడు కాళ్ళతోటే కొంచెం ప్రక్కగా తోసి, రిక్షాలో దర్జాగా కూర్చున్నాడు.

'రిక్షా కొంచెం దూరం వెళ్ళగానే, ఒక పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు, యిద్దరు పోలీసులు యెదురుగా వచ్చి రిక్షాను ఆపారు. 'ఈ మూటలో యేముంది!' అంటూ ఒక పోలీసు నారదుని కాళ్ళ వద్ద ఉన్న మూటను పైకి తీసి విప్పాడు. ఆ మూటలో సారా ట్యూబులు కన్పించాయి.

'ఈ సారా ట్యూబుల మూట యెవరిది?' అని ప్రశ్నించాడు సబ్‌యిన్‌స్పెక్టరు.

'బాబుగారిదేనండి' అంటూ రిక్షావాలా నారదుని వైపు చెయ్యి చూపించాడు.

'నీ పేరేమిటి?' అని సబ్‌యిన్‌స్పెక్టరు నారదుణ్ణి ప్రశ్నించాడు.

'నన...నారదుడు' అన్నాడు. నారదుడు తడబడుతున్న నాలుకతో.

'ఓహో! నారదుడు యిప్పుడు నాటు సారా వ్యాపారం చేస్తున్నాడన్న మాట. పద స్టేషనుకు.' అన్నాడు సబ్‌యిన్‌స్పెక్టరు.

'వెంటనే పోలీసులు సారా ట్యూబులతో సహా నారదుణ్ణి పోలీసు స్టేషనుకు తీసికొని వెళ్ళారు. తరువాత సబ్‌యిన్‌స్పెక్టరు నారదుణ్ణి లాకప్‌లో పెట్టి తాళం వేశాడు.

'ఆహా! నేను విజయవాడ వచ్చి మూడు గంటలైనా కాలేదు. ఇంతలోనే విష్ణుమూర్తి యిచ్చిన డబ్బు పోయింది. నా జుట్టు పోయింది. జైలు ప్రాప్తించింది. వీళ్ళ తెలివిముందు నా తెలివి యేపాటిది?' అని నారదుడు విచారించాడు.


'ఈ పరిస్థితిలో భక్తవత్సలుడైన విష్ణుమూర్తి ఒక్కడే శరణ్యం' అని అనుకొని నారదుడు 'నారాయణా నమో నారాయణా' అంటూ విష్ణుమూర్తిని ప్రార్థించాడు. విష్ణుమూర్తి నారదునికి ప్రత్యక్షం అయ్యాడు.

'ఏమి నారదా? యీ జైలు యేమిటి? నీ గుండు యేమిటి? నేను నీకు యిచ్చిన డబ్బు ఉందా? నీ తెలివితేటలతో అప్పుడే విజయవాడ పౌరులని జయించి వేశావా?' అని ప్రశ్నించాడు విష్ణుమూర్తి.

'స్వామీ! జగన్నాటక సూత్రధారివి అయిన నీకు తెలియని విషయం ఉందా? ఇంకా నన్ను మాటలతో దెప్పడం న్యాయమా? మీ పాదారవిందాలే నాకు శరణ్యం' అంటూ నారదుడు విష్ణుమూర్తి రెండు పాదాలను గట్టిగా పట్టుకొన్నాడు.

'అప్పుడు విష్ణుమూర్తి నారదుణ్ణి తనతో పాటు వైకుంఠానికి తీసికొని వెళ్ళిపోయాడు.'

'ఇప్పటికే చాలా ఆలస్యం అయింది' అంటూ చిదంబరం లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు.



లండన్ మెట్రోపాలిటన్ పోలీసుకి చెందిన సార్జెంట్ కోర్ట్ తోటి పోలీసులకి హిందీ పాఠాలు యిస్తున్న దృశ్యం

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

బ్రూక్ బాండ్
బ్రూ
ఇన్‌స్టెంట్

క్షణంలో తయారు! కప్పులకొలది సంతృప్తి!


బ్రూ చెయ్యడం అతి సులభం! బ్రూ క్షణంలో తయారవుతుంది! ఒక కప్పులో అర చెంచాడులో వేడినీళ్ళు పొయ్యండి అంతే రుచికై పాలు పంచదార కలపండి నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కొలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!

జ్ఞాపకం ఉంచుకోండి హడావిడి గాని గొడవగాని, పడపోయటంలో సమయనష్టం గాని బ్రూ తో లేదు అదీ గాక మీ రుచికి తగినట్లుగా కప్పుకి కొంత హెచ్చుగా గాని తక్కువగా గాని కలిపి తగురీతిగా చేసుకోవచ్చును.

బ్రూ కొరకు అడగండి—కాఫీ చికరి ఎలా రుచించాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులచే, జాగ్రత్తగా కలుప బడినది.

ఇది క్షణంలో అయేది!
సమయం మిగిలిస్తుంది!
డబ్బు ఆదా చేస్తుంది!

బ్రూక్ బాండ్ వారిచే ఎంతో శ్రద్ధతో చేయ బడినది.



Bensons/338B12 TEL

Regd No 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

